మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

హైదరాబాద్ | ఆదివారం • 2-4-2023 • సంపుటి:7 • సంచిక:61 • పేజీలు:12 • వెల:రూ.5

HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM | AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA

చైత్రమాసం, ఆదివారం, తిథి: ద్వాదశి, ఉ.4.20 నుంచి రేపు ఉ.6.24 వరకు, నక్షత్రం: మఖ, ఉ.4.48 నుంచి రేపు ఉ.7.24 వరకు, వర్జ్యం: సా.6.06-7.52 వరకు, దుర్ముహూర్తం: ఉ.11,55-మ.12.44, రాహుకాలం: సా.4.54-6.25 వరకు

దేశ విభజన పొరపాటున జరిగింది

పాక్ ప్రజలు ఏమాత్రం సంతోషంగా లేరు

ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: భారతదేశ విభజన పొరపాటున జరిగిందని ఆరెస్సెస్ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. దేశ విభజన జరిగి ఏడు దశాబ్దాలు దాటిపోయాయని.. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఇండియాకు వచ్చిన వారు సంతోషంగా ఉన్నారని... పాకిస్థాన్‌లోనే ఉండిపోయిన వారు అసంతృప్తితో ఉన్నారని చెప్పారు. భారత్ విభజన పెద్ద పొరపాటని పాకిస్థాన్ ప్రజలే అంటున్నారని తెలిపారు. పాకిస్థాన్‌లో బాధ ఉందన్నారు. అఖండ ..మిగతా 2లో

మరోసారి రూ.1.60 లక్షల కోట్లు

రికార్డు స్థాయిలో జీఎస్టీ వసూళ్లు

ఏడాదిలో 18.10 లక్షల కోట్ల రాబడి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: వస్తు సేవల పన్ను వసూళ్లు మరోసారి రికార్డు స్థాయిలో ..మిగతా 2లో

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించండి..

అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం

పుదుచ్చేరి, ఏప్రిల్ 1: పుదుచ్చేరికి పూర్తి రాష్ట్ర హోదా కల్పించాలని కోరుతూ శుక్రవారం పుదుచ్చేరి అసెంబ్లీలో తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించబడింది. కేంద్రపాలిత ప్రాంతం (యూటీ)కి రాష్ట్ర హోదాపై అసెంబ్లీలో తీర్మానం చేయడం ఇది 14వసారి. మార్చి 9న ప్రారంభమైన అసెంబ్లీ సమావేశాల చివరి రోజున డీఎంకే ఎమ్మెల్యే సహా ఐదుగురు ఎమ్మెల్యేలు పుదుచ్చేరి రాష్ట్ర హోదాపై తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యూటీకి పూర్తి రాష్ట్ర హోదా వస్తేనే అభివృద్ధి జరుగుతుందన్నారు. అధికార ఆల్ ఇండియా ఎన్నార్ కాంగ్రెస్, బీజేపీ, కాంగ్రెస్, ..మిగతా 2లో

14 మంది ప్రధానులు మారినా..

దేశ ప్రజల తలరాత మారలేదు

రైతుల పోరాటం న్యాయబద్ధమైనది

మన దగ్గర సత్తా ఉంటే అసంభవం అంటూ ఏమీ ఉండదు

చిత్తశుద్ధితో పనిచేస్తే తప్పకుండా గెలుస్తాం

రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దాం

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): స్వాతంత్రం వచ్చిన తర్వాత 14 మంది ప్రధానులు మారారని, అయినా దేశ ప్రజల తలరాత మారలేదని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. దేశంలో రైతు సంఘటిత శక్తిని ఏకం చేద్దామని ఆయన పిలుపునిచ్చారు. ఈరోజు మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్ సహా పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. వారిని సాదరంగా పార్టీలోకి ఆహ్వానించిన తర్వాత ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రైతుల పోరాటం న్యాయబద్ధమైనదని, తలచుకుంటే సాధ్యం కానిదంటూ ఏమీ ఉండదని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేస్తే.. తప్పకుండా గెలిచి తీరుతామని అన్నారు. తన 50 ఏళ్ల రాజకీయ జీవితంలో తానెన్నో ..మిగతా 2లో

బీఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర రైతు సంఘాల నేతలు..

వివరాలు 2

దంచికొట్టనున్న ఎండలు..

దేశవ్యాప్తంగా సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు

హెచ్చరికలు జారీ చేసిన ఐఎండీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: మార్చి చివర నుంచే ఎండలు దంచికొడుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇదిలా ఉంటే భారత వాతావరణ శాఖ ఎండాకాలంపై కీలక సమాచారాన్ని తెలిపింది. ఈ సారి ఎండాకాలం మండేకాలంగా ఉండబోతోందని వెల్లడించింది. భారత్ చాలా ప్రాంతాల్లో ఎండలు విపరీతంగా ఉండనున్నట్లు తెలిపింది. వాయవ్య, ద్వీపకల్ప ప్రాంతాన్ని మినహాయించి ఇతర ప్రాంతాల్లో ఏప్రిల్ నుంచి జూన్ వరకు సాధారణం కన్నా అధికంగా ఉష్ణోగ్రతలు నమోదు కాననున్నట్లు ఐఎండీ వెల్లడించింది. ఈ కాలంలో తూర్పు, వాయువ్య భారతదేశంలో సాధారణం కన్నా ఎక్కువగా వడగాలుల ప్రభావం ఉండబోతోందని ..మిగతా 2లో

మలేషియాతో వాణిజ్యం.. ఇక మన రూపాయల్లోనూ..

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1: అంతర్జాతీయ వాణిజ్యంలో దేశీయ కరెన్సీ రూపాయికి ఆదరణ పెరుగుతోంది. భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రూపాయల్లో చేయడానికి చాలా దేశాలు ఆసక్తికనబరుస్తున్నాయి. ఇప్పటికే రష్యా, మారిషస్, శ్రీలంకలతో ఎగుమతి - దిగుమతి లావాదేవీలు రూపాయల్లో చేస్తుండగా.. తాజాగా ఈ జాబితాలో మలేషియా కూడా చేరింది. ఇక భారత్, మలేషియా మధ్య ట్రేడ్ సెటిల్మెంట్లు ఇతర కరెన్సీలతో పాటు రూపాయల్లోనూ జరుగుతాయని కేంద్ర విదేశీ వ్యవహారాల ..మిగతా 2లో

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు మరో వినూత్న అవార్డు

రాజ్యసభ సభ్యులు సంతోష్‌కు అరుదైన గౌరవం

ఆయన కృషి అమోఘం

గ్రీన్ రిబ్బన్ చాంపియన్‌గా గుర్తించిన నెట్‌వర్క్ 18 మీడియా

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌తో దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు అందుకున్నారు టీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్. అయితే.. పర్యావరణ రక్షణకు పాటుపడినందుకు అవార్డు అందించిన ప్రముఖ మీడియా సంస్థ నెట్ వర్క్ 18 గ్రూప్ పచ్చని ..మిగతా 2లో

దమ్ముంటే చర్చకు రండి..

కాంగ్రెస్, బీజేపీలకు కేటీఆర్ సవాల్

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కాంగ్రెస్, బీజేపీలను మంత్రి కేటీఆర్ మరోసారి టార్గెట్ చేశారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను కాంగ్రెస్, బీజేపీ పాలిత రాష్ట్రాలతో పోల్చాలని ప్రతిపక్ష పార్టీలకు కేటీఆర్ సవాల్ విసిరారు. పంచాయత్ రాజ్ శాఖ సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం మెరుగ్గా పనిచేస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణాభివృద్ధిలో మాత్రం కేంద్ర ప్రభుత్వం పక్షపాతంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. తెలంగాణలో వరి ఆరబెట్టే ప్లాట్ఫారమ్ల నిర్మాణానికి కేంద్రం అనుమతి ఇవ్వలేదని, అదే గుజరాత్లో రూ.192 కోట్లతో చేపల కోసం అనుమతించిందని కేటీఆర్ గుర్తు చేశారు. కేంద్రం 15వ ఆర్థిక సంఘం గ్రాంట్లను కూడా ..మిగతా 2లో

10 ఏళ్ల బాలుడి సాహసం..

నీటిలో మునుగుతున్న స్నేహితులను కాపాడిన వైనం

రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు

లక్ష బహుమతి ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం

పనాజీ, ఏప్రిల్ 1: సాధారణంగా పదేళ్ల వయసున్న చిన్నారులు స్నేహితులతో ఆడుకుంటూ సరదాగా గడుపుతుంటారు. ఆ వయసులో ఏదైనా ప్రమాదం ఎదురైతే.. భయాందోళనలకు గురవుతారు. కానీ ఈ పదేళ్ల బాలుడు మాత్రం అలా చేయలేదు. తన ప్రాణాలను ..మిగతా 2లో

హ్యాపీ ఏప్రిల్ ఫూల్స్ డే అంటూ.. కేసీఆర్‌పై బండి సంజయ్ సెటైర్లు

నిరుద్యోగ భృతి కింద రూ.3,016 అకౌంట్‌లో పడ్డాయంటూ ఎద్దేవా

సంజయ్ మాదిరే కామెంట్లు పెడుతున్న నెటిజన్లు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మాటల యుద్ధం కొనసాగుతోంది. బీజేపీని టార్గెట్ చేస్తూ కేటీఆర్, కేసీఆర్ ఫ్యామిలీ లక్ష్యంగా బండి సంజయ్ ట్విట్టర్‌లో విరుచుకుపడుతుంటారు. తాజాగా బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ను ఎద్దేవా చేస్తూ బండి సంజయ్ ట్వీట్ చేశారు. మళ్లీ అధికారంలోకి వస్తే నిరుద్యోగులకు రూ.3,016 నిరుద్యోగ భృతిని ప్రతి నెల ఇస్తామని గత ఎన్నికల మేనిఫెస్టోలో కేసీఆర్ ఇచ్చిన ..మిగతా 2లో

నిరుద్యోగ అంశంపై కలిసికట్టుగా పోరాడదాం..

ప్రగతి భవన్ మార్చ్‌కు పిలుపునిద్దాం

బండి సంజయ్, రేవంత్ రెడ్డికి షర్మిల ఫోన్

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలకు వైటీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఫోన్ చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగ అంశంపై కలిసి పోరాడదామని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఇందుకోసం ఉమ్మడి కార్యాచరణ సిద్ధం చేద్దామని.. ప్రగతి భవన్‌కు మార్చ్ పిలుపునిద్దామని ..మిగతా 2లో

రికార్డు స్థాయిలో జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): రికార్డు స్థాయిలో జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లు అయింది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.2000 కోట్ల నిర్దేశిత లక్ష్యం పెట్టుకున్న జీహెచ్ఎంసీ.. మార్చి 31వ తేదీ రాత్రి 11 గంటల సమయానికి రూ.1,681.72 కోట్ల ..మిగతా 2లో

టికెట్ చార్జీలు పెంచిన టీఎస్ఆర్టీసీ

టోల్ ట్యాక్స్ పెరగడంతో చార్జీలు పెంచక తప్పట్లేదని వివరణ

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): నిత్యావసరాల ధరలతోనే ఇబ్బంది పడుతున్న సామాన్యుడి నెత్తిపై తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) మరో పిడుగు వేసింది. బస్సు చార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. టోల్ గేట్ ఫీజులు పెరగడంతో బస్ చార్జీలు పెంచక తప్పడంలేదని వివరణ ఇచ్చింది. అయితే, చార్జీల ..మిగతా 2లో

జూన్ 1 నుంచి ఇంటర్ విద్యా సంవత్సరం ప్రారంభం..

అకడమిక్ క్యాలెండర్ విడుదల

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): 2023-24 విద్యా సంవత్సరానికి గానూ తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. జూన్ 1 నుంచి ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ విద్యార్థులకు తరగతులు ప్రారంభమవుతాయని తెలిపింది. అక్టోబర్ 19 నుంచి 25వ తేదీ వరకు దసరా సెలవులను ప్రకటించింది. 26వ తేదీన తిరిగి కాలేజీలు తెరుచుకోనున్నాయి. నవంబర్ 20 నుంచి 25వ తేదీ వరకు హాఫ్ ఇయర్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. 2024, జనవరి 13 నుంచి 16వ తేదీ వరకు సంక్రాంతి సెలవులు ప్రకటించింది. 17వ తేదీన ఇంటర్ కళాశాలల తరగతులు ప్రారంభం కానున్నాయి. జనవరి 22 నుంచి 29 వరకు ప్రీ ఫైనల్ ఎగ్జామ్స్ నిర్వహించనున్నారు. ఫిబ్రవరి రెండో వారంలో ప్రాక్టికల్స్, మార్చి మొదటి వారంలో వార్షిక పరీక్షలను నిర్వహించనున్నట్లు ఇంటర్ బోర్డు ప్రకటించింది.

ఏప్రిల్ 8, 9న ఎస్ఐ, ఏఎస్ఐ తుది రాతపరీక్షలు

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): రాష్ట్రంలో పోలీసు ఉద్యోగాల భర్తీకి నియామక ప్రక్రియ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఎస్ఐ, ఏఎస్ఐ ఉద్యోగాలకు సంబంధించిన తుది రాతపరీక్షల తేదీలను తెలంగాణ స్టేట్ లెవల్ పోలీసు రిక్రూట్మెంట్ ..మిగతా 2లో

మరోసారి రూ.1.60 లక్షల కోట్లు

(మొదటిపేజీ తరువాయి)

నమోదయ్యాయి. మార్చి నెలలో రూ.1.60 లక్షల కోట్లు వసూలైనట్లు కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ శనివారం వెల్లడించింది. గతేడాది మార్చి నెల వసూళ్లతో పోలిస్తే ఈ వసూళ్లలో 13 శాతం వృద్ధి నమోదైంది. కాగా.. జీఎస్టీని అమల్లోకి తెచ్చినప్పటి నుంచి ఈ వసూళ్లు రూ.1.60 లక్షల కోట్లు దాటడం ఇది రెండోసారి. మార్చి నెలలో మొత్తం రూ.1,60,122 కోట్ల జీఎస్టీ వసూలైనట్లు ఆర్థిక శాఖ వెల్లడించింది. ఇందులో సీజీఎస్టీ కింద రూ.29,546 కోట్లు, ఎస్‌జీఎస్టీ కింద రూ.37,314 కోట్లు, ఐజీఎస్‌టీ కింద రూ.82,907 కోట్లు సమకూరినట్లు ఆర్థిక శాఖ తెలిపింది. ఐజీఎస్‌టీ కింద ఈ స్థాయిలో వసూలవడం ఇదే తొలిసారి అని పేర్కొంది. ఇక, సెస్సుల రూపంలో రూ.10,355కోట్లు (వస్తువుల దిగుమతి నుంచి వసూలు చేసిన సుంకాలు కలిపి) వసూలైనట్లు పేర్కొంది. జీఎస్టీ వసూళ్లు రూ.1.4లక్షల కోట్ల పైనే నమోదవ్వడం వరుసగా ఇది 12వ నెల కావడం విశేషం. మార్చి నెలలో వసూళ్లు ఏకంగా రూ.1.60లక్షల కోట్లు దాటాయి. ఇప్పటి వరకు వసూలైన జీఎస్టీలో ఇది రెండో అత్యధికం. ఏప్రిల్ 2022లో అత్యధికంగా రూ.1.68లక్షలకోట్ల జీఎస్టీ వసూలు కావడం ఆల్‌టైం రికార్డుగాఉంది.

ఏడాదిలో రూ.18.10లక్షల కోట్లు..

2022-23 ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రూ.18.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలైంది. అంటే సగటున నెలకు రూ.1.51 లక్షల కోట్లు వసూలయ్యాయి. అంతక్రితం ఆర్థిక సంవత్సరం (2021-22)తో పోలిస్తే ఈ వసూళ్లు 22 శాతం ఎక్కువ అని ఆర్థికశాఖ వెల్లడించింది.

దేశ విభజన పొరపాటున జరిగింది

(మొదటిపేజీ తరువాయి)

భారత్ (భారతదేశం, ఆధునిక ఆఫ్ఘనిస్థాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, పాకిస్థాన్, మయన్మార్, నేపాల్, టిబెట్, శ్రీలంకల్లో ఉన్న భాగాలతో కూడిన దేశం) అనేది వాస్తవమని చెప్పారు. విభజించబడిన భారతదేశం ఒక పీడకల అని వ్యాఖ్యానించారు. ఇతరులపై దాడులు చేసే సంస్కృతి భారత్‌ది కాదని... అయితే పాక్‌లోని ఉగ్రవాద శిబిరాలపై మాత్రం భారత్ సర్జికల్ స్ట్రైక్స్ చేస్తూనే ఉంటుందని చెప్పారు.

పుదుచ్చేరికి రాష్ట్ర హోదా కల్పించండి..

(మొదటిపేజీ తరువాయి)

అన్నాడీఎంకే, స్వతంత్ర ఎమ్మెల్యేలు తీర్మానానికి మద్దతు పలికారు. రాష్ట్ర ఏర్పాటు తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తీర్మానంగానే తీసుకుంటామని ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి అసెంబ్లీలో తెలిపారు. పుదుచ్చేరి ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి శుక్రవారం ఉదయం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి మద్దతుగా అన్ని పార్టీల సభ్యులు మద్దతు తెలిపారు. ఆ తర్వాత ఈ తీర్మానం ఏకగ్రీవంగా ఆమోదించినట్లు స్పీకర్ ప్రకటించారు. ప్రతిపక్ష నేత శివ, డీఎంకే ఎమ్మెల్యేలు నాజిమ్, హనిఫాల్ కెనడీ, సెంధిల్కుమార్, బీజేపీ సభ్యులు, ఎన్నార్ కాంగ్రెస్ సభ్యులు సీఎం రంగస్వామికి కృతజ్ఞతలు తెలిపారు. ''మాకు పరిపాలించే హక్కు కావాలి, దానికి రాజ్యాధికారమే ఏకైక మార్గం. అసెంబ్లీలో పలు మార్లు లేవనెత్తినా కేంద్రం పరిశీలిస్తామని చెబుతుందన్నారు. ఇప్పుడు ప్రభుత్వ తీర్మానంగా కేంద్రం దృష్టికి తీసుకెళ్తాం' అని రంగస్వామి చెప్పారు. రాష్ట్ర ఏర్పాటు తీర్మానం కోసం ఎమ్మెల్యేలందరూ ఢిల్లీ వెళ్లి ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలను కలుస్తారని ముఖ్యమంత్రి చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి పుదుచ్చేరికి రాష్ట్ర హోదా లభిస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

మలేషియాతో వాణిజ్యం.. ఇక మన రూపాయల్లోనూ..

(మొదటిపేజీ తరువాయి)

మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ మేరకు శనివారం ఓ ప్రకటన విడుదల చేసింది. ''అంతర్జాతీయ చెల్లింపులను రూపాయల్లో చేసేందుకు వీలుగా గతేడాది జులైలో ఆర్బీఐ అనుమతులిచ్చింది. అందుకు అనుగుణంగా.. ఇప్పుడు మలేషియాతో వాణిజ్యం ప్రస్తుతమున్న కరెన్సీలతో పాటు రూపాయల్లోనూ జరగనుంది. ఇందుకోసం కౌలాలంపూర్‌లోని ఇండియా ఇంటర్నేషనల్ బ్యాంక్ ఆఫ్ మలేషియా, భారత్‌లోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో కలిసి ప్రత్యేక రూపీ వోస్ట్రో ఖాతాలను అందుబాటులోకి తెచ్చింది'' అని విదేశాంగ శాఖ వెల్లడించింది. దీంతో ఇరు దేశాల మధ్య ఇకపై ఎగుమతులు/దిగుమతుల ఇన్వాయిసింగ్, చెల్లింపులు, సెటిల్మెంట్ మన రూపాయల్లోనూ జరగనున్నాయి.

లావాదేవీలు ఇలా..

దేశీయ కరెన్సీలో క్రాస్-బోర్డర్ వాణిజ్య లావాదేవీలకు సంబంధించిన సవివర మార్గదర్శకాలను ఆర్బీఐ గతేడాది జులైలో జారీ చేసిన సంగతి తెలిసిందే. రూపాయల్లో వాణిజ్య లావాదేవీల సెటిల్మెంట్ కోసం, భాగస్వామి వాణిజ్య దేశానికి చెందిన బ్యాంకుల్లో రూపీ వోస్ట్రో ఖాతాలతో ప్రత్యేక వ్యవస్థను తీసుకొస్తారు. దేశీయ దిగుమతిదార్లు ఈ వ్యవస్థ ద్వారా చేసుకునే దిగుమతుల కోసం, వోస్ట్రో ఖాతాలకు రూపాయల్లో చెల్లింపు చేస్తారు. ఎగుమతిదార్లు విదేశాలకు ఎగుమతి చేసిన వస్తువులు, సేవలకు కూడా ఈ వ్యవస్థలో వోస్ట్రో ఖాతాల నుంచి రూపాయల్లోనే నిధులు అందుకుంటారు. విదేశీ కొనుగోలుదార్ల నుంచి భారతీయ ఎగుమతిదార్లు ముందస్తుగా సొమ్ము పొందే వెసులుబాటు కూడా ఇందులో ఉంది. రూపాయి మిగులు బ్యాలెన్స్‌ను పరస్పర ఒప్పందం ప్రకారం, అనుమతించదగిన మూలధనం, కరెంట్ ఖాతా లావాదేవీల కోసం వినియోగించుకోవచ్చని ఆర్బీఐ అప్పుడు వెల్లడించింది.

10 ఏళ్ల బాలుడి సాహసం..

(మొదటిపేజీ తరువాయి)

పణంగా పెట్టి మరీ మిత్రులను రక్షించి ఔరా అనిపించాడు. ఆ చిన్నారి ధైర్యసాహసాలను ఇప్పుడు గోవా అంతా ప్రశంసిస్తోంది. అసలేం జరిగిందంటే.. రాష్ట్ర రాజధాని పనాజీ నుంచి 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న కుంబార్జువాలో గ్రామ దేవత ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా నలుగురు స్నేహితులు అక్కడికి వెళ్లారు. రంగులు చల్లుకుని ఆడుకున్నారు. అనంతరం దగ్గర్లోని నది వద్దకు వెళ్లారు. అయితే ప్రమాదవశాత్తూ వారిలో ముగ్గురు పిల్లలు నీటిలో జారి పడిపోయారు. వారికి ఈత రాక మునిగిపోయారు. ఇదంతా చూసిన మరో బాలుడు అంకుర్కుమార్ సంజయ్ ప్రసాద్ వెంటనే అప్రమత్తమయ్యాడు. తన ప్రాణాలను పణంగా పెట్టి నీటిలో దూకాడు. ఒకరి తరవాత ఒకరిని ఒడ్డుకు చేర్చాడు. సీపీఆర్ చేయడంతో వారు తేరుకున్నారు. అనంతరం స్థానికుల సాయంతో అంబులెన్స్‌కు ఫోన్ చేశాడు. ఎంతో ధైర్యసాహసాలు కనబరిచి ఆ బాలుర ప్రాణాలు కాపాడిన సంజయ్ పేరు రాష్ట్రవ్యాప్తంగా మార్మోగింది. దీంతో ఆ బాలుడికి రాష్ట్ర ప్రభుత్వం రూ.లక్ష బహుమతిని ప్రకటించింది. శుక్రవారం సీఎం ప్రమోద్ సావంత్ చెక్కును అందించి ప్రశంసించారు. 'చిన్న వయసులో ధైర్యసాహలు ప్రదర్శించి తన స్నేహితులను కాపాడిన బాలుడిని కలవటం ఎంతో ఆనందంగా ఉంది. అంకుర్ సరైన సమయంలో తన సమయస్ఫూర్తితో తోటి పిల్లల జీవితాలను కాపాడాడు. అతని చూసి గోవా ఎంతో గర్విస్తోంది. అతని ప్రోత్సహించేందుకు రూ. లక్ష చెక్కును అందజేశాం. తనకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశిస్తున్నాను' అని సీఎం ప్రమోద్ సావంత్ శుక్రవారం ట్వీట్ చేశారు. దీంతో పాటు బాలుడుతో దిగిన ఫోటోను సీఎం సోషల్మీడియాలో పోస్టు చేశారు. అటు ప్రతిపక్ష నేతలు, అధికారులు బాలుడిని ప్రశంసించారు.

14 మంది ప్రధానులు మారినా.. దేశ ప్రజల తలరాత మారలేదు

(మొదటిపేజీ తరువాయి)

ఆటుపోట్లను ఎదుర్కున్నానని, తెలంగాణలో ఏం చేశామో మీరంద రూ ఒకసారి చూడండని, కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించండి అని రైతు నేతల్ని సూచించారు. దేశ రాజధాని ఢిల్లీలో రైతులు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా 13 నెలల పాటు పోరాడారని.. ఆ సమయంలో రైతులను ఉగ్రవాదులని, ఖలీస్తానీలని, వేర్పాటువాదులని విమర్శించారని సీఎం కేసీఆర్ గుర్తు చేశారు. అయితే.. రైతులు వెనకడుగు వేయకుండా తమ పోరాటాన్ని కొనసాగించడంతో, ప్రధాని మోడీ దిగివచ్చిన క్షమాపణ చెప్పారని, ఆ చట్టాలని ఉపసంహరించుకున్నారని తెలిపారు. 750 మంది రైతులు చనిపోతే.. ప్రధాని కనీసం స్పందించలేదని మండిపడ్డారు. మన దేశంలో దేనికి కొదవ లేదని.. అయినప్పటికీ రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు రైతులు, చేనేతలు ఆర్థిక సమస్యల కారణంగా ఆత్మహత్యలు చేసుకునేవారని.. రైతుల గోస చూసి తన కన్నీళ్లు ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే తెలంగాణ వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని సుస్థిరం చేశామని, దాంతో రైతుల ఆత్మహత్యలు చాలావరకు తగ్గాయని పేర్కొన్నారు. దేశంలో 94 లక్షల ఎకరాల్లో వరి పండితే.. అందులో 56 లక్షల ఎకరాల వరి ఒక్క తెలంగాణ రాష్ట్రంలోనే పండుతుందని సీఎం కేసీఆర్ తెలియజేశారు.

దమ్ముంటే చర్చకు రండి..

విడుదల చేయలేదని మండిపడ్డారు. బిల్లులు క్లియర్ చేయలేదని రాజకీయ మైలేజ్ కోసం బిజెపి నాయకులు సోషల్ మీడియాలో ఈ అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని కేటీఆర్ అన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో రాష్ట్రం రూ. లక్ష కోట్ల నష్టాన్ని చవిచూసినా, తెలంగాణ ప్రగతి సమతుల్యంగా ఉంది అని కేటీఆర్ అన్నారు. దీనికి తోడు దేశంలోని 13 రాష్ట్రాల్లో తెలంగాణలో అవినీతి తక్కువగా ఉందని సెంటర్ ఫర్ స్టడీ ఆఫ్ డెవలపింగ్ సొసైటీస్ సర్వేలో తేలిందని కేటీఆర్ చెప్పారు. అయితే ఇన్ని సాధించినా తెలంగాణపై ఆర్థిక ఆంక్షలు విధిస్తూనే ఉన్నారు. రాష్ట్రానికి రూ.30,000 కోట్ల రుణం తీసుకునే సామర్థ్యం కావాలంటే వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపు సహా విద్యుత్ సంస్కరణలను అమలు చేయాలని బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం పట్టుబట్టిందని ధ్వజమెత్తారు. అయితే, రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ అశాస్త్రీయ నిర్ణయాన్ని వ్యతిరేకించారని చెప్పారు. వ్యాపార నిర్వహణ చట్టం కింద రుణాలపై కేంద్రం కూడా ఆంక్షలు విధిస్తూనే ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. వివిధ కార్పొరేషన్ల ద్వారా పొందిన రుణాలను కూడా ఎఫ్ఆర్బిఎం చట్టం కింద చేర్చి, రాష్ట్రానికి రూ. 20,000 కోట్ల కోత విధించారు. స్వచ్ఛ సర్వేక్షణ్ ర్యాంకింగ్స్‌లో రాష్ట్రానికి 27 అవార్డులు వచ్చాయని చెప్పారు. పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమాలను ప్రశంసించిన కేటీఆర్.. గ్రీన్ కవర్లో 7.7 శాతం వృద్ధితో ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణ ప్రత్యేకత ఉందన్నారు. ఏడేళ్లలో జిల్లా పరిషత్లకు ఏడు, మండల పరిషత్లకు 16, గ్రామ పంచాయతీలకు 56 సహా 79 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ కైవసం చేసుకుంది అని కేటీఆర్ అన్నారు. ఈ-పంచాయతీ సేవలను సమర్థవంతంగా అందజేసేందుకు తెలంగాణ వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీలకు కంప్యూటర్లు, ప్రింటర్లు, స్కానర్లు సరఫరా చేయనున్నట్టు అవార్డు ప్రదానోత్సవంలో పాల్గొన్న కేటీఆర్ ప్రకటించారు.

ఢిల్లీకి వస్తే.. ఏకే-47తో కాల్చేస్తామన్నారు

ఎంపీ సంజయ్ రౌత్

ముంబయి, ఏప్రిల్ 1: శివసేన (యూబీటీ) ఎంపీ సంజయ్ రౌత్‌కు గ్యాంగ్‌స్టర్ల నుంచి బెదిరింపులు వచ్చాయి. దీంతో ఆయన ముంబయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. జైల్లో ఉన్న గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి తనకు ఈ బెదింపులు వచ్చాయని ఆయన ఆరోపించారు. పంజాబ్ గాయకుడు సిద్ధూ మూసేవాలా మాదిరిగానే తననూ చంపేస్తామని వారు హెచ్చరించారని రౌత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ''లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరుతో కొందరు నాకు ఫోన్ చేసి బెదిరించారు. ఢిల్లీకి వస్తే ఏకే-47 తుపాకీతో కాల్చి చంపేస్తామని వారు హెచ్చరించారు. మూసేవాలాకు పట్టిన గతే నాకూ పడుతుందన్నారు. దీనిపై నేను పోలీసులకు ఫిర్యాదు చేశా'' అని రౌత్ మీడియాకు తెలిపారు. అయితే ఈ విషయంపై తాను ఫిర్యాదు చేసినా.. రాష్ట్ర ప్రభుత్వం దీన్ని తీవ్రంగా పరిగణించట్లేదని ఆయన ఆరోపించారు. ''గతంలోనూ నాకు ఇలాగే బెదిరింపులు వచ్చాయి. కానీ రాష్ట్ర హోంమంత్రి ఇది కేవలం స్టంట్ అని కొట్టిపారేస్తున్నారు. ప్రతిపక్ష నేతల భద్రతను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు'' అని రౌత్ దుయ్యబట్టారు. కాగా.. రౌత్ ఫిర్యాదుపై ముంబయి పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపులు వచ్చిన ఫోన్ నంబరును ట్రేస్ చేస్తున్నామని పోలీసులు తెలిపారు. ఓ అనుమానితుడిని అరెస్టు చేసి విచారిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా.. ఇటీవల మరో గ్యాంగ్‌స్టర్ గోల్డీ బ్రార్ నుంచి బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌కు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే.

రికార్డు స్థాయిలో జీహెచ్ఎంసీ ఆస్తి పన్ను వసూళ్లు

(మొదటిపేజీ తరువాయి)

ఆస్తి పన్ను వసూళ్లు అయినట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా ఖైరతాబాద్ జోన్‌లో రూ.435.57 కోట్లు వసూళ్లు కాగా, అత్యల్పంగా చార్మినార్ జోన్‌లో రూ. 122.86 కోట్లు వసూళ్లైంది. శేరిలింగంపల్లి జోన్‌లో రూ.348.60 కోట్లు, ఎల్బీ నగర్ జోన్‌లో రూ. 259.06 కోట్లు, కూకట్‌పల్లి జోన్‌లో రూ.282.18 కోట్లు, సికింద్రాబాద్ జోన్‌లో రూ. 233.44 కోట్ల ఆస్తి పన్ను వసూళ్లైంది.

ఏప్రిల్ 8, 9న ఎస్ఐ, ఏఎస్ఐ తుది రాతపరీక్షలు

(మొదటిపేజీ తరువాయి)

బోర్డు ఖరారు చేసింది. ఏప్రిల్ 8, 9వ తేదీల్లో ఈ రాతపరీక్షలను నిర్వహించాలని నిర్ణయించింది. ఎస్సీటీ ఎస్ఐ, ఏఎస్ఐ పోస్టులకు 8వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు అర్థమెటిక్, మెంటల్ ఎబిలిటీ, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ పేపర్ పరీక్షలను నిర్వహించనున్నారు. ఎస్సీటీ ఎస్ఐ(సివిల్) పోస్టులకు 9వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జనరల్ స్టడీస్, మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 వరకు తెలుగు, ఉర్దూ లాంగ్వేజ్ పేపర్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లను ఏప్రిల్ 3వ తేదీ ఉదయం 8 గంటల నుంచి 6వ తేదీ అర్ధరాత్రి 12 గంటల వరకు సంబంధిత వెబ్సైట్ నుంచి డౌన్ లోడ్ చేసుకోవచ్చు.

నిరుద్యోగ అంశంపై కలిసికట్టుగా పోరాడదాం..

(మొదటిపేజీ తరువాయి)

సూచించారు. 'కేసీఆర్ మెడలు వంచాలి అంటే ప్రతిపక్షాలు ఏకం కావాలి. కలిసి పోరాటం చేయకపోతే ప్రతిపక్షాలను తెలంగాణలో బతకనివ్వరు' అని షర్మిల అన్నారు. ఉమ్మడిగా పోరాటం చేసేందుకు షర్మిలకు బండి సంజయ్ మద్దతు తెలిపి.. త్వరలో సమావేశం అవుదామని చెప్పారు. నిరుద్యోగుల విషయంలో ఉమ్మడి పోరాటానికి పూర్తి మద్దతు ఇస్తామని ప్రకటించారు. దీనిపై రేవంత్ రెడ్డి స్పందిస్తూ.. ప్రతిపక్షాలు కలిసి పోరాటం చేయాల్సిన సమయం ఏర్పడిందన్నారు. పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు.

హజ్‌కు 3690 మంది యాత్రికులు ఎంపిక

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): దేశవ్యాప్తంగా ఉన్న యాత్రికులను ఎంపిక చేసేందుకు హజ్ కమిటీ న్యూఢిల్లీలో డ్రాను నిర్వహించింది. తెలంగాణ రిజర్వ్డ్ కేటగిరీలకు చెందిన 3,690 మంది యాత్రికులు, జనరల్ కేటగిరీతో సహా శుక్రవారం లాట్ డ్రా ద్వారా ఎంపికయ్యారు. హజ్ 2023 కోసం రాష్ట్రానికి 3,743 మంది యాత్రికుల కోటా కేటాయించబడింది. తెలంగాణ హజ్ కమిటీ చైర్మన్ మహ్మద్ సలీమ్ తెలిపిన వివరాల ప్రకారం, తెలంగాణ నుంచి 8659 దరఖాస్తులు రాగా, 8104 మంది యాత్రికులను లాట్ డ్రాలో చేర్చారు. 70 ఏళ్ల రిజర్వ్డ్ కేటగిరీలో, 479 మంది, మహర్మ్ లేని 76 మంది మహిళలు లాట్లు తీసుకోకుండానే ఎంపికయ్యారు. ఈ సంవత్సరం 4,314 మంది భారతీయ మహిళలు 'మెహ్రం (పురుష సహచరుడు)' లేకుండా హజ్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు. ఇది 2018లో తీర్థయాత్రలో మహిళలతో పాటు మగ సహచరుడిని బలవంతం చేయకుండా చేసిన సంస్కరణ తర్వాత అతిపెద్దది అని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని ముస్లిం జనాభాను బట్టి హజ్ కోటా కేటాయిస్తారు. హైదరాబాద్ నుంచి 852 మంది యాత్రికులను ఎంపిక చేశారు. 70 ఏళ్లు పైబడిన వారిలో 278 మంది యాత్రికులు, 47 మంది మహర్మ్ లేని మహిళలు ఉన్నారు. లాట్ల డ్రా ద్వారా జనరల్ కేటగిరీ నుంచి 527 మంది యాత్రికులను ఎంపిక చేశారు. ఇతర జిల్లాల నుంచి ఎంపికైన యాత్రికుల్లో ఆదిలాబాద్ 110, కోటగూడెం 26, హన్మకొండ 88, జగిత్యాలలో 72, జనగాం 20, భూపాలపల్లి 6, గద్వాల్ 135, కామారెడ్డి 87, కరీంనగర్ 105, ఆసిఫాబాద్ 48, మహబూబ్ నగర్ 46, మంచాబాద్ 46,137 283, నాగర్ కర్నూల్ 20, నల్గొండ 135, నారాయణపేట 47, నిర్మల్ 138, నిజామాబాద్ 394, పెద్దపల్లి 57, రంగారెడ్డి 373, సంగారెడ్డి 238, సిద్దిపేట 61, సూర్యాపేట 33, వికారాబాద్ 67, వనపర్తి 410, వనపర్తి 410 మంది ఎంపికయ్యారు. ములుగు, సిరిసిల్లలో దరఖాస్తులు రాకపోవడంతో ఒక్క యాత్రికుడు కూడా ఎంపిక కాలేదు. మొదటగా, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ హజ్ యాత్రికుల ఆరోగ్యం కోసం విమానాశ్రయాలలో హెల్త్ డెస్క్, ప్రభుత్వ వైద్యులచే మెడికల్ స్క్రీనింగ్తో సమగ్ర ఏర్పాట్లు చేసింది. యాత్రికులకు నాణ్యమైన ఆరోగ్య సహాయాన్ని అందించాలనే ఉద్దేశ్యంతో, మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మక్కాను సందర్శించే యాత్రికుల కోసం సమగ్ర ఆరోగ్య ఏర్పాట్ల కోసం ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖతో సహకరిస్తోంది.

కేసీఆర్ కుటుంబ కలలు కల్లలుగానే మిగిలిపోతాయ్

ఎన్ని కుయుక్తులు పన్నినా ఓటమి తప్పదు : బీజేపీ ఎంపీ

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ మూఢ విశ్వాసాల నుంచి బయటకు వచ్చే పరిస్థితి లేదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్ ధ్వజమెత్తారు. శ్రీరామనవమికి రాముడికి తలంబ్రాలు, పట్టు వస్త్రాలు ఇవ్వలేని సీఎం ఎవరైనా ఉన్నారంటే అది కేసీఆర్ మాత్రమేనని ఆయన విమర్శించారు. ఈ మేరకు బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పెట్రోల్, డీజిల్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో రూ.20కి పైగా పన్ను తగ్గిస్తే.. తెలంగాణలో కనీసం రూ.5 తగ్గించడానికి కేసీఆర్ సర్కార్‌కు మనసు రావట్లేదని విమర్శించారు. ఎన్నికలు వస్తేనే దళితులపై కేసీఆర్, కేటీఆర్‌కు ప్రేమ పుట్టుకొస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. ఊసరవెల్లి రంగు మార్చినట్లు కేసీఆర్ తెరాస నుంచి భారాసగా మార్చారని.. ఎన్ని కుయుక్తులు పన్నినా ఆ పార్టీకి ఓటమి తప్పదని లక్ష్మణ్ అన్నారు. ఎన్నికల ఏడాది కాబట్టే రైతుల మీద ఎనలేని ప్రేమ కనబరుస్తున్నారని ఆయన విమర్శించారు. కేసీఆర్ కుటుంబ కలలు కల్లలుగానే మిగిలిపోతాయన్నారు. ప్రధాని మోదీ ఈ నెల 8న రూ.20,000 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు తెలంగాణలో శ్రీకారం చుడుతున్నారని తెలిపారు. ఇవాళ ప్రపంచ దేశాలు సైతం సమస్యల పరిష్కారం కోసం మోదీ, భారత్ వైపు చూస్తున్నాయని లక్ష్మణ్ తెలిపారు.

బీఆర్ఎస్‌లో చేరిన మహారాష్ట్ర రైతు సంఘాల నేతలు..

హైదరాబాద్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ రైతు నేత శరద్ జోషి ప్రణీత్‌తో పాటు పలువురు రైతు నేతలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందరభంగా వారందరికీ సీఎం కేసీఆర్ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ కిసాన్ సమితి జాతీయ అధ్యక్షుడు గుర్నామ్ సింగ్ చడునీ, మహారాష్ట్ర కిసాన్ సమితి అధ్యక్షుడు మాణిక్ కదం, మంత్రులు సత్యవతి రాథోడ్, హరీశ్రావు, ఎమ్మెల్యే జీవన్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డితో పాటు పలువురు నేతలు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మహారాష్ట్రకు చెందిన మహారాష్ట్ర షెట్కారీ సంఘటన్ ప్రతినిధులు, పలువురు నేతలు, ఆయన మద్దతుదారులు హైదరాబాద్‌కు చేరుకున్నారు. భారీ కాన్వాయ్‌తో శరద్ జోషి ప్రణీత్ తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు.

దంచికొట్టనున్న ఎండలు..

(మొదటిపేజీ తరువాయి)

అంచానా వేసింది. ముఖ్యంగా బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్, ఛత్తీస్గఢ్, మహారాష్ట్ర, గుజరాత్, పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో వడగాలల ప్రభావం పెరిగే అవకాశం ఉన్నట్లు ఐఎండీ డైరెక్టర్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఏప్రిల్ నుంచి జూన్ వరకు దక్షిణ ద్వీపకల్ప భారతదేశంలో, వాయువ్య భారతదేశంలో కొన్ని ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కన్నా తక్కువ గరిష్ట ఉష్ణోగ్రతలు ఉండే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. ఇక మిగతా దేశంలో సాధారణం కన్నా అధిక ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈశాన్య, వాయువ్య భారతంలోని కొన్ని ప్రాంతాలు, ద్వీపకల్ప ప్రాంతంలోని వివిక్త ప్రాంతాలను మినహాయించి దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కన్నా ఎక్కువ కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉంది. ఏప్రిల్ నెలలో భారతదేశంలో సాధారణ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ బ్యూరో తెలిపింది. వాయువ్య, మధ్య, ద్వీపకల్ప ప్రాంతాల్లోని చాలా ప్రాంతాల్లో సాధారణం నుంచి సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదు అవుతుందని, తూర్పు, ఈశాన్య భారతదేశంలో సాధారణం కన్నా తక్కువ వర్షపాతం నమోదు అయ్యే అవకాశం ఉందని పేర్కొంది.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌కు మరో వినూత్న అవార్డు

(మొదటిపేజీ తరువాయి)

పర్యావరణం కోసం అలుపెరగని కృషి చేస్తూ, దేశ వ్యాప్తంగా పచ్చదనం పెంపుపై అవగాహన కల్పిస్తున్న గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మరో అవార్డును సొంతం చేసుకుంది. గ్రీన్ ఛాలెంజ్ ఆడ్యులు, రాజ్యసభ ఎం.పీ జోగినపల్లి సంతోష్ కుమార్‌ను గ్రీన్ రిబ్బన్ ఛాంపియన్‌గా గుర్తిస్తూ ప్రముఖ జాతీయ మీడియా సంస్థ నెట్ వర్క్ 18 గ్రూప్ అవార్డును అందించింది. గతవారం ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో అనివార్య కారణాల వల్ల ఎం.పీ హాజరు కాలేక పోయారు. దీంతో నెట్ వర్క్ 18 గ్రూప్ ప్రతినిధి ఎం.పీ సంతోష్ కుమార్‌ను హైదరాబాద్‌లో కలిసి అవార్డును అందించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపు, సామాజిక స్పృహ, అన్ని వర్గాల ప్రాతినిధ్యానికి కృషి, దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన ప్రముఖులను గ్రీన్ అంబాసిడర్లుగా ప్రమోట్ చేస్తున్నందుకు సంతోష్ కుమార్ గ్రీన్ రిబ్బన్ ఛాంపియన్ గా ఎంపికైనట్లు నెట్ వర్క్ 18 గ్రూప్ తెలిపింది. పర్యావరణ మార్పుల వల్ల మానవాళికి పొంచిఉన్న పెను ముప్పుపై అవగాహన కల్పించేందుకు గ్రీన్ ఇండియా ఛాలెంజ్ చేస్తున్న కృషి అమోఘమని సంస్థ ప్రతినిధ

విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలి

- జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్

ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం బ్యూరో) : విద్యుత్ హై టెన్షన్ తీగల పట్ల ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు వహించాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ ఒక ప్రకటనలో అన్నారు. ట్రాన్స్ కో ద్వారా 132కెవి ఖమ్మం నుండి ఆర్టీఎస్ఎస్ (సీతారాంపట్నం) వరకు ఖమ్మం, కూసుమంచి లకు విద్యుత్ పంపిణీ నిమిత్తం హై టెన్షన్ లైన్ 1976 లో ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. భారత విద్యుత్ చట్టం 1956 లోని 80వ రూల్ ప్రకారం హై టెన్షన్ లైన్లకు కనీస క్లియరెన్స్ పాటించాలని సంబంధిత ప్రాంతాల ప్రజలకు కలెక్టర్ సూచించారు. కారిడార్ కు 132కెవి హై టెన్షన్ లైన్ కు టవర్ మధ్య నుండి ఇరువైపులా13.5 మీటర్ల కనీస క్లియరెన్స్ పాటించాలని, అదేవిధంగా హారిజంటల్ కనీస క్లియరెన్స్ గా 2.9 మీటర్లు, వర్టికల్ కనీస క్లియరెన్స్ గా 4.6 మీటర్లు పాటించాలని ఆయన తెలిపారు. కనీస క్లియరెన్స్ ఖచ్చితంగా పాటించాలని, ఎటువంటి నిర్మాణాలు, కార్యకలాపాలు చేపట్టకూడదని, ప్రమాదాలు జరగకుండా, ఆస్తి ప్రాణ నష్టం వాటిల్లకుండా, విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా జాగ్రత్తలు వహించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

అవార్డు దక్కించుకున్న గౌతంపూర్ పంచాయతీని

అభినందించిన కలెక్టర్

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) : నేషనల్ పంచాయతీ అవార్డ్స్ 2021- 22 సంవత్సరానికి హెల్దీ పంచాయతీ విభాగంలో రాష్ట్రస్థాయిలో గౌతాపూర్ గ్రామపంచాయతీ ద్వితీయ బహు మతి సాధించడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. అవార్డు అందుకున్న సందర్భంగా శనివారం ఎంపిడిఓ రమేష్, ఎంపిఓ సత్యనారాయణ, సర్పంచ్ పోడియం సుజాత, జక్కంపూడి షర్మిల ఐడిఓసి కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ చేతులు మీదుగా సర్టిఫికేట్, షీల్ అందుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ మార్చి 31న హైదరాబాద్ లోని పిజెటిఎస్ఎయు ఆడిటోరియం,రాజేందర్నగర్నందు నేషనల్ పంచాయతీ అవార్డ్స్ తీసుకోవడం జరిగిందని చెప్పారు. షీల్ ను రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు నుండి స్వీకరించబడినట్లు చెప్పారు. ఇంకా ముందు ముందు ఎన్నో రకాల అవార్డులు సాధించాలని, గ్రామపంచాయతీ అభివృద్ధి కొరకు మంచి మంచి పనులు చేస్తూ ముందుకు వెళ్లాలని చెప్పారు. ఈ అవార్డు ద్వారా మీపై మరింత బాధ్యత పెరిగిందని గుర్తు చేశారు. అనంతరం జిల్లా పంచాయతీ అధికారి రమాకాంత్‌ను మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.సర్పంచ్ పోడియం సుజాత, పంచాయతీ కార్యదర్శి జక్కంపుడి షర్మిల, ఎంపిడిఓ సకినాల రమేష్ , ఎంపిఓ గుంటి సత్యనారాయణ పాల్గొన్నారు.

పంట నష్టంపై సమగ్ర నివేదికలివ్వండి

- అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్

-2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి) : అకాల వర్షాలు , గాలి దుమారాల వల్ల దెబ్బతిన్న పం టలపై సమగ్ర నివేదికలు అందచే యాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ వ్యవ సాయ , ఉద్యాన అధికారులను ఆదేశిం చారు . శనివారం ఉదయం వరదల వల్ల జరిగిన పంట నష్టం గణన ప్రక్రియపై వ్యవసాయ , ఉద్యాన అధికారులతో క్యాంపు కార్యాలయం నుండి టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల 16 నుండి 21 వ తేదీలలో వచ్చిన అకాల వర్షాలు , గాలి దుమారాల వల్ల పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించేందుకు చేపడుతున్న గణన ప్రక్రియను ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని చెప్పారు . పంట నష్టపోయిన ప్రతి ఒక్కరైతుకు పరిహారం అందించేందుకు ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు గణన ప్రక్రియను చేపట్టాలని చెప్పారు . ప్రతి క్లస్టర్లో క్రాప్ బుకింగ్ చేసిన ప్రకారం గణన ప్రక్రియ పక్కాగా చేపట్టాలని చెప్పారు . పరిహారం నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయ నున్నందున నష్టపోయిన రైతుల భూముల సర్వే నెంబరు , బ్యాంకు , ఐఎఫ్ఎస్సి , ఆధార్ నెంబరు , కుల వివరాలను నమోదు చేయాలని చెప్పారు . జిల్లాలో 2600 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లినట్లు ప్రాథమిక అంచనా వేశారని , క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ నిర్వహించి జాబితా తయారు చేయాలని చెప్పారు . బోగస్ నివేదికలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణన ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేకంగా విజిలెన్సు టీములను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు . గణన ప్రక్రియ నిర్వహణకు ప్రతి క్లస్టర్కు ప్రొఫార్మాను అందచేయడం జరిగిందని చెప్పారు . ఎంత విస్తీర్ణంలో పంట నష్టం వాటిల్లిందో పక్కాగా లెక్కలు వేయాలని చెప్పారు . నష్టం ఎక్కువగా జరిగిన క్లస్టర్లులో గణన ప్రక్రియ పూర్తి చేయుటకు అనదవు సిబ్బందిని ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు. అనంతరం మండలాల్లో సర్వే ప్రక్రియ నిర్వహణ , పంట నష్టం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులోఅదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,వ్యవసాయఅధికారి అభిమ న్యుడు,ఉద్యాన అధికారి మరియన్న ,ఏడిలు,మండల వ్యవసాయ అధికారులు , వ్యవసాయ విస్తరణ అధికారులు తదితరులు పాల్గొన్నారు

భద్రకాళి బండ్ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయండి

-మేయర్ గుండు సుధారాణి

-పోతన నగర్ డ్రైన్ పరిశీలన

-స్మార్ట్ సిటీ, బల్దియా ఇంజనీరింగ్, ఇరిగేషన్ అధికారులతో క్షేత్రస్థాయిలో అభివద్ధి పనుల పరిశీలన

జిడబ్ల్యూఎంసీ, ఏప్రిల్ 1, మనం న్యూస్ : భద్రకాళి బండ్ పోతన నగర్ అభివద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి ఆదేశిం చారు. భద్రకాళి బండ్ ఫ్రంట్ సైడ్ ప్రోమేడ్ ఫోర్ షోర్ లో కొనసాగుతున్న అభివద్ధి పనులను శనివారం క్షేత్రస్థాయిలోపర్యటించి పనుల పురోగతి పరిశీలించారు. గ్రానైట్ ఫ్లోరింగ్, ప్రధాన ముఖద్వారం, శిల్ప సుందరికరణ, మార్గం తదితర పనులను పరిశీలించి గడువులోగా పూర్తి చేయాలి అన్నారు. ఉన్న పోతన మురుగుకాలువకు సమాంతరంగా మరొక డ్రైన్ నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోతన విజ్ఞాన పీఠం వద్ద డ్రైన్ వెడల్పు తక్కువగా ఉన్నందున వరద నీటి ప్రవాహం సాఫీగా జరుగుటకు వెడల్పు చేయుటకు ఇంజినీరింగ్, ఇరిగేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈఈ ఆంజనేయులు, బల్దియా ఈఈ రాజయ్య, ఇరిగేషన్ రిటైర్డ్ ఈ ఎన్ సి విజయ్ ప్రకాష్, స్మార్ట్ సిటీ ప్రతినిధి ఆనంద్ ఓలేటి, ఇరిగేషన్ డిఈ లు హర్షవర్ధన్, మధుసూదన్, బల్దియా డిఈ రవికుమార్, ఏఈ కార్తీక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్యాభివృద్ధే 'ప్రెస్ అకాడమీ' లక్ష్యం

-ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ

-42 కోట్ల నిధులతో పాత్రికేయుల సంక్షేమానికి ప్రెస్ అకాడమీ కృషి

-అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎమ్మెల్యే సమన్వయంతో అందించాలి

-పాత్రికేయులు సమదృష్టితో ప్రజలకు వాస్తవాలను తెలియజేయాలి

-వార్తాపత్రికలలో అసభ్య పదజాలం పరుషపదజాల వాడకం తగ్గించాలి

భూపాలపల్లి, ఏప్రిల్ 01 : మనం ప్రతినిది: జర్నలిస్టుల సంక్షేమం, నైపుణ్య అభివృద్ధే లక్ష్యంగా ప్రెస్ అకాడమీ పనిచేస్తుందని రాష్ట్ర అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ తెలిపారు.శనివారం సింగరేణి ఇల్లందు క్లబ్ హౌస్ లో జిల్లాలోని పాత్రికేయులకు ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ జక్కుల శ్రీహర్షిని తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ మాట్లాడుతూ పాత్రికేయులు గ్రామస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పనిచేస్తున్నారని, గ్రామాలలో జరుగుతున్న అంశాలను సైతం బయటకు తీసుకువచ్చి ప్రజల శ్రేయస్సు కోసం నిస్వార్థంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు.దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా దాదాపు 32 వేలకు పైగా అక్రిడియేటర్ జర్నలిస్టులు ఉన్నారని, మండల స్థాయి నుంచి ప్రభుత్వం జర్నలిస్టులను గుర్తించి అక్రిడేషన్లు జారీ చేసిందని తెలిపారు. పాత్రికేయులు మండల స్థాయి సమస్యలు ప్రజల ఆశలు ఆశయాలు, అక్కడ జరుగుతున్న అభివృద్ధి అంశాలు ప్రజలకు జరుగుతున్న అన్యాయం అక్రమాలు సంబంధిత సంపూర్ణ వివరాలు తెలియజేస్తూ వార్తలు రాయాలని ఆయన సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 15 వేల మంది పాత్రికేయులు జీతాలు లేకుండా పనిచేస్తున్నారని, ప్రస్తుతం పోటీ ప్రపంచంతో పోటీపడుతూ వార్తలు సేకరించాల్సి ఉంటుందని, జర్నలిస్టులకు ఉపయోగపడే విధంగా వారి నైపుణ్యాలు అభివృద్ధి చేసేందుకు ప్రెస్ అకాడమీ శిక్షణ తరగతులు నిర్వహిస్తుందని, ఉమ్మడి జిల్లాల పరిధిలో శిక్షణ తరగతులు ముగించామని, ప్రస్తుతం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో రెండు రోజులపాటు నిష్ణాతులైన ప్రతినిధులచే శిక్షణ అందించడం జరుగుతుందని దీన్ని పాత్రికేయులు సంపూర్ణంగా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం మరే రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రెస్ అకాడమీ ఏర్పాటు చేసి 42 కోట్ల నిధులు కేటాయించిందని, రాష్ట్రంలో ఇప్పటివరకు ప్రెస్ అకాడమీ ద్వారా దాదాపు 500 పైగా మరణించిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సహాయం కింద ప్రతి కుటుంబానికి 2.5 లక్షలు అందించామని, కరుణ సమయంలో 4000 మంది జర్నలిస్టులకు దాదాపు ఏడు కోట్ల ఆర్థిక సహాయం చేశామని ఆయన తెలిపారు. జర్నలిస్టులు నైతికతతో ఉండాలని ప్రజలకు వాస్తవాలు తెలియజేయాలని, ప్రస్తుత సమయంలో అధికంగా మిస్ ఇన్ఫర్మేషన్ తప్పుడు వార్తలు అధికమవుతున్నాయని, దీని నివారణకు జర్నలిస్టులు చిత్తశుద్ధితో పనిచేయాలని ఆయన సూచించారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఇప్పటికే అనేక జిల్లాలో స్థానిక నాయకులతో సమయం చేసుకుని అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఎంపిక చేసి పంపిణీ చేశామని, అదేవిధంగా భూపాలపల్లి లో ఎమ్మెల్యే గారితో సమావేశం చేసుకుంటూ అర్హులైన వారికి ఇంటి స్థలాలు అందేలా సమన్వయంతో జర్నలిస్టులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భూపాల్ పల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో ప్రజలను ప్రభావితం చేసే విధంగా వార్తలు రాసి రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పాత్రికేయులు పోషించారని ఆయన అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఆధారంగా ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, అనంతరం గౌరవ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు నాయకత్వంలో జర్నలిస్టులకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని అన్నారు. మీడియా మిత్రులు ఉద్యమ సమయంలో పత్రికల్లో రాయడం వేరు,ప్రభుత్వాల మీద ప్రభావితం అయ్యే విధంగా రాయడం వేరని అందరిని సమదృష్టితో చూస్తూ వార్తలు రాయాలని ఆయన కోరారు.భారత దేశంతో పాటు చాలా దేశాలకు స్వతంత్రం వచ్చినప్పటికీ భారత దేశ ప్రజాస్వామ్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ గారు వ్రాసిన రాజ్యాంగం లో ఉన్న స్వేచ్ఛ మరియే ఇతర దేశాల్లో లేదని, ఆ స్వేచ్ఛను కొందరు మీడియా మిత్రులు దుర్వినియోగం చేసుకుంటు పత్రిక విలువలను తుంగలో తొక్కుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయంగా ప్రతిపక్ష పార్టీల నేతలు కానీ,అధికార పార్టీ నేతలు కానీ చెప్పే ప్రతి వాక్యాన్ని అలాగే రాయడం పట్ల పలుమార్లు మనోభావాలు దెబ్బతింటున్నాయన్న విషయాన్ని ఈ శిక్షణ ద్వారా తెలియజేయాలని, అలాంటి పదాలు వాడకుండా ఉండాలని ఆయన సూచించారు. భూపాలపల్లి జిల్లా మీడియా మిత్రులకు ఇళ్ల స్థలాల పంపిణీ విషయంలో నా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్ జక్కుల శ్రీహర్షిని మాట్లాడుతూ ఎమ్మెల్యేలుగా గెలిచిన అనంతరం పాటించాల్సిన విధివిధానాలపై శిక్షణ అందిస్తారని, అదేవిధంగా జర్నలిస్టుల పాత్ర, వాస్తవాలు ప్రజలకు తెలియజేసేందుకు చేయాల్సిన పనులు తదితర అంశాల పై ప్రెస్ అకాడమీ ద్వారా అందిస్తున్న నైపుణ్య అభివృద్ధి శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ అకాడమీ ఓ.ఎస్డీ రహేమాన్, మేనేజర్ వెంకటేశం జర్నలిస్టు నాయకులు మారుతి సాగర్, విష్ణువర్ధన్ రెడ్డి, బి.ఆర్.లెనిన్, వెంకన్న, రాజనారాయణ, వి.వెంకటరమణ,వంశీక్రిష్ణ, శ్యామ్ అధ్యాపకులు ,సీనియర్ జర్నలిస్టులు శ్రీ చిల్ల మల్లేశం, శ్రీ బుచ్చన్న మున్సిపాల్ చైర్మన్ శ్రీమతి సెగ్గం వెంకట రాణి సిద్దూ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ ,వైస్ చైర్మన్ కల్లెపు శోభ, మున్సిపాల్ చైర్మన్ శ్రీమతి సెగ్గం వెంకట రాణి,కాటారం సొసైటీ చైర్మన్ చల్ల నారాయణ , జిల్లా మీడియా ప్రతినిధులు, ఇతరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి బలం

-సీఎం కేసీఆర్ తోనే సంక్షేమ పాలన సాధ్యం....

-ప్రజలకు, పార్టీకి వారధిగా కార్యకర్తలు పని చేయాలి....

-ప్రభుత్వ సంక్షేమ, అభివద్ధి పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్ళాలి....

-బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అరూరి.....

వరంగల్, ఏప్రిల్ 1, మనం ప్రతినిధి : బిఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ నాయకత్వంలో 9 ఏండ్ల కాలంలో చేపట్టిన అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత లోతుగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రాష్ట్రంలో మూడోసారి అధికారంలోకి రావడమే లక్ష్యంగా ప్రతీ కార్యకర్త శక్తి వంచన లేకుండా కషి చేయాలనీ బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వర్ధన్నపేట మండల బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే అరూరి రమేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వర్ధన్నపేట మండలం ఉప్పరపల్లి క్రాస్ రోడ్డులోని కల్యాణ లక్ష్మి గార్డెన్స్ లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వరాష్ట్రం ఏర్పడిన ఎనిమిది సంవత్సరాలలో ఏ ప్రభుత్వం ప్రవేశపెట్టని సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అందించిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ చేపట్టిన అభివద్ధి ప్రతీ గ్రామంలో సంక్షేమ పథకాలు ప్రతి ఇంటిలోను కనిపిస్తున్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అజేయ విజయాన్ని సొంతం చేసుకొని మూడోసారి సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో అధికారంలోకి రావటాన్ని ఏ శక్తి ఆపలేదని స్పష్టం చేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు సూచించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అప్రజాస్వామిక విధానాలను ప్రజల మధ్యలో చర్చకు తీసుకురావాలని అలాగే సిబిఐ, ఈడీ, ఐటీ లను కేంద్రం తన స్వార్థరాజకీయాల కోసం ఎలా వాడుకుంటున్నదో ప్రజలకు వివరించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలే కీలకం అని, పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి మహిళ సంపూర్ణ ఆరోగ్యవంతమైన మహిళ కావాలి

- జిల్లా కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి): ప్రతి మహిళను ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద సంపూర్ణ ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత వైద్యులపై ఉందని జిల్లా కలెక్టర్ శశాంక స్పష్టం చేశారు.శనివారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆరోగ్య మహిళ కార్యక్రమం పనితీరును సంబంధిత వైద్యాధికారులతో కలెక్టర్ సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రతి మంగళవారం ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద నిర్వహించే 8 రకాల పరీక్షలను ముందుగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ నిర్వహించాలన్నారు.జిల్లాలో 5 ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలైన గంగారం, అయోధ్య పురం లలోని ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించిన టెస్టుల నమూనాలతో పాటు పేషంటులను కూడా ఆర్ బి ఎస్ కే వాహనాల ద్వారా ఇతర పరీక్షల కొరకు ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించాలన్నారు. తొర్రూరు దంతాలపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో సేకరించిన నమూనాలతో పాటు పేషెంట్లను కూడా 102 వాహనాల ద్వారా జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తదుపరి టెస్టుల కొరకు తరలించాలన్నారు.కురవి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం జిల్లా కేంద్రానికి దగ్గర్లో ఉన్నందున రవాణాకు ఇబ్బందులు ఉండవని సేకరించిన నమూనాలతో పాటు పేషంట్లను తరలించాలన్నారు.తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్ ద్వారా నమూనాల ఫలితాలను బట్టి తదుపరి చర్యలు తీసుకోవాలన్నారు.అవసరమయ్యే ఇతర టెస్టుల కొరకు రేడియాలజీలో ఉన్న ఆల్ట్రా సౌండ్స్ సిటీ స్కానింగ్ ఎక్స్రే వంటివి వినియోగించుకోవాలన్నారు. ఆరోగ్య మహిళ టెస్టులకు ప్రతి గురువారం శుక్రవారం లను కేటాయించాలన్నారు. ప్రతి ప్రాథమిక వైద్యానికి కేంద్రం నుండి తప్పనిసరిగా వారంలో ఎనిమిది మందికి పరీక్షలు నిర్వహించాలని మొత్తంగా ఐదు ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలకు 40 మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గర్భిణీ సమస్యలతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను కూడా ప్రామాణికంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాన్ని సజావుగా నిర్వహించేలా నోడల్ అధికారులను నియమించాలన్నారు. అలాగే ఆసుపత్రులకు తరలించిన పేషెంట్లకు కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రిలో వసతి ఏర్పాటు చేయాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ హరీష్ రాజు జిల్లా ఆసుపత్రుల పర్యవేక్షకులు శ్రీనివాస్ ఉపవైద్యాధికారులు డాక్టర్ అంబరీష ఉమా గౌరీ ప్రాంతీయ వైద్య అధికారి డాక్టర్ వైదేహి కంప్యూటర్ ఆపరేటర్స్ సావిత్రి సామిత్ తదితరులు పాల్గొన్నారు.

హుజురాబాద్‌లో సోషల్ మీడియా కోల్డ్ వార్

- నకిలీ ఐడిలతో ఆరోపణలు

- తారా స్థాయికి చేరిన పదజాలం



హుజురాబాద్ టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): సోషల్ మీడియా వేదికగా హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ రాజకీయాల్లో కోల్డ్ వార్ కొనసాగుతోంది. ఒకరిపై ఒకరు సామాజిక మాధ్యమాల ద్వారా తీవ్ర ఆరోపణలు చేసుకుంటుండడం సర్వత్రా చర్చనీయాంశంగా మారుతోంది. ఎదుటి పార్టీల నాయకులనే కాకుండా సొంత పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులపై ఫేస్‌బుక్, వాట్సప్ తదితర వేదికల ద్వారా తీవ్ర పదజాలంతో ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటుండడంతో రాజకీయాల్లో వేడిని రగిలిస్తున్నాయి. నకిలీ ఐడిలను సృష్టించి, నకిలీ పేర్లతో పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నారని పేర్కొంటూ సామాజిక మాధ్యమాల్లో బూతు మాటలను ఉపయోగిస్తూ పలువురు చేస్తోన్న పోస్టులు ఉద్రిక్తతకు దారి తీసే ప్రమాదం నెలకొంది. హుజురాబాద్ మున్సిపాలిటీలో నెలకొన్న అవిశ్వాస తీర్మానం పై స్పందిస్తూ కూడా ఫేసుబుక్ వేదికగా నకిలీ ఐడిలతో బిఆర్ఎస్ నాయకులపై పలు విమర్శలు గుప్పించారు. బిఆర్ఎస్‌కు చెందిన కొంత మంది ఫేక్ ఐడిలను సృష్టించి, సొంత పార్టీ వారిపైనే ఆరోపణలు, విమర్శలకు పాల్పడ్డట్లు ఆ పార్టీ వారే పేర్కొన్నారు. పలువురు కౌన్సిలర్లు చేస్తున్న అక్రమాలు త్వరలో బయట పెడతామని పేర్కొంటూ బ్లాక్ మెయిలింగ్‌కు పాల్పడ్డట్టు కూడా తెలిసింది. మున్సిపల్ సమావేశ తీర్మాణంలో పొందుపరిచిన శ్రీరామ కళ్యాణం అంశాన్ని కూడా రాజకీయం చేశారు. శ్రీరామనవమితో పాటు రంజాన్ మాసం అంశాలను ప్రస్తావిస్తూ మతాల పరంగా సున్నితమైన అంశాలను కూడా సామాజిక మాధ్యమాల వేదికగా రచ్చ చేసారు. బిఆర్ఎస్, బిజెపి కార్యకర్తల్లో కూడా కొందరు పేస్ బుక్ నకిలీ ఐడిల ద్వారా ఇలాంటి పోస్టులు పెడుతున్నట్లు పలువురు పేర్కొంటున్నారు. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత దూషణలు చేసుకుంటూ నానా బూతు పద జాలాలతో విరుచుకు పడుతున్నారు. పట్టణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి నాయకులను సైతం వదలడం లేదు. నిత్యం చోటుచేసుకుంటున్న స్థాయికి మించి ఆరోపణలు, వ్యక్తి గత బ్లాక్ మెయిలింగ్ లు సోషల్ మీడియా లో హాట్ టాపిక్ గా మారాయి. నకిలీ ఫేస్‌బుక్ ఐడి గల వ్యక్తులు ఎప్పుడు ఎవరిమీద అసత్య ప్రచారం కొనసాగిస్తారో,పలువురు నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికలను మోనిటరింగ్ చేసే రాజకీయ పార్టీలు వ్యంగ్యాస్త్రాలు , కార్టూన్లు , వర్తమాన పత్రికల కథనాల ను కూడా వదలడం లేదు. తమకు నచ్చిన నాయకుడి కోసమో , పార్టీ సిద్ధాంతాల కోసమో యువత పెడదారి పట్టి నకిలీ ఐ డి లు క్రియేట్ చేసుకుని వారి విలువైన సమయాన్ని వృధా చేసుకుంటున్నారు. సామాజిక మాధ్యమాల ద్వారా కొనసాగుతున్న ఈ తతంగానికి అడ్డుకట్ట వేయకపోతే, రానురాను ఇది మరింత ముదిరి ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఆయా పార్టీల ముఖ్య నాయకులు, సంబంధిత పోలీసు అధికారులు ఇలాంటి తప్పుడు సమాచారాలను పొందుపరుస్తున్న వారి పట్ల దృష్టి సారించి, వారి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరుతున్నారు.

మహనీయుల జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకుందాం

బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 1 (మనం న్యూస్): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని, ఉత్సవాలను పండుగలా జరుపుకునేందుకు సంఘాలన్నీ సహకరించాలని రాష్ట్ర బిసి సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల నిర్వహణపై సంబంధిత శాఖల అధికారులు, అంబేద్కర్, దళిత సంఘాల నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్

పేపర్ ప్రకటనలకు తప్ప చేసింది ఏమీ లేదు

- అభివద్ధిని ఆపేదేవరో బహిరంగ చర్చకు సిద్ధం..
- యువతకు 2 లక్షల ఉద్యోగాలు ఏమాయే.. ఇంటికో ఉద్యోగం హామీ ఏమాయే..
- పెద్ది కి సవాల్ విసిరిన కాంగ్రెస్ మండల అద్యక్షులు గోపాల్ నాయక్

చెన్నారావుపేట, ఏప్రిల్ 1, మనం న్యూస్ : చెన్నారవుపేట మండల అభివద్ధిని ఆపేదేవరో చెప్పాలని, బహిరంగ చర్చకు రావాలని ఎమ్మెల్యే పెద్దికి చెన్నారావుపేట మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు భూక్య గోపాల్ నాయక్ సవాలు విసిరారు. శుక్రవారం అమీనాబాద్ లో ఆత్మీయ సమ్మేళనంలో పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చెన్నారావుపేట మండలాన్ని నేనే అభివద్ధి చేశానని, మాజీ పాలకులు అడ్డుకుంటున్నారని దగా కోరు మాటలు మాట్లాడిన పెద్ది కి సూటిగా సవాల్ విసురుతున్న.. అధికారంలో ఉన్న నిన్ను ఆపేది ఎవరు చెన్నారావుపేట నుండి ఉప్పరపల్లి వెళ్లే రోడ్డును ఆపింది ఎవరో సమాధానం చెప్పాలి.. నువ్వు గెలిచి 4 ఏళ్లు దాటినా చెన్నారావుపేట మండలం ఏమి అభివద్ధి సాధించిందో చెప్పాలి.. కమిషన్ ల కోసమే రోడ్డును ఆపిందెవరు మహేశ్వరం నుండి గురిజాల-లింగపురం రోడ్లను ఆపిందెవరు... నియోజకవర్గ పరిధిలో ఎన్ని డబుల్ బెడ్ రూమ్ లు కట్టించి ఇచ్చావో.. ఇంటికో ఉద్యోగం ఏ ఇంటికి ఇచ్చావో.. నిరుద్యోగ భతి ఎంత మంది నిరుద్యోగులకు ఇచ్చావో చెప్పాలి.. 3 ఎకరాల భూమి ఎవరికి ఇచ్చావో చెప్పాలి.. గిరిజనులకి 10 శాతం రేజర్వేషన్ కల్పిస్తామని అసెంబ్లీలో దొంగ హామీలిచ్చి నేడు రిజర్వేషన్ల ఊసే లేదని, ఇవన్నీ ఏ నాయకుడు ఆపారో సమాధానము చెప్పాలని గోపాల్ నాయక్ ప్రశ్నించారు.

నువ్వు ఎమ్మెల్యే గా గెలిచాక ఎన్ని గ్రామాలు తిరిగావో చెప్పాలని అన్నారు. మా నాయకుడు దొంతి మాధవరెడ్డి ప్రజల కోసం ప్రజల కష్ట సుఖాలు తెలుసుకోవడానికె జోడో యాత్రతో ప్రజలతో మమేకం అవుతున్నడని, కానీ నీ లాగా ఎన్నికల సమయం దగ్గర పడిందని గత 4 ఏళ్ళు నిద్ర పోయి గడిచిన 6 నెలలుగా ఆత్మీయ సమ్మేళనం పేరుతో మాయ మాటలు చెప్పడానికి గ్రామాల్లో తిరగట్లేదని ఎద్దేవా చేశారు. మా నాయకుడు ఎక్కడికెళ్లినా ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నారని అది ఓర్వలేక అభివద్ధి ని అడ్డుకుంటున్నారని నీచ రాజకీయాలు చేస్తున్నారని గోపాల్ నాయక్ అన్నారు. మీరు గత ఎన్నికల్లో కుల సంఘాల భవనాలు కట్టిస్తానని దొంగ హామీలు ఇచ్చి కులాల పరంగా ఓట్లు దండుకొని ఎన్ని కుల సంఘాల భవనాలు కట్టించావో చెప్పాలని అన్నారు. అలాగే గత 4 నెలల క్రితం సాక్షి, ఈనాడు నిర్వహించిన ఇంటర్వ్యూలో ప్రజలకి ఇచ్చిన 2 నెలల్లో చెన్నారావుపేట నుండి ఉప్పరపెల్లి రోడ్డు నిర్మాణం చేపడుతామని ఇచ్చిన హామీల మాట ఏమైందని ప్రజలు అడుగుతున్నారని, మీ హామీలని అడ్డుకున్నదేవరో సమాధానము చెప్పాలని ప్రజల పక్షాన కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షులు గోపాల్ నాయక్ డిమాండ్ చేశారు. కేవలం పేపర్ ప్రకటనలకు తప్పా మీరు ప్రజలకి చేసిందేమీ లేదని, డీబీఎం-40 కెనాల్ ద్వారా రైతులకి నీరు అందించిన ఘనత ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని స్పష్టం చేసారు.

మంత్రి ఎర్రబెల్లిని కలిసిన బిఆర్ఎస్ నాయకులు

పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మండల కాంప్లెక్స్ పనుల మంజూరు త్వరగా ఇప్పించి కార్యాలయ భవన నిర్మాణాలను చేపట్టడానికి ఆదేశాలు ఇవ్వాలని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును మర్యాదపూర్వకంగా బిఆర్ఎస్ మండల నాయకులు కలిశారు, శనివారం రోజున బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య తోపాటు మండల నాయకులు మంత్రి ఎర్రబెల్లిని హైదరాబాదులోని మినిస్టర్ క్వార్టర్స్ లో కలిసి సిడిఎఫ్ నిధులు మంజూరు చేయాలని కోరగా వెంటనే మంత్రి ఎర్రబెల్లి సంబంధిత అధికారులకు ఆదేశించారు, మంత్రిని కలిసిన వారిలో పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు జాటోత్ నెహ్రూ నాయక్, తొర్రూర్ మాజీ ఏఎంసి చైర్మన్ కేతిరెడ్డి సోమనరసింహారెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పాలకుర్తి యాదగిరి రావు, మాజీ ఎంపీటీసీ మరియు మండల పార్టీ ప్రచార కార్యదర్శి పసులేటి వెంకట్రామయ్య, నాయకులు ముప్పాల సురేష్, గిరగాని రవి తదితరులు ఉన్నారు.

జన్మనిచ్చిన ఊరు కోసం సేవ చేయండి

- రావుల కరుణాకర్

పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): జన్మనిచ్చిన ఊరు కోసం ప్రతి వ్యక్తి ఎంతోకొంత సేవ చేయాలని టూవెల్ హెల్త్ క్యాపిటల్ సీఈవో రావుల కర్ణాకర్ అన్నారు, శనివారం రోజున మండలంలోని గంట్లకుంట గ్రామంలో హనుమాన్ గుడి వద్ద భక్తుల సౌకర్యార్థం నూతనంగా బోరు వేయించి మోటారు పెట్టించడం జరిగిందని, దీని విలువ సుమారు 65 వేల రూపాయలు ఖర్చయిందని రావుల కరుణాకర్ అన్నారు, ఈ గ్రామంలో పుట్టి పెరిగి వివిధ స్థానాలలో, ప్రదేశాలలో స్థిరపడినటువంటి ప్రతి వ్యక్తి ఊరు కోసం ఎంతో కొంత సేవ చేసి జన్మనిచ్చినటువంటి ఊరును అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు, జన్మనిచ్చిన గ్రామం కోసం మరెన్నో సేవా కార్యక్రమాలు చేయడానికి ఎప్పుడూ ముందుంటానని అన్నారు, ఈ కార్యక్రమంలో ఆంజనేయ భక్త కమిటీ సభ్యులు జిలకర అశోక్, బంధు వెంకన్న, రావుల సత్తయ్య, మద్దెల నాగేశ్వరరావు, ముత్తినేని సోమన్న, కన్నె సంతోష్, సతీష్, కొమరమల్లు, హరిబాబు, శ్రీకాంత్, ప్రసాద్, గులాం అహ్మద్, మహేష్, సంపత్, మెకానిక్ అంజనా చారి, నరేష్ తదితరులు ఉన్నారు.

దళిత జస్టిస్ ఫోరం ఎన్నిక



కాజీపేట, ఏప్రిల్ 1, మనం న్యూస్ : హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, ఉపాధ్యాయ బహుజన ఫ్రంట్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ, ఎమ్మార్పీఎస్ మాదిగ రాజకీయ పోరాట సమితి, ఎస్సీ ఎస్టీ రైల్వే, గోసంగి సంక్షేమ సంఘం, కెవిపిఎస్ పై ఉద్యోగ సంఘాలు, దళిత సంఘాలు, కుల సంఘాలు సుధీర్ గా చర్చలు జరిపి బలహీన దళిత సమాజంలోని బాధితుల సమస్యల పరిష్కారం కొరకు ఫోరం ఏర్పాట్లు చేసుకోవడం జరిగిందని నూతనంగా కమిటీకి ఎన్నుకున్న కన్వీనర్ రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు కొమ్ముల బాబు తెలిపారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని గౌరవిస్తూ, అంబేద్కర్ యొక్క సిద్ధాంతం అనుసరిస్తూ, చట్ట పరిధిలో దళిత బాధితుల సమస్యల పరిష్కారమే ఏకక లక్ష్యంగా, రాజకీయాలకు వ్యతిరేకంగా, మతాలకు వ్యతిరేకంగా కేవలం దళితుల సమస్యల పట్లనే మా ఫోరం స్పందిస్తుందని ఆయన తెలిపారు. దళిత జస్టిస్ ఫోరం కమిటీలో కో కన్వీనర్ గా కొండ్ర నర్సింగరావు రైల్వే రిటైర్డ్, ఇసంపెల్లి నీలయ్య,పుట్ట రవి, అంకేశ్వరపు రామచందర్ రావు, సింగారపు రవి ప్రసాద్, చుంచు రాజేందర్, కొనమల్ల అనిత, బొర్రా సంపూర్ణ, మంద సంపత్, చుంచు మల్లయ్య, బొక్కల వెంకటస్వామి, లాదెల కుమార్, దరిగి శ్రీనివాస్, జేరిపోతుల విల్సన్, రాడపాక పరంజ్యోతి, పరమల్ల కష్ణ స్వామి లను ఎన్నుకున్నట్లు కన్వీనర్ బాబు తెలిపారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన నాయకులు

నర్మెట్ట, ఏప్రిల్ 1, మనం న్యూస్ : నర్మెట్ట మండలం హన్మంతాపూర్ గ్రామంలో ఎంపిపి తేజావత్ గోవర్ధన్ నాయక్ ఆధ్వర్యంలోలి పార్టీ కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గద్దల నర్సింగ రావు, నర్మెట్ట - తరీగొప్పుల మండలాల బిఆర్ఎస్ పార్టీ కన్వీనర్, నర్మెట్ట మండల అధ్యక్షులు చింతకింది సురేష్, జడ్పీటీసీ మాలోత్ శ్రీనివాస్ నాయక్, జడ్పీ కో ఆప్షన్ ఎండి గౌస్, సర్పంచులు పగడాల విజయ నర్సయ్య, బానోత్ శంకర్ నాయక్, బానోత్ రజిత రవి పసుపు కుంకుమ జల్లి, కొబ్బరికాయ కొట్టి, రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్య క్రమాన్ని ఉద్దేశించి నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ హన్మంతాపూర్ ఎంపీటీసీ పరిధిలో మూడు గ్రామాల పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు, కార్యకర్తలు పార్టీ అభివద్ధికి ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి నాయకత్వం బలపర్చడానికి, పార్టీ కార్యక్రమాలపై చర్చించ డానికి కార్యకర్తల యొక్క కష్ట సుఖాలు తెలుపుకోవడానికి ఒక మంచి వేదిక అని చెప్పారు, అంతే కాకుండా రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు ఈ సంవత్సరమే రాబోతున్నాయి కాబట్టి ప్రతి ఒక్క బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పార్టీ పటిష్టానికి కషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని, పార్టీ ఏమన్నా చిన్న చిన్న బేదాభిప్రాయాలు ఉన్న అందరు ఒక్క తాటిపై పార్టీ గెలుపుకు కషి చేయాలని అన్నారు. తన ఎంపీటీసి పరిధిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించాలనే ఆలోచన వచ్చినందుకు, పార్టీ నాయకులకు ఒక వేదికను ఏర్పాటు చేసినందుకు ఎంపిపి గోవర్ధన్ కు కతజ్ఞతలు తెలిపారు. జనగామ గడ్డపై వరుసగా మూడోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి మంకేన ఆగిరెడ్డి, ఎంపీటీసి లు ఏర్పుల చైతన్య హేబినేజర్, బానోత్ లలిత సోమ్లా, గ్రామశాఖ అధ్యక్షులు చల్లా అంజయ్య, పండుగ మల్లేష్, గుగులోతు కిషన్, నక్కల రవి, బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు ఎల్లబోయిన నరేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు నీరటి సుధాకర్, మాజీ ఉపాధ్యక్షులు గుడికందుల నరహరి, న్యాయవాది రెడ్డబోయిన రాజు, సీనియర్ నాయకులు పిట్టల రాజు, ఇట్టబోయిన రమేష్, మాజీ ఎంపీటీసి పోలెపాక తిరుపతి, రావుల నరేందర్, ఎర్రం రామరాజు, ఇరుగు హరిబాబు, హేండిగ హరికష్ణ, షేనిగరం నరేష్, కాల్వ శ్రీకాంత్, పెరబోయిన శ్రీధర్, చల్లా రాంనర్సయ్య, నిమ్మనబోయిన మల్లేష్, మూల కిరణ్, లొంక శివ, భైరగొని రాకేష్, హేండిగ సంపత్, పెరబోయిన నరేష్, గుమ్ముల అశోక్, కాసర్ల రమేష్, పన్నీరు అరవింద్, పోతని కుమార్, పోనగంటి రాజు, పర్శరాములు, పోతని రమేష్, కొర్ర జైరాం, రవీందర్, ఇరుగు వెంకటయ్య, మధు, సురేష్, దూసరి రాజు, పిన్నింటి రవీందర్, వల్లాల రవీందర్, ఇస్లావత్ కిష్టయ్య, శ్రీకాంత్, కనకయ్య, తేజావత్ మోహన్, కిషన్, మల్లేష్, కుమార్, శ్రీకాంత్, భీమా మల్లయ్య, పోలేపాక నాగరాజు, గణేష్, బాబు, అంగోత్ సంజీవులు, గుమ్ముల రవి, గొడ్డెటి శ్రీను, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి విద్యార్థులకు కోర్సెస్, కెరీర్స్ పుస్తకాల పంపిణీ

- విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి
- ఒక వ్యక్తిని తన కాళ్ళ మీద తన నిలబడేలా చేసేదే విద్య
- లక్ష్యం లేని జీవితం గాలికి ఎగిరే ఎండిపోయిన ఆకు వంటిది
- లక్ష్యం ఉన్న జీవితం ఎక్కుపెట్టిన బాణం వంటిది
- ఎనలేని కృషికి మారుపేరు ఆయిస్టర్ స్వచ్ఛంద సేవా సంస్థ
- నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి

పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఒక వ్యక్తి తన కాళ్ళ మీద తన నిలబడేలా చేసేదే విద్య అని నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి అన్నారు, శనివారం రోజున మండలంలోని వడ్డెకొత్తపల్లి పెద్దవంగర హై స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థులందరికీ కోర్సెస్ మరియు కెరీర్ పుస్తకాల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి మాట్లాడుతూ ఆయిస్టర్ స్వచ్ఛంద సేవా సంస్థ సీఈవో వేముల శరత్ బాబు సహకారంతో హైదరాబాదులోని వైదేహి జిరాక్స్ సెంటర్ ఘనపురం పవన్ జ్ఞాపకార్థంగా పుస్తకాలను పంపించగా నేషనల్ హ్యూమన్ రైట్స్ పెద్దవంగర మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి చేతుల మీదుగా మండలంలో ఉన్నటువంటి పదవ తరగతి విద్యార్థులకు అందించామ న్నారు. విద్యార్థులు జీవితంలో గొప్ప వ్యక్తులు కావాలంటే మొదటగా మంచి వ్యక్తిత్వం, ఆలోచనలు అలవాట్లు, ప్రవర్తనే పునాదులుగా చెప్పవచ్చునని,మనం అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలంటే నిరంతర కృషి, పట్టుదల, శ్రద్ధ, ఏకాగ్రత, ప్రణాళికతో కూడిన ఆత్మవిశ్వాసం ఉండాలని తెలియజేశారు,'మంచి పుస్తకం దగ్గర ఉంటే మనకు మంచి మిత్రులు వెంటలేని లోటు కనిపించదని' మహాత్మా గాంధీ చెప్పినటువంటి మాటలను గుర్తుచేశారు.

కోర్సెస్ మరియు కెరీర్స్ పుస్తకాలను అందించినటువంటి ఆయిస్టర్ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ సంస్థ ఎన్నో సంవత్సరాలుగా పేద విద్యార్థులకు సహాయం చేయడం, అనాధలకు, వృద్ధులకు మేమున్నామనే భరోసా కల్పించడం, యువతకు సామాజిక బాధ్యత, రాజకీయ సామాజిక వ్యవస్థలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం,సమాజంలో యువత పాత్రపై జాతీయ అంతర్జాతీయ కార్యక్రమాలను నిర్వహించడం, వంటివి చేయడం చాలా హర్షించదగ్గ విషయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుల్లపల్లి సదానందం, ప్రధాన కార్యదర్శి పానుగోతు బాలాజీ, సుదగాని యాకన్న, తెలంగాణ యూత్ అధ్యక్షులు తంగళ్ళపల్లి కిరణ్ చారి, పాక అనిల్, వెలుమ బీరన్న, ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, ఎర్రోజు విజయ్ కుమార్, ఉపాధ్యాయులు యాకయ్య, సురేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పులిగిల్ల ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం

నడికూడ, ఏప్రిల్ 1, మనం న్యూస్ : పులిగిల్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో శనివారం విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ప్రధానోపాధ్యా యులు సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పులిగిల్ల గ్రామ సర్పంచ్ సదానందం గౌడ్, విద్యా కమిటీ చైర్మన్ రఘు, గాఫ్రాలజీ ట్రైనర్ వ్యక్తిత్వ వికాస నిపుణులు భవాని శంకర్, సీనియర్ ఉపాధ్యాయులు రాజు, స్వరూప, సతీష్, మహేందర్, సునీత, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమానులు హాజరు కావడం జరిగింది.

చేతి రాత యందు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు గోల్డ్ మెడల్, సర్టిఫికెట్స్ గ్రామ సర్పంచ్ సదానందం గౌడ్, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సాంబయ్య, ప్రధాన ఉపాధ్యాయులు సంపత్ రెడ్డి చేతుల మీదుగా ప్రధానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో లుసిడ రైటింగ్ నేర్పించిన భవాని శంకర్ ని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు అభినందించారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయ బందం, ప్రైవేటు పాఠశాలకు దీటుగా మన పాఠశాలను నిర్వర్తిస్తున్నారని అభినందించారు గ్రామ సర్పంచ్ సదానందం గౌడ్ మాట్లాడుతూ ఉపాధ్యాయుల పనితీరును ప్రశంసించారు. ప్రైవేటు పాఠశాలకు దీటుగా మన గ్రామంలోనే ప్రభుత్వ పాఠశాల పనిచేస్తుందని, పులిగిల్ల గ్రామంలోని ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకోవాలని సూచించడం జరిగింది విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాభిమా నులు హాజరైన ఈ సమావేశంలో పాఠశాల ప్రగతిని, అభివద్ధిని, విద్యార్థుల కషిని మెచ్చుకోవడం జరిగింది. నూతన విద్యా సంవత్సరంలో విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థి ప్రభుత్వ బడిలోనే చదువుకునే విధంగా అందరం కషి చేద్దామన్నారు.

బార్ అసోసియేషన్ అధ్యక్షుడికి సన్మానం

నెక్కొండ, ఏప్రిల్ 1, మనం న్యూస్ : మండల కేంద్రానికి చెందిన ప్రముఖ న్యాయవాది కొమ్ము రమేష్ యాదవ్ నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నెక్కొండ పిఎసిఎస్ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు ఆయనను శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా చెన్నకేశవరెడ్డి, నెక్కొండ మాజీ పిఎసిఎస్ చైర్మన్ కొమ్మారెడ్డి రవీందర్ రెడ్డి, తాటిపల్లి శివకుమార్, ఉపసర్పంచ్ వీరభద్రయ్య, సత్యం, భాస్కర్ రెడ్డి, కొణిజేటి బిక్షపతి, యాకయ్య, కారింగుల సురేష్, రవి, బొడ్డుపల్లి రాజు, వేణుగోపాల్, రేగుల అశోక్, నరేందర్, చరణ్, నరేష్ తదితరులు ఉన్నారు.

శివాజీని పరామర్శించిన ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

దామెర, ఏప్రిల్ 1, మనం న్యూస్ : కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వ్యక్తులు చేసిన దాడిలో గాయపడి హైదరాబాద్ కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పరకాల నియోజకవర్గం దామెర మండలం ఊరుగొండ వాస్తవ్యులు, ఆరే సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెట్టుపెల్లి శివాజీ ని పరకాల శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని ఎమ్మెల్యే వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా

అంగన్వాడీ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

టేకుమట్ల ఏప్రిల్ 1 మనం న్యూస్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం సోమనపల్లి అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం పక్వాదలో భాగంగా మిల్లెట్ పై ఐసిడిఎస్ సూపర్వైజర్ సరోజన అవగాహన కల్పించారు. అనంతరం జంటల వంటల పోటీలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మహేష్ ఎంపీపీ ఐలయ్య, వార్డ్ మెంబర్స్, స్కూల్ టీచర్స్, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

రాహుల్‌పై వేటు బీజేపీ పతనానికి నాంది

- దశల వారి ఆందోళన కార్యక్రమాలు చేపడతాం
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ధనియాకుల రామారావు

గార్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్): పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ సభ్యత్వ అనర్హత వేటు బిజెపి ప్రభుత్వ పతనానికి నాందని గార్ల మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు అన్నారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున కర్గే, తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి జిల్లా పిసిసి అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి ల పిలుపు మేరకు పార్లమెంటు సభ్యులు రాహుల్ గాంధీ సభ్యత్వ అనార్హతవేటుపై దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.అందులో భాగంగా శనివారం స్థానిక వర్ధక సంఘం నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధనియాకులరామారావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యక్రమాలపై పోరాడుతామని, 2023 2024 సంవత్సరంలో జరగబోయే ఎన్నికల్లో ప్రజల పక్షాన నిలబడి పార్టీని గెలిపించడానికి సైనికుల్లా శ్రమిస్తామని అన్నారు.అనంతరం రాహుల్ గాంధీపై అనర్హత వేటును ఎత్తివేయాలని కోరుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతగాని నాగేశ్వరరావు, బానోత్ రాహుల్ ,బాలు, బావు సింగ్ ,మోహన్, వస్య ,సక్రు ,వెంకటేశ్వర్లు, చంద్రు,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలతోనే మెరుగైన ఆరోగ్యం

- సర్పంచ్ బన్సిలాల్

గార్ల, ఏప్రిల్ 1 (మనం న్యూస్): చిరుధాన్యాలతోనే మెరుగైన ఆరోగ్యం చేకూరుతుందని గార్ల మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ అన్నారు. స్థానిక రైతువేధికలో ముల్కనూరు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం మానుకోట మహిళా, శిశు మాసోత్సవాలు కార్యక్రమానికి సర్పంచ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా గర్భిణీలకు సీమంతం, చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బన్సిలాల్ మాట్లాడుతూ ఆహారంలో చిరు ధాన్యాలు అయిన కొర్రలు, సజ్జలు, జొన్నలు, సామలు,రాగులు తదితర వాటి వాడకం పెంచాలని, చిరు ధాన్యాల వల్ల ఆరోగ్యం మెరుగుపడుతుందన్నారు. సంపూర్ణ పౌష్టికాహార ఆరోగ్య రక్షణ ఇవ్వగల సామర్థ్యం చిరు ధాన్యాలకు ఉన్నాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు, పిల్లలు చిరు ధాన్యాల భోజనం తీసుకుంటే.. వారిలో పెరుగుదల,ఆరోగ్యం బాగుంటుందన్నారు. దీనితో పాటు పాలు, గుడ్లు, తాజా, ఆకు కూరలు తదితర వాటిని క్రమం తప్పకుండా తీసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి వద్ద కూడా చిరు ధాన్యాలతో వంటలు చేసుకొని తినాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎల్లమ్మ, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు శారద, గోపమ్మ, సంపూర్ణ, అంగనవాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ నూతన పాఠశాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి ఖుర్షీద్

పెద్దవంగర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): నూతనంగా నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మండల ప్రత్యేక అధికారి ఖుర్షీద్ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డితో కలిసి పరిశీలించారు, శనివారం రోజున మండలంలోని చిన్నవంగర దగ్గర నూతనంగా నిర్మించిన బాలికల కస్తూర్బా గాంధీ పాఠశాలను పరిశీలిస్తూ పనులు ఎంతవరకు పూర్తయినయని అడిగి తెలుసుకున్నారు, వచ్చే అకాడమిక్ ఇయర్ కు విద్యార్థులకు అందులోనే విద్యా బోధన జరగాలని, అందుకోసం పెండింగ్ పనులు ఏమున్న త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ఏఈ అశోక్, పాఠశాల ప్రత్యేక అధికారి స్రవంతి ఉన్నారు.

ఎమ్మెల్యే ఆనంద్‌పై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదు

- వికారాబాద్ ఎమ్మెల్యే ప్రజల మనిషి
- వికారాబాద్ నియోజకవర్గ గిఆర్ఎస్ నాయకులు

వికారాబాద్, ఏప్రిల్ 1, మనం న్యూస్: వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని వికారాబాద్ నియోజక వర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వికారాబాద్ ఎమ్మెల్యే ప్రజల మనిషి అని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఎమ్మెల్యే అని అన్నారు.ఎమ్మెల్యే ఆనంద్ గురించి అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు.ఎమ్మెల్యేను తిట్టడం సరికాదని,ఎమ్మెల్యేను తిట్టిన వారు బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసిన వారు కాదని, గతంలో ఎమ్మెల్యే ఎన్నికల్లో సింహం గుర్తుకు పని చేసిన వారే ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నా రని అన్నారు. దళిత బంధు విషయంలో ఎమ్మెల్యే డబ్బులు తీసు కుంటు న్నాడు అనేది పచ్చి అబద్ధమని, ఒకవేళ డబ్బులు తీసుకున్నట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని అన్నారు. వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ కాబట్టి రోగికి ఏ విధంగా ట్రీట్మెంట్ చేయాలో ఆయనకు తెలుసని, వికారాబాద్ నియోజకవర్గానికి ఏ సమస్య ఉన్న రోగి కి ట్రీట్మెంట్ చేసే విధంగా వికారా బాద్ నియోజకవర్గ సమస్యలను పరిష్కరిస్తున్నాడని పేర్కొన్నారు. ఎమ్మెల్యే ఆనంద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. కొందరు పనిగట్టుకుని ఎమ్మెల్యేను అనరాని మాటలు అంటున్నారని వారి పద్ధతి మార్చుకోవాలని పార్టీలో ఉండి అన్ని పదవులను అనుభవిస్తున్న వారు కూడా ఎమ్మెల్యే పై ఆరోపణలు చేయడం సరికాదని అన్నారు. బిఆర్ఎస్ పార్టీలో ఉండి జిల్లా అధ్యక్షునికి సమాచారం లేకుండా సమావేశాలు నిర్వహించడం సరికాదని, ఇష్టం ఉంటే పార్టీలో ఉండాలి కానీ,పార్టీ గురించి కానీ వికారాబాద్ ఎమ్మెల్యే ఆనంద్ గురించి గానీ ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమితి జిల్లా అధ్యక్షుడు రామ్ రెడ్డి, ప్రభాకర్ గుప్తా,జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు నరసింహారెడ్డి, బార్వాద్ సర్పంచ్ వెంకట్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, వికారాబాద్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కమాల్ రెడ్డి, వికారాబాద్ మండలం సర్పంచుల సంఘం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, ధారూర్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, మాజీ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, కరీంపూర్ సర్పంచ్, కోట్పల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్, వికారాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మేక చంద్రశేఖర్ రెడ్డి, మోమిన్ పెట్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వెంకట్, మర్పల్లి మండలం పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, మర్పల్లి మండలం వైస్ ఎంపీపీ మోహన్ రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, లంక లక్ష్మీకాంత్ రెడ్డి, జొన్నల రవి శంకర్, మంచన్పల్లి సురేష్,బిఆర్ఎస్ పార్టీ

నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలపడం అభినందనీయం.

వికారాబాద్ జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ అధ్యక్షులు వికారాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్, శనివారం నాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఆవరణలో మోమిన్ పేట్ మండల పరిధిలోని చీమలదరి గ్రామానికి రాష్ట్ర స్థాయిలో ఉత్తమ జాతీయ అవార్డు రావడానికి అహర్నిశలు కృషి చేసిన సర్పంచ్ నరసింహారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ అభినందన లతో సత్కరించారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించి, తమ తమ గ్రామాలను అగ్రస్థానంలో నిలపాలని, ఉత్తమ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మీ ఊరు –మీ పండుగలు అందరూ కలిసిమెలిసి జరుపుకునే బాధ్యత కూడా మీదే

- సోషల్ మీడియా అనుచిత పోస్టులపై ఉక్కు పాదం
- జిల్లా అడిషనల్ ఎస్పీ పి.వి. మురళీధర్

తాండూరు, ఏప్రిల్ 1, మనం న్యూస్: ఏప్రిల్ నెలలో రాబోయే హనుమాన్ జయంతి, భద్రేశ్వర జాతర అలాగే రంజాన్ పండుగలను ఉద్దేశించి శనివారం తాండూరు పట్టణంలోని తులసి గార్డెన్ లో మీ ఊరు –మీ పండుగలు అందరూ కలిసిమెలిసి జరుపుకునే బాధ్యత కూడా మీదే, ఉత్సవాల సమాయాల్లో విద్వేశాలు, అల్లర్లను రెచ్చగొడితే చర్యలు తప్పవని వికారాబాద్ జిల్లా అడిషనల్ ఎస్పీ పీవీ ,మురళీధర్ అన్నారు. హనుమాన్ జయంతి, భద్రేశ్వర జాతర ఉత్సవాలు. రంజాన్ పండగను పురస్కరించు కుని శనివారం తాండూరు డీఎస్పీ జీ. శేఖర్ గౌడ్ అధ్యక్షతన సబ్ డివిజన్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో శాంతి సమావేశం నిర్వహించారు. పట్టణంలోని సాయిపూర్ తులసీనగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అడిషనల్ ఎస్పీ పీవీ మురళీధర్ హాజరయ్యారు. అడిషనల్ ఎస్పీతో పాటు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజుగౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలులు తదితరులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నేతలు, స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల ద్వారా సలహాలు, సూచనలు స్వీకరించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ పీవీ మురళీధర్ మాట్లాడుతూ పండగ సమయాల్లో ఐక్యమత్యాన్ని చాటితేనే ప్రశాంత సమాజం ఏర్పడుతుందన్నారు. వచ్చే పండుగలను, జాతర ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పండగ సమయాల్లో ఎలాంటి ఆందోళనలు, అల్లర్లు జరగకుండా ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసుకోవాలనే ఆలోచన అభినందనీయమన్నారు. అదేవిధంగా పండగ సమయాల్లో సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులు, చిచ్చుపెట్టే ప్రసంగాలు పెట్టొద్దన్నారు. పోలీసు శాఖ సోషల్ మీడియాపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, శాంతి భద్రత విఘాదాలకు పాల్పడితే చర్యలు తప్పవన్నారు. అంతకుముందు మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్, వైస్ చైర్ పర్సన్ పట్లోళ్ల దీపా నర్సింలులు మాట్లాడుతూ పండగలు, ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించేలా అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో హిందూ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల నర్సింలు, ముస్లిం వెల్ఫేర్ అసోపోయేషన్ ప్రతినిధులు ఖుర్షీద్ హుస్సేన్, కమల్ అతహర్ బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అప్పూ (నయూం), కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ప్రభాకర్ గౌడ్, కౌన్సిలర్ సోమశేఖర్, బీఆర్ఎస్ పట్టణ ఉపాధ్యక్షులు హరిగౌడ్, సీపీఐ

నాయకురాలు విజయలక్ష్మీ పండిత్, బీజేపీ ఇంచార్జ్ రజనీకాంత్, బీఆర్ఎస్ తాండూరు మండల అధ్యక్షులు రాందాస్, ఎంపీటీసీ ఫోరం జిల్లా అధ్యక్షులు సాయిరెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పటేల్ ఉమాశంకర్, పండరి, శంషోద్దీన్, ఎంపీటీసీ రవిశిందే, టీడీపీ నాయకులు ముజీబ్, భద్రేశ్వర దేవాలయ చైర్మన్ బంటారం సుధాకర్, మాజీ కౌన్సిలర్ ఇర్ఫాన్, పట్టణ సీఐ రాజేందర్ రెడ్డి, రూరల్ సీఐ రాంబాబు, ఎస్ఐలు, ముస్లిం మత పెద్దలు, పట్టణ, మండల నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

మండల సాధారణ సర్వసభ సమావేశం

వికారాబాద్/ధారూర్, ఏప్రిల్ 1, మనం న్యూస్: ఈనెల ఆరు నా మండల సాధారణ సర్వసభ సమావేశం ఎంపీపీ జైదుపల్లి విజయలక్ష్మి హనుమంత్ రెడ్డి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో చంద్రశేఖర్ శనివారం నాడు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

వేసవిలో మజ్జిగ, అంబలి, కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం

- మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్

తాండూర్ టౌన్, ఏప్రిల్ 1, (మనం న్యూస్) ప్రతి సంవత్సరం వేసవికాలంలో ప్రజలకు మజ్జిగ, అంబలి, త్రాగునీరు ఉచితంగా అందించడం ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్, వాసవి క్లబ్ తాండూర్ వారి గొప్పతనం అని తాండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్ కొనియాడారు. శనివారం రోజున వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్ తో కలిసి ఈ యొక్క మజ్జిగ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ స్వప్న పరిమల్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం వేసవికాలంలో మండుటెండలను దృష్టిలో ఉంచుకొని బాటసారులకు ఉచితంగా మజ్జిగ, అంబలిని వేసవికాలం పూర్తయ్యే వరకు అందించడం వల్ల ఎండలలో తిరిగి వచ్చే ప్రజలకు వీటిని సేవించడం వల్ల ఎండల నుంచి ఉపశమనం పొందవచ్చు అన్నారు. సమాజంలో ఇంత చక్కని సేవ దృక్పథం కనబరిచిన వారిని ప్రజలు వారి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా వైశ్య ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్ మాట్లాడుతూ.. వైశ్య ఫెడరేషన్, వాసవి క్లబ్ సభ్యుల సహకారంతో నాలుగు సంవత్సరాల నుండి ఈ యొక్క సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నామన్నారు. అలాగే అందరి సహాయ సహకారాలతో మున్ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆయన తెలిపారు. శనివారం కీర్తి శేషులు రొంపల్లి వీరేశం స్మారకార్థం మజ్జిగ అంబలి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఇట్టి సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్న సంఘ సభ్యులకు చైర్పర్సన్ అభినందించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ రాము, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరేందర్, కార్యదర్శి కోట మురళి మరియు ఫెడరేషన్ సభ్యులు, వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

డయల్ 100పై అందరూ అవగాహన కలిగి ఉండాలి

- హెడ్ కానిస్టేబుల్ రెడ్యా నాయక్

వికారాబాద్/ధారూర్ ఏప్రిల్ 1 మనం న్యూస్: ధారూర్ మండల కేంద్రంలోని హెడ్ కానిస్టేబుల్ రెడ్యానాయక్ ఆధ్వర్యంలో ప్రజలకు100 పై అవగాహన నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ ప్రాంతంలో ఆకతాయిలు ఆవాంఛనీయ అసాంఘిక కార్యకలాపాలకు ఎవరై నా పాల్పడిన మీ ప్రాంతంలో గుర్తు తెలియని అనుమానిత వ్యక్తులు సంచ రిస్తున్న100కి ఫోన్ కొట్టాలని 100 సర్వీసు ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటుందని హెడ్ కానిస్టేబుల్ రెడ్యా నాయక్ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ హరీష్,శ్రీశైలం,సుదర్శన్ రెడ్డి, ప్రజలు పాల్గొన్నారు.

ఛలో ఢిల్లీ గోడపత్రిక ఆవిష్కరణ

కోడంగల్, ఏప్రిల్ 1, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలం లో సిఐటియు, సిపిఎం నాయకులు ఛలో ఢిల్లీ గోడ పత్రికలు విడుదల చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను తక్షణం విరమించుకోవాలన్నారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు, రక్షణ నాలుగు లేబర్ కోడ్స్ రద్దు విద్యుత్తు ఉపశమన బిల్లు లు ఉపాధి హామీ పథకం బడ్జెట్ కేటాయింపులు మోడీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల అనుకూల విధానాలు వల్ల కార్మికులు రైతులు వ్యవసాయ కూలీలు వారి ప్రయోజనాలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.దేశ ఆర్థిక సార్వభౌమత్వానికి సవాలు ఎదుర యిందని, నిరంకుశ నియంతృత్వ పాలన కొనసాగుతున్నదని ప్రజాస్వామ్యానికి ముప్పు ఏర్పడిందని కార్మికులు కష్టజీవులు డిమాండ్ల పరిష్కారానికి తలపెట్టిన 2023 ఏప్రిల్ 5వ తేదీ చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

కనీస వేతనం 26 వేల రూపాయలు చేయాలని,పెన్షన్ 10000 అందరికీ ఇవ్వాలని, అగ్నిపత్ స్కీమును రద్దు చేయాలని అందరికీ గృహ వసతి కల్పించాలని, ధనవంతుల పైన పన్నును విధించాలని, పన్నులు పెంచాలని, సంపద పనులు ప్రవేశ పెట్టాలని, అట్టడుగు వర్గాల పై అణచివేతను అరికట్టాలని, సామాజిక న్యాయాన్ని కాపాడా లని, అందరికీ సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యము విద్యను అందించాలని, జాతీయ విద్యా విధానం ఎన్ ఈ పి 2022 ను రద్దు చేయాలని,ఛలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపు నిచ్చామనన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుబు స్స చంద్రయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం వెంకటయ్య, సిఐటియు నాయకులు రమేష్ నాయక్, రమేష్, వెంకటయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

- కంటి వెలుగు కార్యక్రమం దేశానికి ఆదర్శం
- జీవన్గి గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ కోటపు నవనీత సుదర్శన్ రెడ్డి

బషీరాబాద్, ఏప్రిల్ 1, మనం న్యూస్: సర్వజనుల ఆరోగ్యమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు పథకం విజయవంతంగా జనవరి 19 నుంచి జూన్ 15 వందరోజుల కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని.జిల్లా కలెక్టర్లు వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పలు శాఖ అధికారులు కలిసి. శిబిరాలు నిర్వహించడం జరుగుతుంది అదేవిధంగా వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో శుక్రవారం రోజు గ్రామపంచాయతీ కార్యాలయంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ నవనీత సుదర్శన్ రెడ్డి ప్రారంభించడం జరిగింది ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తెచ్చిన ఎన్నో పథకాలు నేడు దేశానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని తెలిపారు కంటి పరీక్షలు చేసి అవసరమైన అద్దాలు ఇవ్వడం జరుగుతుంది కంటి వెలుగు కార్యక్రమం గొప్ప కార్యక్రమం.

పట్టణాలకు వచ్చి కంటి పరీక్షలు నిర్వహించుకునే గ్రామీణ ప్రజలు. పట్టణ ప్రాంతంలో బడుగు బలహీ వర్గాలక ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని అని అన్నారు కంటి చూపు కోసం ఇంతటి భారీ కార్యక్రమాన్ని ఎవరు చేపట్టలేదని ప్రజల కోసం సీఎం కేసీఆర్ ఈ మహత్తర కార్యక్రమం చేపట్టారని తెలిపారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మాణిక్ రెడ్డి విలేజ్ సెక్రటరీ ప్రకాష్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మునీందర్ రెడ్డి రాములు ఉపసర్పంచ్ జగదీష్ నరేందర్ రెడ్డి మల్లప్ప సొకరి నారాయణరెడ్డి నర్సిరెడ్డి బసప్ప ప్రభాకర్. డాక్టర్స్ ఏఎన్ఎం రాజ్యలక్ష్మి అంగన్వాడీ టీచర్స్ ఆశా వర్కర్లు గ్రామస్తులు పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

వికారాబాద్ జిల్లా కవులలో ఒకరిగా చైతన్య కళాశాల అధ్యాపకుడికి గుర్తింపు

తాండూర్ టౌన్, ఏప్రిల్ 1, (మనం న్యూస్): వికారాబాద్ జిల్లా మారుమూల గ్రామమైన బంటారం మండలానికి చెందిన వెంకట్ కు వికారాబాద్ జిల్లాకు చెందిన ప్రముఖ కవులలో ఒకరిగా గుర్తింపు రావడం అభినందనీయమని, తాండూర్ చైతన్య కళాశాల అధ్యాపక బృందం కొనియాడింది. గత నాలుగు సంవత్సరాల నుండి చైతన్య కళాశాలలో కామర్స్ అధ్యాపకుడిగా పనిచేస్తూ మిగతా సమయాల్లో తన ప్రతిభను మొత్తం కవితలు రాయడంలో వెచ్చించి 600కు పైగా కవితలను రాశారు. ఇందులో నుంచి ముఖ్యమైన 100 కవితలను కళాశాల యాజమాన్యం వారు 500 కాఫీలుగా ముద్రించారు. దేశభక్తి, దైవభక్తి మరియు విద్యా వ్యవస్థను చైతన్య పరిచే విధంగా తన యొక్క కవితలను రాయడం జరిగింది. వెంకట్ రాసిన ఈ కవితల ఆధారంగా ఆయన యొక్క కవిత శైలిని గుర్తించి మహాకవి దొర వేది చెన్నై సార్' రస సిద్ధ కవి స్వర బిరుదుతో సన్మానించారు. తమ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకుడికి ప్రముఖ కవులలో ఒకరిగా గుర్తింపు రావడం వల్ల కళాశాల యాజమాన్యం తరపున వెంకట్ సార్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

అదుపు తప్పి గుంతలో పడితే అంతే సంగతి !

- ప్రమాదకరంగా కల్వర్టు రంధ్రం
- జీవన్గి టూ బషీరాబాద్ మధ్యలో
- అదుపు తప్పితే గుంతలో పడితే అంతే సంగతి !

బషీరాబాద్, ఏప్రిల్ 1, మనం న్యూస్: బషీరాబాద్ మండలం లో జీవన్గి గ్రామం నుండి బషీరాబాద్ వెళ్లే మార్గమధ్యంలో ప్రమాదకరంగా కల్వర్టు రంధ్రం అదుపు తప్పితే గుంతలో పడితే అంతే సంగతి ,నిత్యం ఈ ప్రాంతంలో నాపరాతి తీసుకువెళ్లే లారీలు ఆర్టిసి బస్సు తిరుగుతూనే ఉన్నాయి మరియుఎన్నో టూ వీలర్స్ ఫోర్ వీలర్స్ వాహనాలు తిరుగుతా ఉన్నాయి రాత్రిపూట తెలియకుండా వచ్చారంటే రంధ్రంలో పడిపోయి ప్రమాదం జరిగే అవకాశం ఉంది కాబట్టి ప్రమాదం జరగకముందే రోడ్ శాఖకు సంబంధించిన అధికారులు వెంటనే సరి చేయాలని ఆ ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

మేడ్చల్ | రంగారెడ్డి వికారాబాద్

రెండవ రోజు నవాంధ్గి (బషీరాబాద్) రైల్వే స్టేషన్‌లో ఎక్స్ ప్రెస్ రైలు ఆపుట కొరకు నిరసన

- మండల ప్రజా ప్రతినిధులు నిరసన

బషీరాబాద్, ఏప్రిల్ 1, మనం న్యూస్: బషీరాబాద్ లోఎక్స్ ప్రెస్ రైలు నిలుపాలని బషీరాబాద్ మండలం ప్రజా ప్రతినిధి మండల ప్రజలు రెండవ రోజు నిరసన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఇక్కడ రోజు సుమారు వందల సంఖ్యలో ప్రయాణికులు హైదరాబాద్ వికారా బాద్ తాండూర్ శంకర్పల్లి నిత్యం ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు మరియు ఉదయము ఐదు 15 నిమిషాలకు చిత్తాపూర్ నుండి సికింద్రాబాద్ వెళ్లి ప్యాసింజర్ ట్రైన్ మాత్రమే మరియు సాయంత్రం మూడు గంటల 20 నిమిషాలకు చిత్తాపూర్ నుండి కాచిగూడ వరకు రెండు ట్రైన్లు ప్యాసింజర్ మాత్రమే. ఉండడంతో ప్రాంత ప్రజలకు ఇబ్బందిగా ఏర్పడడం జరిగింది అందువల్ల సాయంత్రం పూట హైదరాబాదు నుండి వస్తే రాయలసీమ ట్రైన్ మరియు కాచిగూడ నుండి ప్యాసింజర్ మాత్రమే ఉంది ఉదయం మాత్రం రాయలసీమ, హుబ్లీ ఎక్స్ ప్రెస్ 8 గంటలకు హైదరాబాద్ వెళుతుంది లింకు బెంగళూరు మధ్యాహ్నం 12:30 వెళ్తుంది కానీ ఎక్స్ ప్రెస్ ట్రైన్లో ఆపితే బాగుంటుందని బషీరాబాద్ మండల ప్రజా నిత్యం తిరిగే కూలి పని చేసుకునే వారు విద్యార్థులు ఉద్యోగస్తులు వ్యాపారస్తులు కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో బషీరాబాద్ జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, దామర్ చైడ్ సర్పంచి నర్సిరెడ్డి డాక్టర్ జయరాం భీమప్ప సర్పంచ్ పాష తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన ఎంపీడీఓ

కోడంగల్, ఏప్రిల్ 1, మనం న్యూస్: కోడంగల్ నియోజకవర్గ పరిధిలోని బొంరాస్ పేట్ మండలంలోని మేడిచెట్టు తాండలో నూతన గ్రామ పంచాయతీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇరవై లక్షల రూపాయలు మంజూరు చేయడంతో శనివారం రోజు బొంరాస్ పేట్ మండల ఎంపిడిఓ పాండునాయక్ మేడిచెట్టు తాండకు వెళ్ళి భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జ్యోతిహర్యానాయక్,బిఆర్ ఎస్ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన బీసీ సంఘం నాయకులు

కోడంగల్, ఏప్రిల్ 1, మనం న్యూస్: జాతీయ బీసీ సంఘ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు కొడంగల్ నియోజకవర్గ జాతీయ బీసీ సంఘం అధ్యక్షులు మన్నె బస్వరాజ యాదవ్ ఆధ్వర్యంలో బీసీ సంఘం నాయకులు ఢిల్లీ బయలుదేరి వెళ్లారు.ఈ సందర్భంగా బస్వరాజ యాదవ్,మాజీ సర్పంచ్ చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ చట్టసభల్లో రిజర్వేషన్లు జనగణనలో కులాలవారీగా లెక్కలు తీయాలని, కేంద్ర ప్రభుత్వంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, జనాభా దామాషా ప్రకారం బడ్జెట్లో నిధులు కేటాయించాలని, ప్రమోషన్ లో రిజర్వేషన్లు కల్పించాలని బిపి మండల్ కమిషన్ సిఫార్సు లను పూర్తిగా అమలు చేయాలని తదితర డిమాండ్లతో ఈనెల 3మరియు 4 తేదీలలో ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ధర్నా నిర్వహించడం జరుగుతుందన్నారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి బీసీ సంఘం నాయకులు 5 వేల మంది ప్రతినిధులు ఈ ధర్నా కార్యక్రమానికి హాజరు కావడం జరుగుతుందన్నారు.

పదిలో 'పదిలం'

- తెలుగు భాష ఉపాధ్యాయుడు(ఖాజాగూడ)

కోడంగల్, ఏప్రిల్ 1, మనం న్యూస్: పదవ తరగతి పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులు భయం వీడితే విజయం మీదే అంటున్నారు ప్రభుత్వ ఉపాధ్యాయుడు రామ చంద్రుడు వివరాలు ఆయన మాటల్లో ముఖ్యంగా పబ్లిక్ పరీక్షలు మొదటి సారీ రాస్తున్నందుకు కాస్త ఆందోళనగా ఉంటుంది పైగా మొదటి పరీక్షనే తెలుగు కావడం వల్ల కాస్త భయం భయంగా అనిపించవచ్చు కానీ సరైన సమయ విభజనతో ప్రశ్నలను సరిగ్గా అర్థం చేసుకొని రాయడం ద్వారా మంచి జిపిఎ సాధించగలరు ముందుగా విద్యార్థులు పరీక్ష కేంద్రా నికి గంట ముందుగానే చేరుకోవాలి. పరీక్ష కేంద్రానికి వెళ్ళేకంటే ముందే అల్పాహారం తగినంతగా చేయాలి. ప్రశ్నాపత్రాన్ని మొదట క్షుణ్ణంగా అర్థం చేసుకుంటూ ఓ పది నిమిషాలు చదవండి. ప్రశ్నలు చదవగానే నాకు ఈ ప్రశ్నలకు సమాధానాలు రావాలని గాబరా పడొద్దు నిదానంగా ఆలోచించండి ఒక్కసారి తరగతి గదిలో మీరు విన్నది చదివినది గుర్తు చేసుకుంటే సమాధానం దొరుకుతుంది. మీకు మంచిగా వచ్చినటువంటి సమాధానాన్ని మొదటగా రాయాలి ప్రశ్నా సంఖ్యను కచ్చితంగా వేయాలి ముఖ్యంగా తెలుగు సబ్జెక్టులో 1,3,5,9,11 పాఠ్యాంశాల సారాంశాలు చదవడం వల్ల ఎటువంటి ప్రశ్న వచ్చిన విద్యార్థికి విషయం అవగవత మవుతుంది కాబట్టి జవాబును చక్కగా రాయగలుగుతారు అలాగే కవి పరిచయాలు చుక్క గుర్తు గల పద్యాలు కూడా 1,311 పాఠాల్లోనివి నేర్చుకుంటే సరిపోతుంది ఉపవాచకం లోని ప్రశ్నలకు కాండాల వారిగా అర్థం చేసుకుంటే సరిపోతుంది.

నల్గొండ
సూర్యాపేట-యాదాద్రి

వాసవివనిత క్లబ్ ఆధ్వర్యంలో ప్యాడ్లు,పెన్నులు పంపిణీ

హుజూర్‌నగర్,ఏప్రిల్1,మనంన్యూస్:మండల కేంద్రంలో 10వ తరగతి పరీక్షలకు హాజరవుతున్న 80మంది విద్యార్థులకు శనివారం వాసవివనిత క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్స్, పెన్నులు, స్కేల్లు అందజేవారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్యార్థులు పది పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు తెవాలన్నారు. ఈ కార్యక్రమంలో వాసవివనిత క్లబ్ సభ్యులు వంగవీటి గురుమూర్తి, లోకేశ్వర్‌రావు, సైదారావు, సుభాషిని, లక్ష్మీ, మనుషా,స్రవంతి, వెంకయ్య, సుజాత, రామనరేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అకాలవర్షంతో నష్టపోయిన పంటల వివరాల సేకరణ

మేళ్ళచెర్వు,ఏప్రిల్1,మనంన్యూస్: గత శుక్రవారం అకాల వర్షంతో నష్టపోయిన పంటపొలాలను శనివారం మండల వ్యవసాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ రైతులతో కలిసి పరిశీలించారు. మండల పరిధిలోని రేవూరు గ్రామంలో ప్రాథమిక అంచన మేరకు మొక్కజొన్న 350ఏకరాలు, వరిపంట 89ఏకరాలు, మిర్చి 52ఏకరాలు నష్టపోయినట్లు గుర్తించి ఉన్నతాధికారులకు పంపినట్లు తెలిపారు. ఇంకా పంటనష్టపోయిన రైతుల వివరాలు ఉంటే వ్యవసాయ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వరగరాజు, రైతులు పాల్గొన్నారు.

అంగన్‌వాడి కేంద్రంలో పోషన్‌పక్వాడ

మేళ్ళచెర్వు,ఏప్రిల్1,మనంన్యూస్: అంగన్‌వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిషోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు ఎంపీపీ కొట్టే పద్మసైదేశ్వర్‌రావు అన్నారు. మండల పరిధిలోని రామాపురం గ్రామపంచాయితీ అంగన్‌వాడి కేంద్రంలో శనివారం నిర్వహించిన పౌష్టికాహార పంపిణీ అవగాహణ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి ఆవకాశాన్ని గర్భిణీలు, కిషోరబాలికలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్, అంగన్‌వాడి టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశవర్కర్లు, ఐసీడిఎస్ అధికారులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

కుట్రపూరితంగానే రాహుల్ గాంధీపై అనర్హతవేటు

సూర్యాపేట టౌన్ ఏప్రిల్ 01 మనం న్యూస్: బీజేపి ప్రభుత్వం కుట్రపూరితంగానే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై అనర్హతవేటును ప్రకటించిందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కోతి గోపాల్‌రెడ్డి విమర్శించారు. శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. హాత్ సే హాత్ భారత్ జోడో యాత్రలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకే రాహుల్ గాంధీ నిర్వహించారని, దీంతో ప్రజల ద్వారా వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రధాని మోడీ అనర్హత చర్యలను తీసుకున్నారని, ప్రధాని మోడీ ఆప్త మిత్రుడు ఆధాని అక్రమాలను ప్రశ్నిస్తాడనే అక్కసుతోనే కుట్రలను పన్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంట్ల నాగిరెడ్డి, శరభాచారి, ప్రతాప్, సైదులు, ప్రవీణ్, భాస్కర్, శ్రీను, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలు రాజకీయాలలో రాణించాలి

తిరుమలగిరి ఏప్రిల్ 01 మనం న్యూస్: మహిళలు రాజకీయాలలో రాణించాలని తమిళనాడు మహిళామోర్చా కార్యదర్శి నదియా శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో తుంగతుర్తి నియోజవర్గ మహిళా మోర్చా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సభక హజరై మాట్లాడుతూ... మహిళలందరికి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రధాని మోడీ ప్రవేశపెట్టాడని, సుకన్య సమృద్ధి యోజన, ఉజ్వల గ్యాస్ వంటి పథకాలు మహిళ లలోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపు నిచ్చారు. బిఆర్ఎస్ పార్టీ మహిళలపై నిర్లక్ష్య వైఖరిని ఎండగ ట్టాలని పార్టీ శ్రేణులకు హితబోద చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళ మోర్చా ఇంచార్జ్ ప్రణతి, కార్యదర్శులు ప్రమీల, వరలక్ష్మీ, పూలమ్మ, కడియం రామచంద్రయ్య, శోభరాణి, పద్మరెడ్డి, జ్యోతి, మంజులరెడ్డి, మమత, ధనలక్ష్మీ, స్రవంతి, లావణ్య మాధవి, తదితరులు పాల్గొనారు.

ఆర్థిక సహాయం అందజేత

నడిగుడెం ఏప్రిల్ 01 మనం న్యూస్: మండల కేంద్రానికి చెందిన గ్రామ పంచాయితీ స్వీపర్ లంజపెల్లి లింగయ్య దశదిన కర్మ కార్యక్రమంలో కొదాడ బిఆర్ఎస్ నాయకులు హన్మంతురెడ్డి శశిందర్‌రెడ్డి పాల్గొని మృతుడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుకూరు జడ్పిటిసి బొలిశెట్టి శిరిషా, బిఆర్ఎస్ నాయకులు కాసాని వెంకన్న, దున్న ప్రవీణ్, విజయ రామారావు, రఫీ, అర్జున్, సోమయ్య, బుచ్చయ్య, బాను చందర్, విజయ్, వంశీ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు చిన్నపిల్లలకు ఎంతో ఆరోగ్యకరం

మర్రిగూడ ఏప్రిల్ 01(మనం న్యూస్): శనివారం మండలంలోని లెంకలపల్లి, రాంరెడ్డిపల్లి గ్రామాలలో అంగన్వాడి కేంద్రంలోని ఐసిడిఎస్ అధ్వర్యం లో వేరువేరుగా చిరుధాన్యాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాంరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మునుగాల సుధాకర్ రావు హాజరై మాట్లాడుతూ చిరుధాన్యాలు చిన్నపిల్లలకు తినిపించడం వల్ల ఎంతో పోషక పదార్థాలు కలిగి ఉంటారని, రాబోయే కాలంలో మానసికంగా ఉండకుండా దృఢంగా ఉంటారని అనారోగ్యానికి గురికారని, రోగ నిరోధక శక్తిని తట్టుకొని నిలబడతారని అనారోగ్యానికి గురి కారని అన్నారు. కావున తల్లిదండ్రులు ఇట్టి విషయాన్ని గమనించి పుష్కలంగా పోషకాలు లభించే చిరుధాన్యాలను చిన్నపిల్లలకు తినిపించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో ఇరు గ్రామాల ఉప సర్పంచ్లు మహేందర్, అలివేలు, ఐసిడిఎస్ సూపర్ వైజర్ పద్మ, యశోద, పంచాయితీ కార్యదర్శి మాలతి, పిల్లల తల్లిదండ్రులు ఏఎన్ఎమ్ లు, వార్డు సభ్యులు, అంగన్ వాడి టీచర్స్, ఆశ కార్యకర్తలు, విబికె లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అంగన్వాడీలకు బీరువాలు అందుచేత

మునుగోడు ఏప్రిల్ 01(మనం న్యూస్): మునుగోడు గ్రామపంచాయతీలోని ఒకటి,రెండు అంగన్వాడి కేంద్రాలకు తమ సొంత ఖర్చులతో ఎంపీటీసీ ఒకటి బొడ్డు శ్రావణినాగరాజ్ గౌడ్,గ్రామ పంచాయతీ కో ఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహగౌడ్ రమాదేవి దంపతులు ఒకటి రెండు అంగన్వాడి కేంద్రాలకు బీరువాలు అలాగే ఎల్ఈడి వీధి దీపాలు కొనుగోలు చేసిన శనివారం అంగన్వాడి టీచర్లకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపిటిసి 01 పరిధిలో ఇంకేమైనా సమస్యలు ఉన్నట్లయితే తమ దృష్టికి తీసుకెళ్తే స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఆయన సహకారంతో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ రంగమ్మ అంగన్వాడి టీచర్లు గాలి దనమ్మ,పద్మ,లక్ష్మి,యాట రామస్వామి,పందుల నర్సింహ,బొడ్డు మణిదీప్,చింతపల్లి లక్ష్మీపతి,మహేశ్వరం రాములు,కురిమిళ్ల రజనీ కుమార్ తదితరులు ఉన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- మండల విద్యాధికారి సైదానాయక్

హుజూర్‌నగర్,ఏప్రిల్1,మనంన్యూస్: ఈనెల 3నుండి జరగనున్న 10వ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి భూక్య సైదానాయక్ అన్నారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్సీ పరీక్ష కేంద్రాలను శనివారం తహశీల్దార్ వజ్రాల జయశ్రీ, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డిలతో కలిసి ఎంఈవో సైదానాయక్ పరిశీలించారు. పరీక్షల కొరకు కేటాయించిన కేంద్రాల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు ఉంచాలని సంబంధిత సీఎస్‌లకు తెలిపారు. పరీక్షల నిర్వహణ తదితర అంశాలపై వారికి అవగాహణ కల్పించారు. ఈ కార్యక్రమంలో పరీక్షకేంద్రాల సూపరెండెంట్లు అనీల్‌కుమార్, మల్లెల ఉదయశ్రీ, శ్రీనివాస్‌రావు, రాములు, ఇతర అధికారులు, సీఆర్పి సైదులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

తిరుమలగిరి ఏప్రిల్ 01 మనం న్యూస్: ఈ నెల 3 తారీకు నుండి 13 వరకు జరిగే పదవ తరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి శాంతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పరీక్ష కేంద్రాలను పరిశీలించారు. మొత్తం 630 మంది విద్యార్థులు ఈ పరీక్షకు హజరు కానున్నట్లు తెలిపారు. జిల్లా పరిషత్ పాఠశాలలో 160 వసిస్టలో 160, ఫాతిమా 170, కృష్ణవేణిలో 150 మంది విద్యార్థిని విద్యార్థులు హజరు కానున్నట్లు తెలిపారు. ఉదయం 9:30 నుండి మద్యాహ్నం 2:30 వరకు పరీక్ష ఉంటుందని, విద్యార్థులు తప్పకుండా 8:30 నిమిషాలకే పరీక్ష కేంద్రాలలో ఉండాలని సూచించారు. నడిగుడెం మండల పరిధిలోని పదవ తరగతి పరీక్ష కేంద్రాలను శనివారం స్థానిక ఎమ్మార్వో టి నాగేశ్వర్రావు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... విద్యార్థులు ప్రశాంతమైన వాతవరణంలో పరీక్షలను రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ ఎర్రయ్య, ఎస్సై ఏడుకొండలు, ఎంపిఓ లింగరెడ్డి, ఉపాధ్యాయులు శోభన్‌బాబు, మీరాజుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

తుంగతుర్తి ఏప్రిల్ 01 మనం న్యూస్: ప్రధాని మోడీ ప్రభుత్వం కార్మిక కర్షక, ప్రజా వ్యతిరేక వి. దానాలను వ్యతిరేకిస్తు ఈ నెల ఐదున జరిగే చలో ఢిల్లీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపెల్లి సైదులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... సిఐటియు, వ్యవసాయ కార్మిక, రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాతర శనివారం తుంగతుర్తి మండలానికి చేరుకుందని, కార్పోరేట్, మతోన్మాద విధానాలను అవలంబిస్తున్న బీజేపి ప్రభుత్వాన్ని దేశం నుండి ప్రారద్రోలాలని, విద్యుత్ సవరణ, ఉపాధిహామీ పనుల నిధులు, ధరల నియంత్రణ తదితర సమస్యలపై ధర్నా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు రాంబాబు, చెరుకు ఏక ల్ష్మీ, శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, సుదర్శన్, అంతయ్య, విష్ణు మూర్తి, ఎల్లయ్య, ముత్తయ్య, దేవరాజ్, తదితరులు పాల్గొన్నారు

పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం

నాగార్జునసాగర్, ఏప్రిల్ 1(మనం న్యూస్): నాగార్జునసాగర్ హిల్ కాలనీ ప్రభుత్వ హైస్కూల్ నందు 150 మంది విద్యార్థులు సెయింట్ జోసెఫ్ హై స్కూల్ నందు 190 మంది విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షకు హాజరవుతున్నారు. పదవ తరగతి పరీక్షలు మూడవ తేదీ నుండి నిర్వహించడం జరుగుతుంది. పదవ తరగతి పరీక్షలను నిర్వహించే సమయంలో ఎటువంటి ఇబ్బందులకు గురికాకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు ప్రభుత్వ హైస్కూల్ హెడ్మాస్టర్ ప్రకాష్ తెలిపారు

లక్ష్మీనారాయణ స్వామి ఆలయానికి రూ.లక్ష విరాళం

బీబీనగర్, ఏప్రిల్1, (మనం న్యూస్): మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయ పునర్నిర్మాణంలో బాగంగా బీబీనగర్ కు చెందిన ఎంపీటీసీ గోలి నరేందర్ రెడ్డి, సునీత దంపతుల ఆధ్వర్యంలో రూ. లక్ష విరాళాన్ని శనివారం ఆలయ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాసులు కు అందజేశారు. అనంతరం కూతుళ్లు హక్షిత, హర్షినితో కలిసి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఆలయ నిర్వాహకుల ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ వెల్లంకి హర్షవర్ధన్ రెడ్డి , చెరుకు అచ్చయ్య గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి, గొటి అండాలు ధర్మకర్తలు గ్రామ పెద్దలు, వివిధ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు బాహుమతులు ప్రదానం

కోదాడ, ఏప్రిల్ 01 మనం న్యూస్: మండల పరిదిలోని కూచిపూడి గ్రామంలో శ్రీరామ నవమి సందర్భంగా నిర్వహించిన గ్రామీణ స్థాయి షటిల్ క్రీడలో గెలుపొందిన క్రీడాకారులకు ఎంపీపీ చింతా కవిత రాదారెడ్డి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాలని శారీరక మానసిక ప్రశాంతతకు క్రీడలు దోహద పడతాయని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడా కారులను ప్రోత్సహిస్తుందని యువత సద్వినియోగం చేసుకుని నిర్దేశిత లక్ష్య సాధనకు కృషి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా గెలుపొందిన క్రీడాకారులకు ప్రథమ బహుమతి యర్రబోలు మోహన్ సాయి - షేక్ మస్తాన్ లకు 3016/-లు,ద్వితీయ బహుమతి చిన్నపంగు వినయ్ - దొడ్ల నాగేంద్ర బాబు లకు 2016/-లు,తృతీయ బహుమతి మెట్టు సాయి- చాప విజయ్ లకు 1016/-లు ప్రైజ్ మనీ అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శెట్టి సురేష్ నాయుడు,క్రీడల నిర్వాహకులు పసుపులేటి రామాంజి, ముత్యం సతీష్,శెట్టి వెంకట్,ఆకుల శ్రీను,శ్రీకాంత్,నరేష్,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహారంతోనే ఆరోగ్యం పదిలం

బీబీనగర్, ఏప్రిల్1,(మనం న్యూస్): తల్లీ బిడ్డల ఆరోగ్యంతో పాటు చిన్నారులు, బాలింతలు, గర్భిణులకు పౌష్టికాహారం అందించేందుకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తున్నదని ఎంపీపీ యర్కల సుధాకర్ గౌడ్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లతో పోషణ పక్షం వారోత్సవాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పోషణ లోపంతో సతమతమవుతున్న చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని, అంగన్వాడీ కేంద్రాల పరిధిలోని చిన్నారులు పోషకాహార లోపంతో బాధపడకూడదనే ఉద్దేశంతోనే ఐసీడీఎస్ ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ గోలి ప్రణీతాపింగల్ రెడ్డి, ఎంపీడీఓ శ్రీవాణి, స్థానిక సర్పంచ్ మల్లగారి బాగ్యలక్ష్మిశ్రీనివాస్, ఐసీడీఎస్ సూపర్ వైజర్, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన ఏడిఏ వీరప్ప

మర్రిగూడ ఏప్రిల్01 (మనం న్యూస్):మండలంలోని అజ్జిలాపురం గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం కురిసిన వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంటపొలాలను, తోటలను శనివారం మండల సూపర్ వైజర్ అధికారి దేవరకొండ ఏడిఏ వీరప్ప మండల వ్యవసాయ ఆధికారి స్పందనతో కలసి పంటలను పరిశీలించి నష్టపోయిన పంటలను, రైతుల వివరాలని సేకరించి నమోదు చేసుకున్నారు. వీరి వెంట మర్రిగూడ రైతుబంధు మండల కోఆర్డినేటర్ బచ్చు రామకృష్ణ, మండల రైతుబంధు మెంబర్ రొక్కం మహిపాల్ రెడ్డి, రైతులు దండేకర్ అంజయ్య, మేఘవత్ లాలు, మేఘవత్ చందు నాయక్, ఎరగండ్లపల్లి వ్యవసాయ విస్తరణ అధికారి పావని, వింజమూరు వ్యవసాయ విస్తరణ అధికారి మధు, ఉన్నారు.

పేద ప్రజలకు అండగా ముఖ్యమంత్రి సహాయనిది

మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి

బీబీనగర్, ఏప్రిల్1, (మనం న్యూస్): ముఖ్యమంత్రి సహాయనిది పేద ప్రజలకు అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన కురిమిండ్ల పోచమ్మకు సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ. 45వేల చెక్కును శనివారం వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ తో కలిసి బాధితురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల మాజీ ప్రధాన కార్యదర్శి పంజాల సతీష్, మాజీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ములగారం పాండు, మాజీ వార్డు సభ్యులు కడెం జంగయ్య, గ్రామశాఖ ఉపాధ్యక్షులు గాండ్ల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్ గాంధీపై అనర్హత వేటును ఎత్తివేయాలి

ఇల్లంతకుంట, ఏప్రిల్ 1, (మనం న్యూస్): ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం వేసిన అనర్హత వేటును తక్షణమే ఎత్తివేయాలని రాజన్న సిరిసిల్ల జిల్ల కాంగ్రెస్ కమిటి బిసి సెల్ అధ్యక్షులు కూస రవీందర్ డిమాండ్ చేశారు. శనివారం ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం చేస్తున్న ఆరాచాకలను ప్రజలు గమనించాలని, కార్పొరేట్ సంస్థలకు మద్ధతునిస్తూ దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న బిజెపికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేసి అణిచివేయాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. ఎన్ని అవాంతరాలు కల్పించినా అన్యాయాలను, అక్రమాలను కాంగ్రెస్ పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త ఎదిరించి తీరుతారని, దేశాన్ని రక్షించేందుకు ప్రతి ఒక్కరు ముందుకు సాగుతారని తెలిపారు. అనంతరం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్ ఆధ్వర్యంలో కూస రవిందర్‌ను ఘనగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు పసుల వెంకటి, బాలపోచయ్య, పట్టణ అధ్యక్షుడు మామిడి నరేష్, బిసి సెల్ అధ్యక్షుడు ప్రసాద్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జమాల్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మచ్చ రాజేశం, జిల్లా కన్వీనర్ జుట్టు నగేష్, కాంగ్రెస్ నాయకులు రమణారెడ్డి, సురేందర్ రెడ్డి, రాజు, బడుగు లింగం, న్యాత బాబు, ఆవుల శ్రీను, తిరుపతి, ఆదిరెడ్డి, మల్లేశం, సుధాకర్, నరేందర్ రెడ్డి, ముజాఫార్, మచ్చ శ్రీను, మల్లయ్య, సిరికొండ నాగరాజు, చంద్రమౌళి, శ్రీనివాస్ రెడ్డి , లక్ష్మా రెడ్డి, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోనరావుపేటలో.....

ఎఐసిసి అగ్ర నేత రాహుల్ గాంధీపై బిజెపి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ ఎంపిగా అనర్హత వేటు వేయడం హేయమైన చర్య అని రాజన్న సిరిసిల్ల జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కాముని వనిత మండిపడ్డారు. శనివారం కోనరావుపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రతో కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుండి వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేకనే మోడీ సర్కార్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. జోడయాత్రతో భారతీయ జనతా పార్టీకి వెన్నులో వణుకు పడుతుందని పేర్కొన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే గొంతుకలను బిజెపి ప్రభుత్వం నొక్కి వేస్తూ ఆదాని ఆస్తుల పెంపుకు కంకణం కట్టుకుందని ఆరోపించారు. తమ ఉనికిని ఎక్కడ కోల్పోతామోనన్న అయోమయంలో అడ్డదారులు తొక్కుతోందని ఎద్దేవా చేశారు. రాహుల్ గాంధీపై జరిగిన చర్యను ప్రజలకు వివరిస్తూ ప్రజాస్వామ్య బద్ధంగానే కాంగ్రెస్ కార్యకర్తలంతా కలిసికట్టుగా పోరాడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముదుపు శ్రీదేవి, మండల అధ్యక్షులు షేక్ ఫిరోజ్ పాషా, మండల మహిళా అధ్యక్షురాలు డప్పుల అంజవ్వ, జిల్లా ఉపాధ్యక్షులు చేపూరి గంగాధర్, లక్ష్మారెడ్డి, గొట్టే రుక్మిణి, గ్రామ అధ్యక్షులు మాందాల లింబయ్య, నాయకులు బందెల సదానందం, మంగళపేల్లి శంకర్, నిత్యానందం, బర్రె రవి, పోచయ్య, పాకాల వినయ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నంలో....

ఎఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు పరుస్తూ బిజెపి ప్రభుత్వం తీసుకున్న కుట్రపూరిత నిర్ణయాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని కాంగ్రెస్ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం శంకరపట్నం మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన

సమావేశానికి ఆంజనేయులు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ చీకటి కోణాలపై పార్లమెంటు సాక్షిగా నిలదీసిన రాహుల్ గాంధీ పట్ల కక్షపూరితంగా వ్యహరించి అనర్హత వేటు వేశారన్నారు. ఆర్థిక నేరస్తులను కుబేరులుగా చేసిన ఘనత మోడీదేనని, ఆ చీకటి కుంభకోణాలను బయట పెడతాడన్న భయంతోనే రాహుల్ గాంధి పట్ల కుట్రపూరితంగా వ్యవహరించారని ఆరోపించారు. తక్షణమే అనర్హత వేటు అంశాన్ని విరమించుకోకపోతే, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎఐసిసి సభ్యుడు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి ఉప్పుగళ్ల మల్లారెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇసాముద్దీన్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొజ్జ చంద్రమౌళి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి జాంగిర్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి నాంపల్లి తిరుపతి, టౌన్ యూత్ అధ్యక్షుడు పూరెల్ల ప్రశాంత్, గ్రామ శాఖ అధ్యక్షుడు మొలంగూరి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

58,59క్రింద భూక్రమబద్ధీకరణకు 30వరకు దరఖాస్తులను సమర్పించాలి

● జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి, ఏప్రిల్ 1, (మనం ప్రతినిధి): జీఓ నెం.58,59ద్వారా అభ్యంతరం లేని అక్రమిత ప్రభుత్వ స్థలాల క్రమబద్ధీకరణకు నేటి నుండి ఈనెల 30వ తేదివరకు మీసేవా ద్వారా దరఖాస్తులను సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 58,59 ప్రకారం అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు 2014జూన్02కు కటాఫ్ తేది ఉండగా, దానిని 2020జూన్02 వరకు పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తేదీన ఉత్వర్వుల సంఖ్య 29ను జారీ చేసి, నూతనంగా భూక్రమబద్ధికరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్-01వ తేది నుండి ఏప్రిల్ 30వ తేది వరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

సింగరేణి భూముల క్రమబద్ధీకరణకు జూన్ 30వరకు దరఖాస్తులను సమర్పించాలి

● జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ

పెద్దపల్లి,ఏప్రిల్01(మనంప్రతినిధి)జీఓ నెం.76ద్వారా అక్రమిత సింగరేణి భూముల క్రమబద్ధీకరణకు ఏప్రిల్-01వ తేది నుంచి జూన్ 30వరకు దరఖాస్తులను సిజీజీపోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో సమర్పించాలని జిల్లా కలెక్టర్ సంగీత సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య 76ప్రకారం పెద్దపల్ల జిల్లాలోని అక్రమిత సింగరేణి రెసిడెన్షియల్, కమర్షియల్ భూముల క్రమబద్ధీకరణకు 2014 జూన్02కటాఫ్ తేది ఉండగా, దానిని 2020 జూన్02క పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత నెల 17వ తేదీన ఉత్తర్వుల సంఖ్య 28ను జారీచేసి, నూతనంగా భూక్రమబద్ధీకరణకు దరఖాస్తులు చేసుకునేందుకు ఏప్రిల్ 01నుంచి జూన్ 30వరకు అవకాశం కల్పించిందని, సీజీజీ పోర్టల్ ద్వారా జూన్ 30తేది లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆప్రకటనలో పేర్కొన్నారు.

8వ తేదీన సుద్దాలలో కాన్షీరామ్ విగ్రహావిష్కరణ

● హాజరుకానున్న ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్

రాజన్న సిరిసిల్ల, ఎప్రిల్ 1, (మనం న్యూస్): కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఈ నెల 8 వతేదీన నిర్వహించనున్న బిఎస్పీ వ్యవస్థాపక అధ్యక్షులు కాన్షీరాం విగ్రహావిష్కరణ కార్యక్రమానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అంకని భాను, జిల్లా అధ్యక్షులు వర్ధవెళ్ళి స్వామీగౌడ్‌లు తెలిపారు. ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా కాన్షీరామ్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ కాన్షీరాం రాజకీయ చతురతవలనే దేశవ్యాప్తంగా బిసి వర్గాలు నేడు స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ సౌకర్యం, రాజకీయ ఫలాల్ని పొందుతున్నారన్నారు. భవిష్యత్తులో పార్లమెంటు సభ్యులుగా, శాసన సభ్యులుగా వాటాను పొందేందుకు బహుజన వర్గాల జాగృతం కావాలని పిలుపునిచ్చారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పర్యటనకు జిల్లా పార్టీ శ్రేణులు సంసిద్ధం కావాలని అన్నారు. ప్రజా సంఘాలు, బహుజన వర్గాలు ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగ్లోతు చంద్రూనాయక్, జిల్లా కార్యదర్శులు లింగంపల్లి మధూకర్, బొడ్డు మహేందర్, సాంస్కృతిక సంస్థ రాష్ట్ర అధ్యక్షులు గజ్జెల అశోక్, వేములవాడ నియోజకవర్గం అధ్యక్షుడు బానోత్ నంద్యానాయక్, మాజీ ఎంపిటిసి, సిరిసిల్ల అసెంబ్లీ ఉపాధ్యక్షుడు తాటిపెల్లి అంజయ్య, వేములవాడ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి దొబ్బల నరేష్, జోగెళ్ళి శ్రీనివాస్, పొందుర్తి దర్మెంధర్, బొడ్డు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపోటములను క్రీడకారులు సమానంగా స్వీకరించాలి

చిగురుమామిడి, ఏప్రిల్ 1, (మనం న్యూస్): గెలుపోటములను క్రీడాకారులు సమానంగా స్వీకరించాలని సర్పంచ్ అందె స్వరూప సూచించారు. మండలంలోని ఇందుర్తి-ఓగులాపూర్ గ్రామాల మధ్యలో డివిజన్ స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను శనివారం సర్పంచ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందని తెలిపారు. క్రీడల పట్ల యువత మక్కువ పెంచుకోవాలన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం రెండు, సాయంత్రం రెండు మ్యాచులు జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్‌లు కోమటిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తోట సతీష్, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ గాదె రఘునాథరెడ్డి, అనిల్, టోర్నమెంట్ నిర్వాహకులు పవన్, ప్రదీప్,హారీష్, లడ్డు, టింకు, వివిధ గ్రామాల ప్లేయర్స్ తదితరులు ఉన్నారు.

బీజేపీకి జోడో యాత్ర భయం పట్టుకుంది

● తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ ఇంచార్జి వేంకటేష్‌గౌడ్

సిరిసిల్ల టౌన్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): భారతీయ జనతా పార్టీకి రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడో యాత్ర భయం పట్టుకుందని, ఆ కార్యక్రమం సందర్భంగా ప్రజల నుంచి వచ్చిన విశేష మద్ధతుకు జంకుతున్న బిజెపి నాయకులు కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతున్నారని తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రంగు వేంకటేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ ఆదానీ, మోడీలకు మధ్య నెలకొన్న ఆర్థిక సంబంధాల గురించి ప్రశ్నించినందుకే రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేశారని ఆరోపించారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని గాలికొదిలేసి, కార్పొరేట్ సంస్థలకు కొమ్ముకాస్తున్న బిజెపి ప్రభుత్వ తీరును వ్యతిరేకించినందుకే రాహుల్ పై కక్ష సాధింపు ధోరణిని అవలంభిస్తున్నారన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేయడం, ఆంక్షలు విధించడం బిజెపి ప్రభుత్వానికి పరిపాటిగా మారిందన్నారు. దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి వస్తోన్న మద్ధతుకు భయపడుతున్న కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరిత రాజకీయాలకు

పాల్పడుతుందని వేంకటేష్‌గౌడ్ ఆరోపించారు. బిజెపి నాయకులు అనుసరిస్తున్న విధానాలను ప్రజలు గమనిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వారే తగిన రీతిలో బుద్ధి చెబుతారన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి లింగాల భూపతి, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జి గడ్డం మధుకర్, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చుక్క శేఖర్, కాంగ్రెస్ నాయకులు గుగ్లిళ్ల శ్రీకాంత్ గౌడ్, కటకం రాజశేఖర్, సుద్దాల శ్రీనివాస్ గౌడ్, రవీందర్ గౌడ్, గుగ్లిళ్ల భరత్ గౌడ్, నేరెళ్ల నర్సింగమ్ గౌడ్, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఏడుముల భూపల్ రెడ్డి, అరపల్లి బాలు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

కోనరావుపేట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఈ నెల 8వ తేదీన రాజన్న సిరిసిల్ల జిల్లా సుద్దాలలో జరుగనున్న కాన్షిరామ్ విగ్రహావిష్కరణ వాల్ పోస్టర్ ను దళిత సంఘం నాయకులు మల్యాల మనోజ్ శనివారం నిమ్మపల్లి గ్రామంలోని అంబేద్కర్ కూడలివద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన్ సమాజ్ పార్టీ వ్యవ స్థాపకులు కాన్షీరామ్ విగ్రహావిష్కరణ సభను ప్రజలందరూ విజయ వంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘం నాయకు లు మాట్ల ఆనందం, దొబ్బల భూమేష్, మల్యాల ప్రసాద్, నిరీక్షన్, లక్ష్మీరాజం, దినకర్, విజయ్, బండ దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తపల్లిలో కొనసాగుతున్న ఉచిత వైద్య పరీక్షలు

కొత్తపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా కొత్తపల్లి పట్టణంలో తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు, సియస్సి హెల్త్ కేర్‌ల సంయుక్త ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరం గత మూడు రోజులుగా విజయవంతంగా కొనసాగుతోంది. మునిసిపల్ చైర్మన్ రుద్ర రాజు పర్యవేక్షణలో, ఐదవ వార్డ్ కౌన్సిలర్ వేణుగోపాల్, కొత్తపల్లి గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు కత్తెరపాక ఎల్లయ్య , చేవెళ్ల కనకయ్య, గొల్లె ఆంజనేయులు, సంఘ కార్యమండలి సభ్యుల సహకారంతో 102 మంది సభ్యులకు ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించారు. ఇందులో భాగంగా షుగర్, బిపి, లివర్, కిడ్నీ, విటమిన్ డి, కొలెస్ట్రాల్ మొదలగు పరీక్షలతో పాటు ఇతర రకాల రక్త పరీక్షలు, మూత్ర పరీక్ష, గుండెకి సంబంధించిన పరీక్షలు, కంటి, చెవి,గొంతు పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన పరీక్షల్లో లేబర్ కార్డు కలిగిన దాదాపు 50 మంది కార్మికులు ఉచిత పరీక్షలు చేయించుకున్నట్లు మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు తెలిపారు. ఈ కార్యక్రమం లో కరీంనగర్ డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్ ఎం.బాబు, క్యాంప్ కో-ఆర్డినేటర్‌లు మహేందర్, రవితేజ, మున్సిపల్ కమిషనర్ వేణుమాధవ్, కౌన్సిలర్లు జేరిపోతుల మొండయ్య పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం అందించిన ప్రభు

ఇల్లందకుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఇల్లందకుంట మండలం పాతర్లపల్లి గ్రామానికి చెందిన రాం శృతి పది రోజుల క్రితం జమ్మికుంట పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో ప్రసవించి ఇద్దరు కుమార్తెలకు జన్మనిచ్చి వారం రోజుల అనంతరం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ శనివారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం జమ్మికుంట పట్టణానికి చెందిన గన్నీస్ వ్యాపారి మద్ది రవి సహకారంతో 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం హుజురాబాద్ నియోజకవర్గం నాయకులు అంబాల రాజు, మేకల రవి, ఇనుగల సతీష్, రాం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ పరీక్షలు

● ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి, ఏప్రిల్ 1, (మనం ప్రతినిధి): జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని, పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్, జిల్లా వైద్యారోగ్య, విద్య, పోస్టల్ ,పంచాయతీ విద్యుత్‌శాఖ అధికారులకు, మున్సిపల్ కమీషనర్లు, ఇతర శాఖల అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ జనరల్ బ్రిడ్జి కోర్సు మాథ్స్ పేపర్-2, వొకేషనల్ బ్రిడ్జి కోర్సు ఫిజికల్ సైన్స్ పేపర్-2 పరీక్ష జరుగగా (594) మంది పరీక్షకు హాజరు కాగా, (38మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఈపరీక్షతో ఇంటర్ పరీక్షలు జిల్లాలో ప్రశాంతంగా ముగిసాయని తెలిపారు. 2023మార్చి 15వ తేది నుంచి ఏప్రిల్ 01వ తేది వరకు జిల్లాలో ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని పేర్కొన్నారు. జిల్లాలో 10పరీక్ష కేంద్రాల్లో బ్రిడ్జి కోర్సు సంబంధించి జనరల్, వొకేషనల్ కలిపి (632)మంది పరీక్ష రాయాల్సి ఉండగా, జనరల్ అభ్యర్థులు ఒకరు పరీక్ష రాయాల్సి ఉండగా, గైర్హాజరు అయ్యారని, అలాగే వొకేషనల్ (631) మందికి గాను (594)మంది హాజరు కాగా (37) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని తెలిపారు. మొత్తంగా జిల్లాలో శనివారం 93.99శాతం హాజరయ్యారని, మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని, ప్రశాంతగా పరీక్ష జరిగిందని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఆప్రకటనలో తెలిపారు.

భారీగా పెరిగిన పోస్ట్ ఆఫీస్ వడ్డీరేట్లు

● మహిళలకు కొత్తగా అతి ఎక్కువ వడ్డీతో-

● ''మహిళా సమ్మాన్‌సేవింగ్స్ సర్టిఫికెట్ ''పథకం ప్రారంభం

పెద్దపల్లి, ఏప్రిల్ 1, (మనం ప్రతినిధి): ఆర్థిక రంగంలో వడ్డీ రేట్ల పెరుగుదల పరిణామాలు చిన్న పొదుపుదార్లకు మేలు చేకూర్చుతున్నాయి. 2023ఏప్రిల్ త్రైమాసికానికి సంబంధించి పలు పోస్టల్ పథకాలపై వడ్డీ రేట్లను 0.1శాతం నుండి 0.07శాతం వరకు పెంచుతూ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దీని ద్వారా పోస్ట్ ఆఫీస్ వడ్డీరేట్లు బారీగా పెరిగాయని పెద్దపల్లి పోస్టల్ సూపరింటెండెంట్ పసునూరి ప్రభాకర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సేవింగ్స్ ఖాతాలపై అన్ని బ్యాంకుల కంటే అతి ఎక్కువగా 4శాతం వడ్డీలను అందిస్తున్నామని తెలిపారు. ఈసదావకాశాన్ని ప్రజలందరూ ఉపయోగించుకోవాలని ప్రత్యేక డ్రైవ్‌ల ద్వారా కొత్త ఖాతాల ప్రారంభం మరియు పాత సేవింగ్స్ ఖాతాల పునరుద్ధరణకు ఈనెల 1వ తేది నుండి 30వ తేదివరకు అవకాశం కల్పిస్తున్నామని తెలిపారు. మరిన్ని వివరాల కోరకు పోస్టు ఆఫీసును సంప్రదించాలని ఆప్రకటనలో తెలిపారు.

పదో తరగతి పరీక్షలను పకడ్బందీగానిర్వహించాలి

చిగురుమామిడి, ఏప్రిల్ 1, (మనం న్యూస్): ఏప్రిల్ 3 నుంచి జరగనున్న పదో తరగతి పరీక్షలను అధికారులు పకడ్బందీగానిర్వహించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చట్ల సమ్మయ్య శనిఆరం ఒక ప్రకటనలో కోరారు. అన్ని పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు కల్పించాలని, నిరంతర విద్యుత్తు సరఫరా, సీసీ కెమెరాల ఏర్పాటు, మెడికల్ శిబిరాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రానికి చేరుకునేలా రవాణా సౌకర్యం కల్పించాలన్నారు.

కరీంనగర్ — పెద్దపల్లి

దివ్యాంగుల మధ్యలో జన్మదిన వేడుకలు జరుపుకున్న టి.రితిక్‌రావు

సుల్తానాబాద్, ఏప్రిల్ 1, మనం న్యూస్ : ఆడంబరాలకు పోకుండా దివ్యంగుల మధ్యలో జన్మదినోత్సవాన్ని ఆనందోత్సహాల మధ్య సుల్తానాబాద్ ప్రముఖ పత్రిక (ప్రజావాణి) విలేఖరి రితిక్‌రావు జరుపుకుని పలువురికి ఆదర్శంగా నిలిచారు. సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో పట్టణానికి చెందిన దంపతులు సరళ(మనం) సంజయ్ (జనంసాక్షి)ల కుమారుడు రిపోర్టర్ పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో ఉన్న దివ్యాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రితిక్‌రావు మాట్లాడుతూ యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్‌కుమార్‌ను స్ఫూర్తిగా తీసుకొని ఆయన ఆధ్వర్యంలో జన్మదినోత్స వాన్ని జరుపుకోవడం చాల ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.పుట్టినరోజు అంటే పదిమంది ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో నా పుట్టినరోజును ఎలాంటి హంగులు ఆడంబరాలు లేకుండా ఈ దివ్యాంగులకు ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టాలన్న ఉద్దేశంతో నా పుట్టినరోజును ఎలాంటి హంగులు ఆడంబరాలు లేకుండా ఈ దివ్యాంగులకు అన్నం అందించడంలో వున్నా ఆనందం చెప్పనలవి కానిదని ఆనందంలో మునిగిపోయారు. అనంతరం యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మరాజ్‌కుమార్ మాట్లాడుతూ చెప్పినవి వినేవారే కానీ ఆచరించేవారు చాల తక్కువ ఉంటారని,కానీ రితిక్ అలా కాకుండా చేసి చూపించాడని అభినందించారు. అతనిని ఆదర్శంగా తీసుకొని పలువురికి అన్నదానం చేసి ఆదుకోవాలన్నారు. దివ్యాంగుల పునరావాస కేంద్రానికి ఆటో అవసరం ఉందని దాతలు ఎవరైనా ముందుకు వచ్చి సహకరించాలని ఈ సందర్భంగా రాజ్‌కుమార్ కోరుకున్నారు. దేశెట్టి రమేష్,స్నేహితురాలు శ్రియా,అంకిత,శ్రావణి తదితరులు ఉన్నారు.

గ్రామపంచాయితీ భవన నిర్మాణ పనులు ప్రారంభం

ఇల్లంతకుంట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం పెద్దలింగాపూర్ గ్రామపంచాయితీ నూతన భవన నిర్మాణ పనులను సర్పంచ్ గొడిశెల జితేందర్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఇప్పటి వరకున్న గ్రామపంచాయితీ భవనం శిథిలావస్థకు చేరడంతో నూతన భవనాన్ని నిర్మించనున్నారు. ఈ నేపథ్యంలో పాత భవనాన్ని కూల్చివేసే పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీసరగండ్ల అనిల్ కుమార్, మాతిరెడ్డి కిషన్ రెడ్డి, గన్నేరపు నర్సయ్య, పసుల వెంకట్, పసుల బాల్ రాజ్, వార్డు సభ్యులు కొడుమంజ సురెందర్, చిట్యాల శంకర్, అక్కి శ్రీనివాస్, ల్యాగల సంపత్, దుమాల భారతి, అరుకాల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఎసిపి వెంకట్ రెడ్డిపై మంత్రి, కలెక్టర్, సిపిలకు ఫిర్యాదు

కరీంనగర్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా జర్నలిస్టుల పట్ల దురుసుగా ప్రవర్తించిన హుజురాబాద్ ఎసిపి కోట్ల వెంకటరెడ్డిపై జర్నలిస్టులు మంత్రి గంగుల కమలాకర్, కలెక్టర్ ఆర్‌వి.కర్ణన్, సిపి ఎల్.సుబ్బారాయుడులకు శనివారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు మాట్లాడుతూ వార్తా సేకరణ కోసం వెళ్లిన తమ పట్ల ఎసిపి దురుసుగా వ్యవహరించారన్నారు. సీతారామచంద్ర స్వామి కళ్యాణం సందర్భంగా దేవాదాయ శాఖ జారీ చేస

మహబూబ్‌నగర్
నారాయణపేట-వనపర్తి

33 మంది టెన్త్ విద్యార్థులకు పరీక్ష పాడ్, పెన్నులు పంపిణీ

మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మండలంలోని గిరిపురం కేజీబీవీ విద్యార్థులకు గ్రామ సర్పంచ్ పెద్ద బోయిన జనార్ధన్ చేయూతనిచ్చారు. ఏప్రిల్ 3 నుండి టెన్త్ క్లాస్ విద్యార్థులకు పరీక్షలు ఉన్న నేపథ్యంలో శనివారం 33 మంది విద్యార్థులకు పరీక్షా ప్యాడు పెన్నులను ప్రిన్సిపాల్ మాధవి సమక్షంలో ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మంచి హృదయంతో విద్యార్థులకు సహాయం అందిస్తున్న గ్రామ సర్పంచ్ ను ఆమె అభినందించారు. దాతలు అందిస్తున్న సహకార స్ఫూర్తితో విద్యార్థులు మంచి మార్కులను సాధించలని ఉన్నతమైన చదువులకు వెళ్లి అత్యున్నతమైన స్థాయిలో నిలవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో విద్యాలయ అధ్యాపక బృందం శ్రీలత, ఉపేంద్ర, సావిత్ర, లక్ష్మి, జ్యోతి, జరీనా, ఉమా, కనకమహాలక్ష్మి , విద్యార్థులు తదితరులు ఉన్నారు.

చిరుధాన్యాలతో ఆరోగ్యానికి మేలు

- మునిసిపల్ చైర్‌పర్సన్ గుగులోత్ సిందూర రవి

మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్): చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడం ఎన్నో అనారోగ్య సమస్యలకు చక్కటి పరిష్కారమని మానవ శరీరానికి ఎంతగానో మేలు చేస్తాయని మునిసిపల్ చైర్పర్సన్ గుగులోత్ సింధూర రవి నాయక్ అన్నారు. శనివారం ఆమె మరిపెడ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ భవనంలో సీడీపీవో శీరిష ఆధ్వర్యంలో నిర్వహించిన చిరుధాన్యాల ఆవశ్యకత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. చిరుధాన్యాలపై అవగాహన, పిల్లల పెరుగుదల పర్యవేక్షణ గురించి ప్రత్యేకంగా పలు విషయాలను ప్రజలకు తెలియజేశారు. పిల్లలు చిన్నతనం నుండే పౌష్టికాహారం తీసుకున్నట్లయితే ఎత్తుకు తగినటువంటి బరువు కలిగి ఉంటారని వివరించారు. గర్భిణీ,బాలింతలు,కిశోర బాలికలు చిరుధాన్యాలు తీసుకోవడం వల్ల రక్తహీనత లేకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఎక్కువగా ఉంటుందని, అలాంటివారు ఆకుకూరలు కూరగాయలు పాలు పండ్లతో పాటు చిరుధాన్యాలు రాగులు, సజ్జలు, జొన్నలు, మినుములు, కొర్రలు, అరికెలు, సామెలు మొదలగునవి ఆహారంగా తీసుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారం, సిరి ధాన్యాలు తమ ఆహారంలో విరివిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు హతిరాం, ఎడెల్లి పరశురాములు,సఖి కోఆర్డినేటర్ అంగన్వాడీలు తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో దళిత గిరిజన మైనార్టీలకు రక్షణ కరువైంది

పెన్ పహడ్, ఏప్రిల్ 1, మనం న్యూస్: బిజేపి పాలనలో దళిత, గిరిజన, మైనార్టీలకు రక్షణ కరువైందని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విమర్శించారు శనివారం మండల పరిధిలోని నారాయణగుడెం, నాగుల పహడ్, దుబ్బగుడెం గ్రామాలలో హాత్‌సే హత్ జోడో అభియాన్ మహా పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... కేంద్రం లోని భాజాపా దేశ ప్రజలను కుల, మత, భాషల పరంగా విభజించాలనే కుట్ర పన్నుతుందన్నారు. దానిని ఏదుర్కోనేలా వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీని గెలిపించాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని ప్రజల సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటం చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల ఏర్పాటు పూర్తి

- అన్నపురెడ్డిపల్లి ఎంఇఒ సత్యనారాయణ

అన్నపురెడ్డిపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఈ నెల ఏప్రిల్ 3 నుండి ఏప్రిల్ 13 వరకు నిర్వహించే పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని, మండల కేంద్రములో జెడ్పిహెచ్ఎస్ మరియు టిఎస్ డబ్ల్యూఆర్ఎస్ రెండు పాఠశాలలను పరీక్షా కేంద్రాలుగా ఏర్పాటు చేసామని మండల విద్యాశాఖ అధికారి సత్తెనపల్లి సత్యనారాయణ అన్నారు.మండలంలోని మొత్తం 5 పాఠశాలలకు చెందిన 282 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారని అన్నారు.పరీక్ష కేంద్రాలల్లో సీటింగ్ ఏర్పాట్లు,లైట్స్,ఫ్యాన్స్,ఇఇ కెమెరాలు,శానిటేషన్, మంచి నీటి వసతి ఏర్పాటు చేసేమనీ అన్నారు. పరీక్షా కేంద్రాల్లో పోలీస్ సిబ్బంది,హెల్త్ డిపార్ట్మెంట్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు.పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ ఏర్పాటు చేయబడిందని.ఈ పరీక్షలు నిర్వహించడానికి ఇద్దరు చీఫ్ సూపరింటెండెంట్లు, ఇద్దరు డిపార్ట్మెంటల్ అధికారులు,17మంది ఇన్విజిలేటర్స్ నియమించమన్నారు. పరీక్షా కేంద్రాల్లోకి విద్యార్థులను ఉదయం 8.45 నుంచి అనుమతించ బడుతుందని, 9.30 తరువాత ఎవరినీ అనుమతించమని ఆయన అన్నారు.

మధిరలో...

ఏప్రిల్ మూడవ తేదీ నుంచి ప్రారంభం కానున్న పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని మధిర మండల విద్యాశాఖ అధికారి శ్రీ వై ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధిర మండలంలో ఐదు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలుగు నుంచి 290 ఇంగ్లీష్ మీడియం నుంచి 747 మంది విద్యార్థులు మొత్తం గా 1037 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుతున్నారు తెలిపారు. మొత్తం ఐదు పరీక్ష కేంద్రంలో ఫర్నిచర్, విద్యుత్తు, మంచినీరు, టాయిలెట్స్, పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు.

వనపర్తి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు
ప్రజల సహాయ సహకారం ఎంతో అవసరం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్

వనపర్తి ప్రతినిధి ఏప్రిల్01 (మనం న్యూస్) : వనపర్తి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు మున్సిపల్ సిబ్బందితో పట్టణ ప్రజల సహాయ సహకారం ఎంతో అవసరమని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ అన్నారు. స్వచ్ఛ ఉత్సవ కార్యక్రమం మహిళా దినోత్సవ వారోత్సవాల సందర్భంగా అవగాహనా సదస్సు కార్యక్రమంలో భాగంగా శనివారం వనపర్తి లో మున్సిపాలిటీ ఏర్పాటుచేసిన ర్యాలీని జెండా ఊపి కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ నిర్మూలించా లని బట్ట సంచులు వాడాలని కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. అలాగే ఎస్డిఎఫ్ నిధుల నుండి రూ. 52 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణా నికి కలెక్టర్ భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం సర్వే నంబర్ 200 లో 40 ఎకరాలలో ప్లాటింగ్ లో ప్లాట్లు చూసి అక్కడ నిర్మించే మెడికల్ కాలేజీ బాలురు బాలికల హాస్టల్ నిర్మాణాలను పరిశీలించారు. పనులు సత్వరం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ రామారావును ఆదేశించారు. అలాగే మెడికల్ కళాశాల విద్యార్థులతో సమావేశం ఏర్పాటు చేసి కళాశాల సమస్యలు ఏవైనా ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వారికి తెలిపారు. మెడికల్ కాలేజీ లో పాతోలజీ హెమోటలజీ, స్కిల్ ల్యాబ్ ను తనిఖీ చేసినారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, తాసిల్దార్ రాజేంద్ర గౌడ్ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ మునిసిపల్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్,కమిషనర్ విక్రమ్ సింహరెడ్డి కౌన్సిలర్లు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ ఆర్, సునందిని ఆర్ అండ్ బి ఈ ఈ దేశీయ నాయక్ దానయ్య, వార్డు కౌన్సిలర్ బాషా నాయక్ అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటిద్దాం

- ఏప్రిల్ 5న చలో ఢిల్లీ విజయవంతం చేయాలి
- భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య

మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కేంద్రంలో పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని అంతేగాక కార్పొరేట్ మతోన్మాదం అనుకూల నిర్ణయాలు చేస్తుందని వాటిని ప్రతిఘటించాలని భవన నిర్మాణ కార్మిక సంఘం (బీసీ డబ్ల్యూఎఫ్ - సిఐటియు) (అనుబంధ) సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అన్నారు. శనివారం మరిపెడ మండల కేంద్రంలోని స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ఆయన పాల్గొన్నారు. కార్మిక హక్కులు, కార్మిక చట్టాలు, రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు నాలుగు లేబర్ కోడ్స్ చట్టాలను రద్దు, విద్యుత్ సంస్కరణ బిల్లు, మహాత్మా గాంధీ జాతీయగ్రామీణ ఉపాధి పథకానికి బడ్జెట్ లో కోత కనీస వేతనం 200 నుండి 600 వరకు పెంచాలని, రైతు పండించిన పంటకు కనీసం మద్దతు ధర ప్రకటించాలని, ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాలని ప్రజా పంపిణీ వ్యవస్థను విస్తరింప చేయాలని డిమాండ్ చేశారు. వాటి రక్షణ కోసం ఏప్రిల్ 5న ప్రజా సంఘాల ఆధ్వర్యంలో చలో పార్లమెంట్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పార్లమెంటు ముట్టడిని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో కార్మిక, కర్షక సోదరులు ఏప్రిల్ 5న చలో ఢిల్లీ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కే రాంబాబు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల ఉపాధ్యక్షులు దారావత్ వెంకన్న, మండల కార్యదర్శి మట్టే మురళి, కోశాధికారి మల్సూర్, వెంకన్న, యాదగిరి, తప్పట్ల శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

దళిత బంధు దళితుల కోసమా లేక అధికారుల, నాయకుల కమిషన్ల కోసమా..

- బీజేపీ మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు

మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో దళిత బందు అమలు చేయాలంటే నాయకులకు, అధికారులకు కమిషన్లు చెల్లించాలా అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులు కుమ్మక్కై కమిషన్లు తీసుకున్నట్లు తమ వద్ద లబ్ధిదారులు వాపోయారని స్థానిక బిజెపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు పేర్కొన్నారు. ముఖ్యంగా మధిర నియోజకవర్గం లో పైలేట్ ప్రాజెక్ట్ గా ఎంపిక చేసిన చింతకాని మండలం, మధిర మండలం లో రొంపిమాళ్ళ గ్రామంలో అమలు జరుగుతున్నా తీరు ఇక్కడ అధికార పార్టీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులకు మరియు అధికారులకు చేతులు తడవనిదే యూనిట్లు ఇచ్చే పరిస్థితి లేదని ఉదాహరణ కు ఒక టాక్టర్ రైతు వారీగా కొంటె, సుమారుగా 6,00000, అయితే, దళిత బందులో 6,70000 అవుతుంది,ట్రక్కుటైర్స్ కలిపి రైతు వారీగా 1,90000 అవుతుంటే దళిత బందులో 2,30000అవుతుంది. అదేవిధంగా దళిత బందులో లబ్ధిదారులు టెంట్ సామాన్లు కొనుగోళ్లో కుడా అధికారులు చూసించిన షాప్ దగ్గరకే వెళ్లి కొనుగోలు చేయవలసిన అవసరం ఏమిటి? దీంట్లో వారి వాటా ఎంత? గొర్రెల బర్రెలు యూనిట్స్, మెడికల్ షాప్ లు, ఇతర యూనిట్స్ లోకూడా ఎన్నో అవకతవకలు జరిగాయని ఈ విషయంలో ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల పాత్ర ఉన్నట్లు వారు ఆరోపించారు.

బిజెపి నాయకులు దళిత బందు అందుకున్న లబ్ధిదారులతో మాట్లాడినప్పుడు వాళ్ళ బాధను నాయకులు ముందు వ్యక్తపరిచారని, ఇప్పటి వరకు ఇచ్చిన దళిత బందు యూనిట్ల పై పూర్తి స్థాయి విచారణ జరిపించాలాన్ని బిజెపి పార్టీగా డిమాండ్ చేస్తున్నట్టు ఏలూరు నాగేశ్వరావు తెలిపారు. ప్రతిసారి ఎన్నికల్లో దళితులను మోసం చేస్తూ అధికారంలోకి వస్తున్నా నాయకులారా,మీరు చేస్తున్న మోసాన్ని ప్రజలముందు పెట్టి, ప్రజలతో కలసి మీ దోపిడీని అరికటట్టానికి పోరాటం చేస్తాం అని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మధిర అసెంబ్లీ కన్వీనర్, ఏలూరి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా కార్యదర్శి, చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి, రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ మండల అధ్యక్షులు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా కార్యదర్శి, కాసినా నాగభూషణం,సీనియర్ నాయకులు, కొప్పురావూరి రామయోగేశ్వరావు బీజేవైఎం మండల, అధ్యక్షులు కుక్కల రాము, ఉపాధ్యక్షులు, పెరుమాళ్ళపల్లి మోహనరావు, మాదిరాజ్ సాయిరామ్,ప్రధాన కార్యదర్శి, బియ్యవరపు రామకృష్ణ,సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

బీటీ రోడ్ల నిర్మాణంలో డోర్నకల్ నెం1

- ఎమ్మెల్యే రెడ్యానాయక్‌హయాంలో రవాణ వ్యవస్థకు మహర్ధశ
- రూ.25 కోట్లతో బీటీ రోడ్లు మంజూరు
- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్‌గుడిపూడి నవీన్ రావు

మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్): బీటీ రోడ్ల నిర్మాణంలో డోర్నకల్ నియోజకవర్గం నెం.1 గా ఉందని, ఎమ్మెల్యే రెడ్యానాయక్ హయాంలో నియోజకవర్గం రవాణా వ్యవస్థలో ముందంజలో ఉందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. శనివారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని ఆర్ అండ్ బీ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డోర్నకల్ నియోజకవర్గానికి నూతనంగా మంజూరై సుమారు రూ.25 కోట్లు బీటీ రోడ్ల వివరాలను వెల్లడించారు. కురవి మండలం కాకుండబోడుతండ-జంగిలికొండ క్రాస్ రోడ్డు 2.25 కిలోమీటర్ల రోడ్డుకు రూ.1.68 కోట్లు, పిల్లిగండ్లతండా- గుండ్రాతిపడుగు గ్రామం వరకు 2.25 కిలోమీటర్లు రూ.1.68 కోట్లు. సీరోలు మండలం బోడతండ-నాగార్జుకుంట 1.5 కిలోమీటర్ల 1.12 కోట్లు. గుండ్రాతిమడుగు పిల్లిగుండ్లతండ వయా తాట్యతండ మీదుగా 2 కిలోమీటర్లుకు రూ.1.50 కోట్లు, నర్సింహులపేట - పిచ్చిరాంతండ రూ.1.12కోట్లు, దాట్ల-ీ ంగితండ చిల్లంచర్ల రోడ్డు 1.2 కిలోమీటర్లు రూ.90 లక్షలు, కొత్తతండపీఆరోడ్డు-వంతడపలతండ రూ.90 లక్షలు, లక్ష్మిపురం-కొత్త పెల్లి కిలోమీటర్ రూ.75 లక్షలు, మరిపెడ శివాలయం-ఇటికలగడ్డతండ ఆనెపురం 2 కిలోమీటర్లు 1.50 కోట్లు, గోనే తండ - గుండెపూడి కిలోమీటర్కు రూ.50 లక్షలు, పూసలతండ-ఎడ్లెర్ల 2 కిలోమీటర్లు రూ.1.50 కోట్లు, గుండెపూడి-భూక్యతండ కిలోమీటర్ రూ.75 లక్షలు, తోప్లాతండా-మాచినపల్లి కిలోమీటర్కు రూ.75 లక్షలు. తాళ్లఊకల్-బాదావత్ తండా 2.5 కిలోమీటర్ల రూ.1.87 కోటల నిధులు మంజూరు అయినట్లు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని నియోజకవర్గానికి సుమారు రూ.25 కోట్లతో రోడ్లు మంజూరు చేయించిన ఎమ్మెల్యే రెడ్యానాయక్ కు డోర్నకల్ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా బీఆర్ఎస్ నాయకులు గుగులోతు రాంబాబు, జడ్పీటీసీ తేజావత్ శారదరవీందర్, బీఆర్ఎస్ మండల పద్మశాలి సంఘం అధ్యక్షుడు దిగజర్ల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు దిగచర్ల ముఖేష్, గంధసిరి కృష్ణ, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడిగా బండెల నర్సయ్య

- రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సలిగంటి శ్రీనివాస్, ఉపాధ్యక్షురాలిగా రత్నకుమారి ఎన్నిక
- ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లకోసం ఉద్యమిస్తాం
- బండెల నరయ్య

భద్రాద్రి కొత్తగూడెం, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి): దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్ఎఎస్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా కొత్తగూడెం, రుద్రంపూర్ ఏరియాకు చెందిన సీనియర్ నాయకులు బండెల నర్సయ్య ఎన్నికయ్యారు. ఇదే ప్రాంతానికి చెందిన సలిగంటి శ్రీనివాస్ రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, లక్ష్మి దేవిపల్లి మండలం శేషగిరినగర్కు చెందిన కె.రత్నకుమారి ఉపాధ్యక్షురాలిగా ఎన్నికైంది. ఇటీవల హైద్రాబాద్ లోని ఉస్మానియా యూనివర్శిటీ క్యాంపస్ లో జరిగిన రాష్ట్ర మహాసభలో వీరిని ఎన్నుకున్నారు. వీరితోపాటు మరో ముగ్గురికి జిల్లా నుంచి కార్యవర్గంలో స్థానం లభించింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు బండెల నర్సయ్య మాట్లాడుతూ ప్రైవేటు రంగంలో రజర్వేషన్ల అమలుకోసం దశలవారి ఉద్యమాలు చేపడతామన్నారు. అదేవిదంగా సబ్లన్ నిధులు ఇతర శాఖలను మళ్లించకుండా చర్యలు చేపట్టాలని, దళితబంధు పథకం ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న అవినీతి అక్రమాలను నివారించేందుకు ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యేల నుంచి తొలగించి కలెక్టర్లకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో దళితులపై దాడులు హెచ్చుమీరుతున్నాయని, ఎన్ని రక్షణ చట్టాలు చేసినా వాటిని అతిక్రమిస్తూ మతోన్మాద దాడులలకు పాల్పడుతున్నారన్నారు. సాతంత్ర్యం సిద్ధించి ఏడు దశాబ్దాలు దాటినప్పటికి గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో దళితులకు ఉండటానికి ఇల్లు, చేసుకోవడానికి పని దొరకని పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వేషన్ల రద్దుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని, దళిత, గిరిజనులంతా మేల్కోని మోడీ ప్రభుత్వంపై తిరగబడాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభ ఆమోదించిన తీర్మాణాలపై దశలవారి ఆందోళనలు చేపడతామని స్పష్టం చేశారు.

నాగర్‌కర్నూల్
గద్వాల-కల్వకుర్తి

పౌరాణిక పాత్రలో నటించడం అంత ఈజీ కాదు

- జస్టిస్ భవానీప్రసాద్

ఎల్బీనగర్, ఏప్రిల్ 1, (మనం న్యూస్): పౌరాణిక పాత్రలు నటించి ప్రేక్షకులు మెప్పించడం అంత సులభతరమైన అంశం కాదని జస్టిస్ భవానీ ప్రసాద్ అన్నారు.అల నాటి మేటి సినిమా లవ కుశ 60.వసంతాలు పూర్తి చేసిన సందర్భంగా కుశుడు పాత్ర వేసిన నాగ సుబ్రమణ్యం నీ యువకలావాహిని ఆధ్వర్యంలో ఆత్మీయ సత్కార కార్యక్రమం కు ఆయన ముఖ్య అతిథిగా నాగ సుబ్రహ్మణ్యం ను సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ అప్పటితరం సినిమాలో నటించాలంటే ఎంతో టాలెంట్ ఉండాలని అన్నారు. పాత తరం సినిమాలో సమాజాన్ని ఎంతో ప్రభావితం చేసేవని, అలాంటి సినిమాలు మళ్లీ రావాల్సిన అవశ్యకత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సారా పల్లి కొండల్ రావు, ఎస్ ఆర్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

బిజెఆర్ భవన్ కార్యాలయానికి వస్తువులు అందజేత

ఎల్బీనగర్, ఏప్రిల్ 1, (మనం న్యూస్): ఆర్కే పురం డివిజన్ పరిధిలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ కు ఈ నెల 5 వ తేదీ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటం, జాతీయ నాయకుల చిత్రపటం, వాటర్ క్యాన్ సెట్, వాల్ క్లాక్ మొదలగునవి కార్యలయ సిబ్బందికి ఉచితం గా అందజేయడం జరిగిందని గిన్నిస్ వరల్ రికార్డ్ హోల్డర్ , రచయిత, ప్రముఖ కళాకారులు, సోషల్ వర్కర్ డా.. పెండెం కృష్ణ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆఫీస్ ఇంచార్జి బి.రాజు, ఎం.శేఖర్ రెడ్డి, దేవేందర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కొహడాలోనే వెంటనే పక్కా నిర్మాణాలు చేపట్టాలి

- హమాళీలకు, గూడ్స్ డ్రైవర్లకు డబుల్ బెడ్ రూంలు నిర్మించాలి
- జిల్లా కార్యదర్శి చంద్రమోహన్

ఎల్బీనగర్, ఏప్రిల్ 1, (మనం న్యూస్): గత 40 సంవత్సరాల నుండి కొత్తపేటలో ఉన్న పండ్లమార్కెట్ తరలింపు సమస్య గందరగోళానికి అవకాశాలు లేకుండా కొహడాలోనే వెంటనే పక్కా నిర్మాణాలు చేపట్టాలని,అక్కడి హమాళీలకు, గూడ్స్ డ్రైవర్లకు డబుల్ బెడ్ రూంలు నిర్మించాలని సి ఐ టి యు రంగారెడ్డి జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, పండ్ల హమాళీ యూనియన్ అధ్యక్షులు మల్లెపాక వీరయ్యలు శనివారం వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. వారు మాటాడుతూ ప్రభుత్వ హాస్పిటల్ నిర్మాణం కోసం అనేక సంః ల నుండి మార్కెట్ తరలింపు సమస్యను ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాలతో అక్కడి కార్మికులను గందరగోళ పరచడమే కాకుండా ఆర్థికంగా నష్టం చేకూర్చే విధంగా ఉన్నాయి. తాత్కాలికంగా బాటసింగారంలోకి తరలించినా కొహడాలో ఆధునిక మార్కెట్ ను నిర్మిస్తామని తెలిపిన ప్రభుత్వం కమీషన్ ఏజెంట్లకు తలొగ్గి మళ్లీ కొత్త వివాదానికి తెరలేపడం కార్మికులకు తీవ్ర నష్టమని అన్నారు. హమాళీలకు కూలీ రేట్లు పెంచాలని, కనీస సౌకర్యాలు కల్పించాలని, మార్కెట్ ను నమ్ముకొని ఉన్న మినీ గూడ్స్ డ్రైవర్లకు పార్కింగ్ సౌకర్యం కల్పించి లైసెన్సులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని , ఇప్పటికైనా గందరగోళాలకు అవకాశం లేకుండా ప్రభుత్వ ప్రకటణ చేయాలి అన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- జీసిడిఓ గౌసియా బేగం, ఎస్ఐ షేక్ జానీపాషా

నర్మెట్ట, ఏప్రిల్ 1, మనం న్యూస్: సైబర్ నేరాలపట్ల విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని జీసిబిఓ గౌసియా బేగం, ఎస్ఐ షేక్ జానీపాషా అన్నారు. సైబర్ అంబాసిడర్ ముగింపు కార్యక్రమంలో భాగంగా కేజీబివి లో ఏర్పాటు చేసిన కార్యక్రమం లో వారు మాట్లాడారు. మహిళా రక్షణ విభాగం ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థునులు తోటి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులకు సైబర్ నేరాలపట్ల అవగాహన కల్పించాలని అన్నారు. నేడు మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో ధీటుగా విజయాలను సాధిస్తుండటం ఎంతో గర్వకారణమని, నేటి బాలబాలికలు ముందుతరాలకు స్ఫూర్తిగా నిలవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పావని జయరాం, ఎస్ఓ లు బైరోజు రజిత, ఎస్ రజిత, సైబర్ మెంటర్ ఉపాధ్యాయులు రజని, శ్యామల పాల్గొన్నారు.

రైతు ఆధారిత భీమా కల్పించాలి

- కేంద్రాన్ని డిమాండ్ చేసిన ఎమ్మెల్యే సండ్ర

సత్తుపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): నియోజకవర్గంలో పెనుబల్లి, వేంసూరు, సత్తుపల్లి మండలాల్లో సాయంత్రం ఒక్కసారిగా ఆకాశమంత మేఘావృతమై ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో అకాల వర్షం సంభవించగా గ్రామాలలో మామిడి చెట్లు విరిగిపోవడం, చేతికి వచ్చిన పంట మామిడికాయలు రాలిపోవడం మామిడి రైతులకు తీవ్ర నష్టం కలిగించింది. పెనుబల్లి మండలంలో ఈ అకాల వర్షం కారణంగా నష్టపోయిన మామిడి రైతుల తోటలను, రాలిపోయిన మామిడికాయలను సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. అంతే కాకుండా కొన్నిచోట్ల కూరగాయలు, మొక్కజొన్న పంట నష్టం సంభవించగా రైతులను పరామర్శించి, రాష్ట్ర ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందే విధంగా సహకరిస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ ఉద్యాన శాఖ అధికారులు యంత్రాంగం సంయుక్తంగా పనిచేసే పంట నష్టం జరిగిన వివరాలను సేకరించి ప్రభుత్వానికి నివేదికను పంపాలని వారికి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య సూచించారు. ఆకస్మికంగా సంభవించిన అకాల వర్షం రైతుల పాలిట పెను విషాదంగా మారిందని, పంట నష్ట విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని, యంత్రాంగంతో పంట నష్ట నివేదికను తయారుచేసి త్వరలోనే రైతులని ఆదుకునే విధంగా చూస్తామని సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య హామీ ఇచ్చారు, నష్టపరిహారం చెల్లిస్తామని, కెసిఆర్ ప్రభుత్వ రైతు ప్రభుత్వం అని కాబట్టి రైతులకు ఎటువంటి నష్టం కలిగించమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు రైతు ఆధారిత భీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు మహేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, చైర్మన్ కూసంపూడి మహేష్ ,శీలపురెడ్డి హరికృష్ణ రెడ్డి, భీమిరెడ్డి వెంకటరెడ్డి, కనగాల వెంకట్రావు, వివిధ మండల వ్యవసాయ శాఖ అధికారులు, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

దమ్మపేట, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ప్రభుత్వ గిరిజన సంక్షేమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉపాధ్యాయులు 12 నెలల పరిధిలో పెంచుతూ వేతనాలు విడుదల చేసిన సందర్భంగా ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న కాంటాక్ట్ ఉపాధ్యాయులు శనివారం అంకంపాలెం పెద్ద గొల్లగూడెం భీముడు గూడెం చీపురుగూడెం పార్కెలగండి అశ్వరావుపేట అనంతరం కాంటాక్ట్ ఉద్యోగులు సీఎం కేసీఆర్ గిరిజన విద్యాశాఖ మంత్రి సత్యవతి రాథోడ్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి మిఠాయిలు ఒకరికి ఒకరు పంచుకున్నారు అనంతరం సిఆర్టి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్నప్పుడు 5000 జీతానికి పనిచేశామని తెలంగాణ వచ్చిన వెంటనే మన సీఎం కేసీఆర్ కాంట్రాక్టు ఉద్యోగులకు జీతాలను పెంచి ఆదుకున్నారని అదేవిధంగా 12 నెలల జీతభత్యం కావాలని కొన్ని సంవత్సరాలుగా పోరాడుతున్న పిఆర్టియు ఆధ్వర్యంలో ఈరోజు సహకారమైందని 12 నెలల జీతభత్యాన్ని పని దినాలను పెంచిన సీఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలుపుతూ రానున్న కాలంలో ఇదే ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టి వెంకటేశ్వర్లు. కే రాంబాబు. బి నాగేశ్వరావు. ఎన్ .కిషన్, బి రవి ఈ బాలకృష్ణ చందర్ వెంకటేశ్వర్లు కే ముత్యాలరావు వి పాంచాలి పి సునీత పుష్పలత రజిని భారతి దుర్గ తదితరులు పాల్గొన్నారు..

గూడ్స్ రైలు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఎర్రుపాలెం రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ దాటేందుకు ఆగి ఉన్న గూడ్స్ రైలు కింద దూరిన వృద్ధుడు. అదే సమయంలో గూడ్స్ కదలడంతో ట్రైన్ కింద వృద్ధుడు కదలకుండా ఉండడంతో గమనించిన స్టేషన్లో ఉన్న జనాలు కేకలు వేయడంతో ట్రైన్ ఆపినా లోక పైలట్ ప్రాణాపాయ స్థితి నుండి వృద్ధుడు బయటపడ్డారు. ఎన్టీఆర్ జిల్లా పరిటాల గ్రామానికి చెందిన రైతు ఆకుల పెద్దబాబు (56) గూడ్స్ రైలు ఢీకొనడంతో గూడ్స్ రైలు కింద పడి వ్యక్తికి తీవ్ర గాయాలయి ప్రాణాపాయ స్థితి నుండి బయటపడ్డాడు. వ్యక్తిని హుటాహుటిగా మధిర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వ్యక్తి యొక్క ఎడమ చేయి తీవ్ర గాయం కావడంతో అత్యవసర చికిత్స కొరకు విజయవాడ తరలించారు.

దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా యామాల

వైరా, ఏప్రిల్ 1 (మనం న్యూస్): సిపిఐ వైరా మండల కార్యదర్శి హేమాల గోపాలరావు దళిత హక్కుల పోరాట సమితి కార్యవర్గ సభ్యులుగా ఎన్నిక య్యారు. శుక్రవారం హైదరా బాద్ ఉస్మానియా యూనివర్సిటీ లో జరిగిన రాష్ట్ర డిఎస్పిఎస్ ప్రథమ మహా సభలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా గోపాలరావు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ పరిరక్షణకు దళితుల హక్కులకై పోరాటాలు చేస్తామని అన్నారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం దళితుల వ్యతిరేక విధానాలను అనుసరిస్తుం దని ప్రైవేటు ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎర్రబాబు గోపాలరావును అభినందించినారు వీరితోపాటు గారపాటి అశోక్ ముటకొండ, గంజి బోయిన తిరుమలయ్య పలువురు గోపాలరావు అభినందించారు.

పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి వితరణ

మణుగూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మణుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులు (110) పరీక్షా సామగ్రి అందజేశారు లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ దండా. రాధా కృష్ణ అధ్యక్షతన మణుగూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు పదవ తరగతి చదువుతున్న 110 గురు విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహించాలి అనే ఉద్దేశ్యంతో ఎస్ఎస్సి బోర్డ్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని పరీక్షా ప్యాడ్, స్కేల్, పెన్సిల్, ఎరేజర్ (రబ్బర్) అందజేయటం జరిగింది. ఈ సంధర్భంగా లయన్స్ క్లబ్ మణుగూరు ప్రెసిడెంట్ రాధాకృష్ణ , లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు పిళ్ళారిశెట్టి. హరిబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్క విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్ట పడి చదివి.. ఇన్నాళ్ళు చదివిన పుస్తక జ్ఞానం ను.. పేపర్ పై పద్దతి ప్రకారం వ్రాయాలని మంచి మార్కులు సాధించి మీకు విద్యా బుద్దులు నేర్పిన ఉపాధ్యాయుల తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమం నందు స్కూల్ హెడ్ మాస్టర్ పటేల్ లక్ష్మీ నారాయణ , పాస్ట్ రీజియన్ చైర్మన్ గాజుల రమేశ్ కుమార్ లయన్స్ క్లబ్ మణుగూరు సెక్రటరీ భూక్యా తార , కోశాధికారి వల్లభనేనీ. నాగేశ్వర రావు పాల్గొన్నారు.

రేషన్ షాపుల ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు 10 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలి

ఇల్లందు, ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఇల్లందు ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సమావేశం కామ్రేడ్ వాసం బుచ్చిరాజు అధ్యక్షతన ఇల్లందు ఎల్లన్న విజ్ఞాన భవన్లో శనివారం నిర్వహించారు. ఈ సమావేశానికి పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి కె ప్రదీప్ ప్రత్యేక అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న రేషన్ షాపుల ద్వారా ప్రజలకు కనీసం 12 రకాల నిత్యావసర సరుకులు,10 కేజీల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్పొరేట్లకు రాయితీలు ఇస్తూ, ప్రజలపై పన్నుల భారం మోపుతున్నారని వారు నిందించారు.రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రేషన్ షాపుల ద్వారా ప్రభుత్వం బియ్యం మాత్రమే 5 కేజీలు పంపిణీ చేస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం 5 కేజీలు, కేంద్ర ప్రభుత్వం 5 కేజీలు మొత్తం 10 కేజీలు నాణ్యమైన సన్న బియ్యం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితో పాటు వంట నూనె, కంది పప్పు, పెసర పప్పు, గోధుమ పిండి, పంచదార, టీ పొడి, ఉప్పు, పసుపు, కారం, చింతపండు, పల్లీలు, సబ్బులను ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్ షాపుల) ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయాలని వారు డిమాండ్ చేశారు.గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి, సబ్సిడీ కూడా ఎత్తేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, ఇది కార్పొరేట్ల అనుకూల నిర్ణయమేనని ఆక్రోషం వ్యక్తం చేశారు. ప్రజలను నిలువు దోపిడీ చేసి, కార్పొరేట్లకి దోచి పెట్టడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 12 రకాల నిత్యావసర సరుకులు, పది కిలోల సన్న బియ్యం, సబ్సిడీపై వంట గ్యాస్ పంపిణీ చేయాలని, అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 1 నుంచి 15 వరకు గ్రామాలలో నగరాలలో ప్రజాభిప్రాయం సేకరిస్తామని దీనికి ప్రజలందరూ సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు వాసం బుచ్చిరాజు, కార్యదర్శి వాంకుడోత్ అజయ్, జిల్లా కమిటీ సభ్యులు ఈసం కృష్ణ, యనగంటి గణేష్, ధరావతు దేవా, గంగాధరి భాస్కర్, కొర్సా రామకృష్ణ, ఇస్లావత్ కోటేష్, కుంజ అర్జున్ రావు, బండారి సత్యం తదితరులు పాల్గొన్నారు.

సింగరేణి జెవిఆర్ ఓసి లక్ష్యాలను అధిగమించాం

సత్తుపల్లి, ఏప్రిల్ 1 (మనం న్యూస్): సత్తుపల్లి పరిధిలోని జే వి ఆర్ ఓ సి గత సం' 2022-2023. లక్ష్యాలను చేరుకున్నట్లు, సత్తుపల్లి జేవిఆర్ఓసి 100 లక్షల టన్నులు, కిష్టారం బోసి 20 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకున్నామని సింగరేణి జిఎం జక్కం రమేష్ తెలిపారు, పట్టణ పరిధిలోని స్థానిక సింగరేణి కాలరీస్ గెస్ట్ హౌస్ నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత సంవత్సర లక్ష్యాలను పూర్తి చేశామని, సింగరేణి వచ్చే ఏడాది 2023-2024. కు జేవిఆర్ఓసికి 100 లక్షల టన్నులక్ష్యంగా, కిష్టారం ఓసి కి 20 లక్షల టన్నుల ఉత్పత్తిని టార్గెట్ గా ఇచ్చారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు, సింగరేణి ఓసీ పరిసర ప్రాంతాలలో డెవలప్మెంట్ నిధులు కింద ఇప్పటికే 60 కోట్ల రూపాయల కేటాయించామని, రేజర్ల రోడ్డు నిర్మాణం కోసం 20 కోట్ల రూపాయలు ఆర్ అండ్ బి శాఖకు అందించామని ఆరునెలల వ్యాధిలో ఇది పూర్తి చేస్తామని, సింగరేణి ఉద్యోగుల సౌకర్యార్థం కిష్టారం పరిసర ప్రాంతాలలో 55 ఎకరాలలో 80 కోటర్సుల నిర్మాణం చేపడతామని, సత్తుపల్లి పరిసర ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం సింగరేణి హాస్పిటల్ నిర్మాణం చేపడతామని పరిసర ప్రాంత ప్రజలకు మరిన్ని క్యాంపులను అందజేస్తామన్నారు, కిష్టారం ఓసి లో జి 8, జి 9 గ్రేడ్ బొగ్గు ఉత్పత్తి 13 లక్షల టన్నులు లక్ష్యంగా పెట్టుకున్నట్లు ఆయన తెలిపారు, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన వెంగళరావు నగర్ కాలనీ ఇల్లు మరమ్మత్తులను ఇప్పటికే 120 ఇళ్ళు పూర్తి చేసామని, త్వరలో కిష్టారం ఎన్టీఆర్ నగర్ దెబ్బతిన్న ఇళ్లకు మరమ్మతులు పూర్తి చేస్తామని ఆయన తెలిపారు, సింగరేణి ప్రభావిత ప్రాంతమైన కిష్టారంలో లారీ యజమానుల కోరిక మేరకు 7 లక్షల టన్నులు రవాణా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు, ఇప్పటికే సింగరేణి రైల్వే నిర్మాణం పూర్తి చేసామని,

ఇదే లక్ష్యాలతో వచ్చే ఏడాది మరింత అభివృద్ధి సాధిస్తామని, సత్తుపల్లి పరిసర ప్రాంత అభివృద్ధికి మరికొన్ని మరింత నిధుల అందజేస్తామని ఆయన తెలిపారు, అనంతరం లక్ష్యాలు పూర్తి చేసుకున్న సందర్భ ంగా ఉద్యోగులందరికీ సీట్ల పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో సింగరేణి జేవిఆర్ఓ సి పిఓ వెంకటాచారి, కిష్టారం ఓసి పిఓ, నరసింహారావు,ఓసి వెల్ఫేర్ ఆఫీసర్ ప్రదీప్ కుమార్, ప్రభుదాస్, పలువురు వివిధభాగాల ఇంజనీర్లు ఉద్యోగులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గాంధీ కుటుంబంపై మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారు

మధిర, ఏప్రిల్ 1 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయటం హేయమైన చర్య అని మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సురంశెట్టి కిషోర్, మండల కాంగ్రెస్ ఇంచార్జ్ పెండ్ర అంజయ్య,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మిరియాల రమణ గుప్తా అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయటాన్ని నిరసిస్తూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ,టిపిసిసి అధ్యక్షుడు యనముల రేవంత్ రెడ్డి,శాసనసభాపక్ష నేత మల్లు భట్టి విక్రమార్క పిలుపు మేరకు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నెలరోజు లపాటు ఇంటింటి ప్రచారం చేపడుతుంద న్నారు. కేంద్ర ప్రభుత్వం రాజకీయాల్లో కక్షపూరిత వాతావరణాన్ని సృష్టిస్తుందని విమర్శించారు. హైకోర్టుకి పోయే అవకాశం ఉన్న కూడా రాత్రికి రాత్రి అనర్హత వేటు వేయటం దుర్మార్గం అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన చరిత్ర ఉన్న గాంధీ కుటుంబంపై కక్షపూరితంగా ప్రధానమంత్రి మోడీ వ్యవహరించడం దిగుజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. గాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ కోసం దేశం కోసం అనేక త్యాగాలు చేశారని కొనియాడారు. కక్ష పూర్వకంగా వ్యవహరిస్తున్న బీజేపీ పార్టీకి వచ్చే ఎన్నికల్లో దేశ ప్రజలే ఓటుతో తగిన బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు దారా బాలరాజు, మధిర నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అదంకి రవికుమార్,ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు బాణావత్ వెంకట రమణ నాయక్, సోషల్ మీడియా మధిర నియోజకవర్గం ఇంఛార్జి షేక్ జహంగీర్, మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు, నిడమానూరి వంశీ, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు దుంపా వెంకటేశ్వర రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పత్తేపరపు సంగయ్య,మండల సేవాదళ్ అధ్యక్షుడు ఆదూరి శీను, మండల ఐఎన్టీయూసీ అధ్యక్షుడు కోరంపల్లి చంటి, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడు బిట్ర ఉద్దండయ్య ,పట్టణ కాంగ్రెస్ నాయకులు మాగం ప్రసాద్, కోటా డేవిడ్, మోదుకు బాబు, ఆదిమూలం శ్రీనివాసరావు, మైలవరపు చక్రి, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం కొత్తగూడెం

తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావాలంటే పన్నా ప్రముఖ్ పాత్ర కీలకం

కల్లూరు, ఏప్రిల్ 1 (మనం న్యూస్): భారతదేశంలో 18 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉందంటే ఆయా రాష్ట్రాల్లో బూత్ స్థాయి కమిటీలు పన్నా ప్రముఖ్ ల పాత్ర ముఖ్య భూమిక పోషించిందని అదేవిదానాన్ని ఇప్పుడు తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయటానికి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ పిలుపు మేరకు సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం చిన్నకోరుకోండి గ్రామంలోని ప్రతి బూత్ లో కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని ఖమ్మం పార్లమెంటు కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు తెలిపారు. ఈ సందర్భంగా బూత్ స్వశక్తికరణ అభియాన్ బూత్ స్థాయిలో పని విభజన చేస్తూ, ప్రతి బూత్ లో బూత్ అధ్యక్షుడు,కార్యదర్శి,ప్రధాని ప్రతినెలా నిర్వహించే మన్ కి బాత్ ప్రముఖ్ కార్యక్రమం, ప్రముఖ్,కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడానికి వాట్స్ అప్ గ్రూప్ ప్రముఖ్ , కేంద్ర ప్రభుత్వ పథకాలు పొందిన వారిని ఎప్పటికప్పుడు కలుసుకుంటూ వారికి ఇంకా ఏమైనా కొత్త పథకాలను చేరవేయడానికి లాభార్థి ప్రముఖ్, మహిలందరిని ఒక గ్రూప్ గా జమచేసి వారికి స్మాల్ స్కెల్ ఇండస్ట్రీ కింద లోనులు ఇప్పిస్తూ ,ఆర్థికంగా వారిని నిలదొక్కుకునేలా చేయటానికి మహిళా ప్రముఖ్,యువకులలో దేశభక్తిని నింపుతూ పార్టీ కార్యక్రమాలవైపు ఆకర్షితులను చేయటానికి యువ ప్రముఖ్,ఇలా అన్నీ విభాగాల్లో ప్రజలను భాగస్వాములను చేసే విదంగా బీజేపీ శ్రేణులు పని చేస్తున్నారని నంబూరి తెలిపారు.పార్టీని ప్రతీ గడపకు తీసుకెళ్లి ఎప్పుడు ఎన్నికలు జరిగినా ప్రజలు బీజేపీకి ఓటు వేసి బీజేపీని అధికారంలోకి తెచ్చేవిధంగా ప్రజలు వున్నారని నంబూరి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు ఈవూరి నాగేశ్వర్రావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి అమ్మనమంచి కృష్ణ మోహన్,కిసాన్ మోర్చా మండల కార్యదర్శి వడ్లమూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మోత్సవాలకు కవి రామయ్యకు ఆహ్వానం

ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం న్యూస్): శ్రీ శ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో చైర్మన్ శ్రీ కత్తిమండ ప్రతాప్ సారధ్య లో ఏప్రిల్ 9,10 తేదీలలో నిర్వహించే తిరుపతి జిల్లా మహతి ఆడిటోరియంలో 48 గంటల పాటు నిర్వహించే ప్రపంచ తెలుగు సాహితీ బ్రహ్మో త్సవాల్లో పాల్గొనటకు కవి రచ యిత విశ్లేషకుడు ఉపాధ్యాయుడు కొంపెల్లి రామయ్య కు ఆ సంస్థ నిర్వాహకులు ఆ హ్వాన పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ప్రపంచ కవితోత్స వం,సాహిత్య సదస్సులు, కళా ప్రదర్శనలు,పుస్తక ఆవిష్కరణలు తదితర సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలు ద్వారా ప్రపంచ సాహిత్యం మరియు కళారంగం చరిత్రలో ఈ కార్యక్రమం పలు వరల్ రికార్డులను సొంతం చేసుకోనుందని కవి రామయ్య తెలియ చేసారు.ఈ సందర్భంగా కవి మిత్రులు , పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు

విద్య కమిటీ చైర్మన్‌ను పరామర్శించిన పాఠశాల ఉపాధ్యాయులు

బోనకల్, ఏప్రిల్ 1 (మనం న్యూస్): మండలంలో గోవిందాపురం ఎల్ గ్రామానికి చెందిన ప్రాథమిక పాఠశాల విద్య కమిటీ చైర్మన్ ఎస్.కె మౌలాలి అలియాస్(వెంకయ్యకు) అతను వెన్నుపూస దెబ్బ తినడం వల్ల రెండు కాళ్లు పనిచేయకపోవడంతో వారి కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులకు గురవుతున్న సమయంలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య, ఉపాధ్యాయులు బి వెంకటేశ్వర్లు, బివి ఇబ్రహీం, మోహన్ రావు, పుల్లారావుతో కలిసి అనారోగ్యంతో బాధపడుతున్న మౌలాలిని పరామర్శిం చారు అనంతరం ఎస్ఎంసి చైర్మన్ కు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య మాట్లాడుతూ తమ పాఠశాల అభివృద్ధి కార్యక్రమంలో చాలా ఉత్సాహవంతంగా చురుగ్గా పాల్గొనేవారిని మౌలాలి త్వరగా కోలుకోవాలని సహజీవన విధానంలోకి రావాలని వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ కారంగుల లక్ష్మణ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లల మర్రి శివ నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

టాస్క్ ఆధ్వర్యంలో ఇస్రోను సందర్శించిన ఎస్.బి.ఐ.టి విద్యార్థులు

ఖమ్మం, ఏప్రిల్ 1 (మనం న్యూస్): విద్యార్థుల సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించేందుకు టాస్క్ ఆధ్వర్యంలో 50 మంది ఎస్.బి. ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాల ఈ.సి.ఈ.ఫైనల్ ఈయర్ విద్యార్థులు హైదరాబాద్ లోని జీడిమెట్ల లో గల ఇస్రో ను సందర్శించినట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు.ఈ క్షేత్ర స్థాయి సందర్శనలో సైంటిస్టు డా.ఆర్. శ్రీనివాసరావు విద్యార్థుల కు రాకెట్ల పనితీరు తో పాటు అంతరిక్షం లో ఉపగ్రహాలు,వాటి ఆవిర్భావం,పనితీరు తో పాటుపలు సాంకేతికపరమైన అంశాలపై అవగాహన పెంపొందొచినట్లు ఆయన తెలిపారు.అదేవిదంగా రాకెట్ ప్రయాణం చేసే సందర్భంలో వాతావరణంలో వున్న అనుకూల,ప్రతికూల అంశాలను ఎలా ఎదుర్కోవాలి అన్న అంశం పై కూడా వివరించడం తో పాటు, విద్యార్థులకు వున్న పరిజ్ఞానాన్ని పలు రకాల ప్రశ్నలతో రాబట్టారాన్నారు. ఈ సందర్భం గా ఆయన విద్యార్థులకు పూర్తి స్థాయి అవగాహన కల్పించారన్నారు. కళాశాల సెక్రెటరీఅండ్ కరస్పాండెంట్ డా.జి.ధాత్రీ మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాల వల్ల విద్యార్థుల నైపుణ్యం ఎంతగానో పెంపొందుతుందన్నారు. భవిష్యత్ లో ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ప్రిన్సిపాల్ డా.జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఈ అవకాశాన్ని కల్పించిన టాస్క్ ఖమ్మం,కొత్తగూడెం జిల్లాల రీజినల్ మేనేజర్ పూసల దినేష్,విద్యార్థులకు అవగాహన కల్పించి న ఇస్రో శాస్త్ర వేత్త శ్రీనివాస రావు కు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ గంధం శ్రీనివాస రావు, అకడమిక్ డైరెక్టర్లు ఎ వివి శివ ప్రసాద్,జి. ప్రవీణ్ కుమార్,డా.జి.సుభాష్ చందర్, డా.జె.రవీందర్ బాబు,టి.పి. ఒ.లు ఎన్.సవిత,ఎ మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

100 మందికి పైగా విద్యార్థులు 10/10 సాధించాలి

- పదవ తరగతి పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఇబ్బందులు కలగకూడదు... - కలెక్టర్ శశాంక

మహబూబాబాద్, ఏప్రిల్ 1 (మనం ప్రతినిధి): పదవతరగతి పరీక్షలు రాసే విద్యార్థులలో 100 మందికిపైగా పరీక్షా ఫలితాలలో10/10 గ్రేడ్లు సాధించాలని, పరీక్షలు వ్రాసే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు.శనివారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థుల సౌకర్యాలు పై స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ... 10వ తరగతి పరీక్షలు వ్రాసే దూర ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులకు తప్పని సరిగా ప్రయాణ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు.లేని పక్షంలో స్థానికంగా ఉన్న వసతి గృహాల్లో ఉచిత వసతితో పాటు భోజన సౌకర్యం కల్పించాలన్నారు. అలాగే మండలాల వారీగా హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యతో పాటు ఎంతమంది ఉత్తీర్ణులవుతారు? వారిలో 10 కి 10 ఎంతమందికి వస్తున్నదన్నది అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో కనీసం 100 మందికైనా 10కి 10 సాధించాలని అన్నారు. రెసిడెన్షియల్ గా ఉన్న విద్యార్థులకు వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలన్నారు.వేసవిని దృష్టిలో పెట్టుకొని ప్రయాణించే విద్యార్థులకు ఓ.ఆర్.ఎస్.ద్రావణం ఒక గ్లాసు త్రాగించాలన్నారు.ఈ సమీక్ష సమావేశంలో స్థానిక సంస్థలు అదనపు కలెక్టర్ అభిలాష అభినవ్, విద్యాశాఖ అధికారి రామారావు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ఎర్రయ్య, బిసి వెల్ఫేర్ అధికారి స్వామి, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, ట్రైబల్ వెల్ఫేర్ ఆర్.సి.ఓ.రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

స్రవంతి కుటుంబాన్ని పరామర్శించిన

ఎమ్మెల్యే రెడ్యా నాయక్

మరిపెడ, ఏప్రిల్ 1 (మనం న్యూస్): అబ్బాయిపాలెం గ్రామ శివారు బోడతండలో గుండెపోటుతో మరణించిన 13 ఏళ్ల చిన్నారి బోడ స్రవంతి కుటుంబాన్ని డోర్నకల్ శాసనసభ్యులు డి.యస్ రెడ్యా నాయక్ పరామర్శించారు. శనివారం బోడతండలో కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా స్రవంతి తల్లిదండ్రులను ఆయన ఓదార్చారు. మృతి చెందిన కారణాలను తెలుసుకున్నారు. వారి వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు,మాజీ ఎంపీపీ గుగులోతు వెంకన్న, బి ఆర్ ఎస్ నాయకులు రాంబాబు, అబ్బాయిపాలెం బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు నారంరెడ్డి వెంకటరెడ్డి, గ్రామ సర్పంచ్ జినక మణి ఇద్దయ్య, ఉప సర్పంచ్బొడ రమేష్,నాయకులు జిన్నా బిక్షం, కురియాల వీరస్వామి, వెంకటప్పయ్య, రామోజీ, వినోద్, మంచ్యా నాయక్, తదితరులు ఉన్నారు.

గొర్రెల పంపిణీ పథకం అమలులో క్రియాశీలక పాత్ర పోషించాలి

-వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

-వివిధ అంశాలపై కలెక్టర్లకు మార్గనిర్దేశం చేసిన సీ.ఎస్.

నిజామాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 01(మనం న్యూస్) : గొర్రెల పంపి ణీ పథకం అమలులో కలెక్టర్ లు క్రియాశీలక పాత్ర పోషించాలని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ సూచించారు. శనివారం సాయంత్రం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లతో వివిధ అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి నిర్వహించిన సమీక్షలో పాల్గొన్న సందర్భంగా మంత్రి గొర్రెల పంపిణీ పథకం పై పలు సూచనలు చేశారు. ఇప్పటికే యాభై శాతం మందికి గొర్రెల పంపిణీ పూర్తయిందని, మిగతా లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారని మంత్రి తెలిపారు. 2017 లో ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ.నెం.52 నిబంధనలనే అనుసరిస్తూ ఈ పథకాన్ని అమలు చేయాలని సూచించారు. ఇంకనూ ప్రభుత్వం ఏవైనా కొత్త నిబంధనలను అమలు చేయదలిస్తే, వాటికి సంబంధించిన మార్గదర్శకాలు అందిస్తామని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి మేలు రకానికి చెందిన గొర్రెలు కొనుగోలు చేయడానికి సమర్థులైన జిల్లా అధికారుల సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గొర్రెల రవాణా, వాటికి బీమా, దాణా, జియో ట్యాగింగ్ తదితర అంశాలను పశుసంవర్ధక శాఖ అధికారులు పకడ్బందీగా నిర్వహించేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ఈ పథకాన్ని ఇదివరకు అమలు చేసిన అనుభవం ఉన్నందున ప్రస్తుతం మరింత మెరుగైన రీతిలో గొర్రెల పంపిణీకి ఏర్పాట్లు చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి డబుల్ బెడ్ రూమ్ పథకంతో పాటు కంటి వెలుగు, ఆరోగ్య మహిళా, జీ.ఓ నెం.లు 58 , 59 , 76, 118 అమలు, తదితర అంశాల ప్రగతిని సమీక్షిస్తూ కీలక సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఆరోగ్య మహిళా కార్యక్రమం, కంటి వెలుగు శిబిరాలను విరివిగా సందర్శిస్తూ, క్షేత్రస్థాయిలో ఇవి మరింత సమర్ధవంతంగా అమలు జరిగేలా చూడాలన్నారు. కంటి వెలుగు శిబిరాలు విజయవంతంగా కొనసాగుతున్నాయని, నిజామాబాద్ జిల్లాలో వంద శాతం అద్దాల పంపిణీ జరిగిందని సీ.ఎస్ జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. కంటి వెలుగు శిబిరాలను క్రమం తప్పకుండా సందర్శిస్తూ పకడ్బందీగా పర్యవేక్షిస్తున్నామని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సీ.ఎస్ దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, చిత్రామిశ్రా, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం నీడలో చెర్ల అంకిరెడ్డిపల్లి

-సమస్యలిట్ల.... పరిష్కారం చూపరెట్ల..

-ఇదేనా పల్లె ప్రగతి

-జాతీయ జెండాకు, మహనీయులకు తీరని అవమానం

-ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మోక్షమెప్పుడో

చిన్నకోడూరు, ఏప్రిల్ 01, మనం న్యూస్ః పల్లెలే దేశానికి పట్టుగొమ్మలు.. పల్లెలు అభివృద్ధి చెందితేనే అన్నింటా ముందుకు పోతామంటారు. కానీ గ్రామాల అభివృద్ధిని అటు ప్రభుత్వం, ఇటు ప్రజాప్రతినిధులు గాలికి వదిలేయడంతో నిర్లక్ష్యం నీడలో గ్రామాలు సావాసం చేస్తున్నాయి. రోడ్లు, మురికి కాలువలు ఇతరత్రా వసతులు లేక ఆ గ్రామ ప్రజలు తీవ్ర అవస్థలతో అల్లాడుతున్నారు. ఆ గ్రామమే మండలంలోని చెర్ల అంకిరెడ్డిపల్లి. అధికారులు, పాలకుల నిర్లక్ష్యం చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామ ప్రజలకు శాపంగా మారింది. మురుగునీటి వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో ఎక్కడికక్కడ మురుగునీరు నిలిచిపోయింది. దోమల బెడద ఎక్కువై గ్రామ దళిత కాలనీ ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. గ్రామంలో సిసి రోడ్లు, వీధి దీపాలు సరిగా లేకపోవడంతో నిత్యం ఇబ్బందులు తప్పడం లేదు. గ్రామంలోని సమస్యలను పరిష్కరించాలంటూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎప్పుడో వేసిన మురికి కాలువలు సామర్థ్యానికంటే తక్కువగా ఉండడం, డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయకపోవడం

తో మోరీలలో నీళ్లు నిలిచి దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో విష పురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇండ్ల మధ్య మురుగునీరు నిలిచిపోవడంతో తిండి తినేందుకు కూడా ఇబ్బందులు పడుతున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మంచినీటి ట్యాంకు పక్కనే మురుగు, చెత్త పేరుకుపోవడంతో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు. సిసి రోడ్లు వేయకపోవడంతో పాలన తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. చిన్నపాటి వర్షాలకే రోడ్లన్నీ బురదమయంగా మారి రాకపోకలకు ఇబ్బందిగా ఉందంటున్నారు. గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తరలించకపోవడంతో సాక్షాత్తు గ్రామపంచాయతీ ముందే చెత్త దర్శనమిస్తుంది. గ్రామంలోని మూలవాగులో పెద్ద మొత్తంలో చెత్తను వేస్తున్నారు. లక్షల రూపాయలు వెచ్చించి ట్రాక్టర్ కొనుగోలు చేసినా చెత్త తరలింపులో మాత్రం ఫలితం శూన్యం. ఇంటింటా చెత్త సేకరణ విషయం అటుంచితే సాక్షాత్తు గ్రామ పంచాయతీలోనే చెత్త పేరుకుపోయింది. పంచాయతీ ఆఫీస్‌లోని చెత్తను తొలగించలేని అధికారి అధికారా, పాలక వర్గం ఇక గ్రామంలో పేరుకుపోయిన సమస్యలను ఏవిధంగా పట్టించుకుంటున్నారో ఇట్టే అర్థమవుతుంది.

-ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మోక్షమెప్పుడో

గ్రామంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు మోక్షం ఇంకెన్నాళ్లో తెలియని పరిస్థితి. నిర్మాణం కోసం ఇప్పటికి రెండుసార్లు కొబ్బరి కాయ కొట్టినా పనులు మాత్రం ఆవగింజంత ముందుకు సాగలేదు. త్వరగా పనులు మొదలుపెట్టి కమ్యూనిటీ హాల్‌ను వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు.

-సిసి రోడ్లు ఎప్పుడు పోస్తారో...

గ్రామంలో కొన్ని వీధుల్లో మాత్రమే సిసి రోడ్లను పోసి మిగతా వీధులను అలాగే వదిలిపెట్టారు. మొన్నటికి మొన్న కమ్యూనిటీ హాల్ శంకుస్థాపనకు మంత్రి హరీష్‌రావు వెళ్లే దారిలో సిసి రోడ్లను పోసి అప్పటికప్పుడు మమ అనిపించారని, మిగతా రోడ్లను మాత్రం వేయడం మర్చిపోయారంటూ ఆరోపణలు వస్తున్నాయి.



-మహనీయులకు అవమానం

దేశంకోసం తమ సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల చిత్రపటాలకు గౌరవం ఇవ్వకుండా గ్రామపంచాయతీలో మూలన పడేసారు. అంబేద్కర్, మహాత్మాగాంధీ, ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలను మాకెందుకు... వీళ్లగురించి.... అని అనుకున్నారేమో కానీ కించిత్ గౌరవ మర్యాదలు లేకుండా మూలన పెట్టారు. జాతీయ జెండాకు సైతం గౌరవం ఇవ్వక గ్రామ పంచాయతీలో కింద పడేసిమరుగుదొడ్ల తలుపుల హ్యాంగర్లలో పెట్టారు. ఈ విషయంపై అధికారులు, పాలకవర్గంపై ఎలాంటి చర్యలు తీసుకుంటారో చూడాలి.

-పాఠశాలలో సమస్యల తిష్ట

గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సమస్యలు తిష్టవేశాయి. విద్యాసంవత్సరం ముగుస్తున్నా నేటికీ విద్యార్థులకు టాయిలెట్‌లు లేవు. కిచెన్ షెడ్ నిర్మాణం సరిగా లేక దాన్ని ఎవరూ పట్టించుకోకపోవడంతోపిచ్చిమొక్కలమధ్య దిష్టిబొమ్మల మధ్య దర్శనమిస్తుంది. తరగతి పక్కనే మధ్యాహ్న భోజనానికి వంటవండుతుం డడంతో నిత్యం పొగతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.పాఠశాలకు కాంపౌండ్ వాల్ లేకపోవడంతోరాత్రిసమయంలో మద్యం సేవించి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగామారుస్తున్నారని పాఠశాలసిబ్బంది తెలిపారు. 40 మంది విద్యార్థులున్న ఈ పాఠశాలలో ఏడుగురు సిబ్బంది ఉండగా హెచ్ఎం పోస్ట్ ఖాళీగా ఉంది.

-ఫోన్‌కు స్పందించని పంచాయతీ కార్యదర్శి

గ్రామపంచాయతీ సమస్యలకు సంబంధించి పంచాయతీ కార్యదర్శికి ఫోన్ చేయగా సెక్రటరీ ఫోన్‌కు స్పందించలేదు. సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంపైఅధికారులు, పాలకులు దృష్టిసారించి సమస్యల పరిష్కారానికికృషిచేస్తారోలేదోతెలియాలంటేవేచి చూడాలి.

ఒత్తిడిలేకుండా పరీక్ష రాసే విధంగా ఏర్పాట్లు చేపట్టాలి: కలెక్టర్

సూర్యాపేట ఏప్రిల్ 01 మనం ప్రతినిధి: ఈ నెల 03 నుండి నిర్వహించబోయే పదవ తరగతి పరీక్షకు విద్యార్థులు ఏలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన వాతవరణంలో పరీక్షను రాసే విధంగా చర్యలను చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో వెబెక్స్ ద్వారా పదవ తరగతి పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... పరీక్ష కేంద్రాలలో సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని, పరీక్ష రాసేందుకు వీలుగా డ్యూయల్ డెస్క్‌లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అన్ని మౌళిక సధుపాయాలు, మంచినీరు, విద్యుత్, వైద్య సేవలు, వంటివి ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 12,386 మంది పరీక్షకు హాజరవుతారని, మొత్తం 69 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలకు ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించవద్దని కలెక్టర్ ఎస్ వెంకట్రావు సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాలను ఆర్డీఓలు, తహసిల్దార్, ఎంపిడిఓలు పరిశీలించాలన్నారు. సమావేశంలో అధనపు కలెక్టర్ హేమంత్ కేశవ్, మోహన్‌రావు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజాన్ని ప్రభావితం చేసే శక్తివంతులు సాహితీవేత్తలే

- వారాల ఆనంద్‌కు కేంద్ర సాహిత్య అవార్డు రావడం జిల్లాకు గర్వకారణం

- మంత్రి గంగుల కమలాకర్

కరీంనగర్ బ్యూరో, ఏప్రిల్ 1 (మనం న్యూస్): సమాజాన్ని అమితంగా ప్రభావితం చేయగల శక్తివంతులు సాహితీవేత్తలేనని బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖా మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం అందుకున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ప్రముఖ కవి, రచయిత, విశ్లేషకులు వారాల ఆనంద్ కు జిల్లా యంత్రాంగం తరపున ఏర్పాటుచేసిన పౌర సన్మానం కార్యక్రమంలో మంత్రి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సాహిత్య అకాడమీ అనువాద

పురస్కారం వారాల ఆనంద్ కు రావడం జిల్లాకే గర్వకారణమన్నారు. మూల రచయిత యొక్క కవితాత్మను, భావాలను పాఠకుల మనస్సుకు హత్తుకునేలా చేరవేసిన గొప్ప రచయిత, అనువాదకుడు వారాల ఆనంద్ అని కొనియాడారు. వారాల ఆనంద్ కవిత్వాన్ని చదవడం, అధ్యయనం చేయడం తన జీవితంలో ఒక అంతర్భాగంగా చేసుకున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం పొందడం ద్వారా కరీంనగర్ జిల్లా ఖ్యాతిని వారాల ఆనంద్ జాతీయ స్థాయిలో నిలిపినందుకు గర్వకారణంగా ఉందన్నారు. దేశ ప్రధానిగా పనిచేసి దేశ ఆర్థిక మూలాలను మలుపు తిప్పిన ఆర్థికవేత్త పివి.నరసింహారావు కరీంనగర్ గడ్డ మీదే పుట్టారని గుర్తు చేశారు. పివి కూడా కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కారం పొందారని, ఆ వారసత్వాన్ని ఆనంద్ కొనసాగించడం గర్వంగా ఉందని ప్రశంసించారు. ఈ సందర్భంగా కరీంనగర్ సాహిత్యానికి ఒక వేదిక ఏర్పాటు చేసే ఆలోచనతో ఉన్నామని, దానిలో భాగంగా త్వరలోనే భూమి పూజ చేసి సాహితీ మందిరం నిర్మించి, కవులను సత్కరించుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి వారాల ఆనంద్‌ను ఘనంగా సత్కరించి జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రం అందించారు. జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ వారాల ఆనంద్ తన మనసుతో తాను మమేకమై అనువాద సాహిత్యంలో కృషి చేస్తున్నారని, ఆ పరంపరలోనే ఆకుపచ్చ కవితలు అనువదించి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు పొందడం ద్వారా కరీంనగర్ జిల్లా, రాష్ట్ర గౌరవం పెంపొందించడం గర్వకారణంగా ఉందని ప్రశంసించారు. కేంద్ర సాహిత్య అకాడమీ అనువాద పురస్కార గ్రహీత, ప్రముఖ తెలుగు కవి వారాల ఆనంద్ మాట్లాడుతూ సొంత ఊర్లో సత్కారం పొందడం గర్వంగా ఉందన్నారు. కరీంనగర్ గడ్డకు ఉన్న శక్తి సాహిత్యమని, పివి.నరసింహారావు, సి.నారాయణ రెడ్డి, బాబురెడ్డి, తోట వైకుంఠం, రాజన్ బాబు, ముద్దసాని రామ్ రెడ్డి వారు పుట్టిన గడ్డ కరీంనగర్ జిల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ సునీల్ రావు, అదనపు కలెక్టర్లు గరిమ అగర్వాల్, శ్యాంప్రసాద్ లాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, సాహితీ గౌతమి కార్యనిర్వాహక అధ్యక్ష, కార్యదర్శులు గాజుల రవీందర్, నంది శ్రీనివాస్, ఎస్సారార్ కళాశాల ప్రిన్సిపల్ కల్వకుంట రామకృష్ణ, ప్రముఖ తమిళ కవి వీర రాఘవన్ , కవులు, సాహితివేత్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

-ప్రపంచ ఆరోగ్య దినోత్సవ సందర్భంగా సైకిల్ ర్యాలీ

-జిల్లా జడ్జి సునీత కుంచాల

నిజామాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 01 (మనం న్యూస్): మారిన ప్రస్తుత సామాజిక పరిస్థితుల నేపథ్యంలో ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాల పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా జడ్జి సునీత కుంచాల హితవు పలికారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రజలకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకు శనివారం ఉదయం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ల సంయుక్త ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. జిల్లా కోర్టు నుండి ప్రారంభమైన ఈ ర్యాలీ ప్రధాన వీధుల గుండా పులాంగ్ చౌరస్తా వరకు కొనసాగి, తిరిగి అదే మార్గంలో కోర్టు కాంప్లెక్స్ వద్దకు చేరుకుంది. జిల్లా సెషన్స్ జడ్జితో పాటు అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్, ఇతర న్యాయమూర్తులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, వివిధ సంఘాల ప్రతినిధులు, విద్యార్థిని విద్యార్థులు, యువకులు సైకిల్ ర్యాలీలో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల మాట్లాడుతూ, నేటి రోజుల్లో అనేక మంది వ్యాయామానికి దూరంగా ఉంటున్నారని అన్నారు. సరైన పోషకాహారాన్ని తీసుకోకుండా జంక్ ఫుడ్ వైపు మొగ్గు చూపుతున్నారని, నడకను తగ్గించేశారని తెలిపారు. ఈ పరిణామాలు ఆరోగ్యాలపై దుష్ప్రభావం చూపుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. మన నిత్య జీవితంలో తారసపడే వారిలో అనేకమంది ఏదో ఒక అనారోగ్య సమస్యతో సతమతం అవుతున్నారని అన్నారు. ఇదివరకు ఎక్కడికి వెళ్లాలన్న సైకిల్ విరివిగా వాడేవారని, ఆరోగ్య సాధనకు ఇది ఎంతగానో దోహదపడేదని జిల్లా జడ్జి గుర్తు చేశారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆరోగ్య పరిరక్షణ ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. అదనపు కలెక్టర్ బి.చంద్రశేఖర్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రతి ఒక్కరూ పని ఒత్తిడికి లోనుకావాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు మారిన ఆహారపు అలవాట్లు అనారోగ్యాల బారిన పడేలా చేస్తున్నాయని అభిప్రాయపడ్డారు. ఇటీవల కాలంలో వయసుతో సంబంధం లేకుండా అనేకమంది గుండెపోటుకు గురై అకస్మాత్తుగా ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఆందోళనకరంగా పరిణమించాయని అన్నారు. ఆరోగ్యకర జీవనాల కోసం ప్రతి ఒక్కరు క్రమబద్ధమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సూచించారు. ఆరోగ్యాల పట్ల తగిన జాగ్రత్తలు పాటిస్తూ, యోగా, నడక, వ్యాయామాలకు తప్పనిసరిగా సమయం కేటాయించాలని హితవు పలికారు. ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థతో కలిసి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ ర్యాలీలో అదనపు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, సీనియర్ సివిల్ జడ్జిలు పద్మావతి, శ్రీకాంత్ బాబు, జూనియర్ సివిల్ జడ్జిలు భవ్య, సౌందర్య, గిరిజ, రాష్ట్ర బార్ అసోసియేషన్ సభ్యుడు రాజేందర్ రెడ్డి, సైక్లింగ్ అసోసియేషన్ ప్రతినిధి విజయ్ కుమార్, రోటరీ క్లబ్ ప్రతినిధి సతీష్ షా, సీనియర్ న్యాయవాదులురాజ్ కుమార్‌సుబేదార్,ఆశ నారాయణ, భాస్కర్,కోర్ట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్

-అధ్యక్షతన ప్రవేశపెట్టిన రూ.50 కోట్ల అంచనా బడ్జెట్..

-ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు...

ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ

వికారాబాద్ ఏప్రిల్01 మనం న్యూస్ వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ గారి అధ్యక్షతన ఈరోజు రూ.50 కోట్ల పైచిలుకు అంచనా బడ్జెట్ ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ బడ్జెట్ ను కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కిందిస్థాయి వరకు చేరేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కృషి చేయాలని కోరారు.బడ్జెట్ సమావేశం అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ గారు మీడియాతో మాట్లాడుతూ ఈరోజు మున్సిపల్ కౌన్సిల్ హాల్లో కౌన్సిల్ సభ్యులు అందరూ ఏకగ్రీవ తీర్మానంతో 2023 – 24 సంవత్సరానికి గాను రూ.50 కోట్ల 39 లక్షల 32వేల అంచనా బడ్జెట్ ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. ఈ బడ్జెట్ ను ఏకగ్రీవంగా ఆమోదించిన కౌన్సిల్ సభ్యులు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈ బడ్జెట్ లో పన్నుల రూపంలో వచ్చేవి రూ.9 కోట్ల 54 లక్షలు అని అంచనా వేయడం జరిగింది. అలాగే నాన్ టాక్సెస్ రూ.9 కోట్ల 75 లక్షల 32 వేలు, డిపాజిట్లు, లోన్ ల రూపంలో వచ్చేవి రూ.90 లక్షలు, గ్రాంట్స్ రూ.30 కోట్ల 20 లక్షల గ్రాంట్స్ రావచ్చునని అంచనా వేయడం జరిగిందని చైర్ పర్సన్ గారు తెలిపారు. ఈ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శంషాద్ బేగం, కమిషనర్ శరత్ చంద్ర, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నిజామాబాద్

పెద్ద చెరువులో పడి మహిళ మృతి

చేర్యాల, ఏప్రిల్ 01, మనం న్యూస్ః చేర్యాల పట్టణ కేంద్రంలోని పెద్ద చెరువులో పడి మహిళ మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కొత్త దొమ్మాటకు చెందిన చింతల కలవ్వ (43) ఇటీవల కూలీ పనికి వెళ్లగా చెట్టుకొమ్మ తన తలపై భాగంలో పడడంతో అనారోగ్యానికి గురై ఇంటి వద్దనే ఉంటుంది. దీంతో మనస్థాపం చెందిన కలవ్వ శుక్రవారం ఇంటి వద్ద పెన్షన్ తీసుకొస్తానని చెప్పి చేర్యాల పెద్ద చెరువులో పడి మృతి చెందింది. శనివారం స్థానికులు గమనించి చేర్యాల పోలీసులకు సమాచారం అందించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని కుటుంబీకులకు అప్పగించారు. మృతురాలికి భర్త, కూతురు, కుమారుడు ఉన్నారు.

పది పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- ఎంఈఓ మొగుల్ల నర్సింహారెడ్డి

చేర్యాల, ఏప్రిల్ 01, మనం న్యూస్ః ఏప్రిల్ 3వ తేదీ నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు చేర్యాల మండల కేంద్రంలో అన్ని పరీక్షకేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈఓ నర్సింహారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9ః30 గంటల నుండి మధ్యాహ్నం 12ః30 గంటల వరకు పదవ తరగతి పరీక్షలు జరుగుతాయని తెలిపారు. స్థానిక బాలుర పాఠశాలలో 194, జెడ్పిహెచ్ఎస్ బాలికల ఉన్నత పాఠశాలో 182, సోషల్ వెల్ఫేర్ స్కూల్లో 210, తెలంగాణ మోడల్ స్కూల్లో 221 మందితో మొత్తంగా 807 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. పరీక్ష నిర్వహణ కేంద్రాల్లో విద్యార్థులకు మంచినీరు, విద్యుత్ సౌకర్యం కల్పి ంచడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకొని ప్రశాంతంగా పరీక్షలు రాయలని సూచించారు.

బాధిత కుటుంబానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ చేయూత

- చక్రధర్‌గౌడ్‌కు కుటుంబ సభ్యుల ధన్యవాదాలు

మిరుదొడ్డి, ఏప్రిల్ 01, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల కేంద్రంలో ఇటీవల మరణించిన ఎల్లగోని అంజయ్యగౌడ్ కుటుంబానికి ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ అండగా నిలిచింది. అంజయ్యగౌడ్ కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిన గ్రామస్తులు ఈ విషయాన్ని ఫార్మర్స్ ఫస్ట్ ఫౌండేషన్ ఛైర్మన్ చక్రధర్‌గౌడ్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈమేరకు చక్రధర్ గౌడ్ స్పందించి ఫౌండేషన్ ప్రతినిధుల ద్వారా శుక్రవారం ఆర్థిక సాయం చే యాలని సూచించగా, ఫౌండేషన్ ప్రతినిధులు అంజయ్యగౌడ్ కుటుంబానికి రూ. 50 వేల ఆర్థిక సాయం అందించి చేయూతనందించారు. ఈ సందర్భంగా అంజయ్యగౌడ్ కుటుంబీకులు మాట్లాడుతూ తమ కుటుంబ పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమకు చక్రధర్ గౌడ్ చేయూతనందించడం పట్ల చక్రధర్‌గౌడ్‌కు ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. కష్టకాలంలో ఆదుకున్న తమకు ఎల్లప్పుడూ తాము అండగా నిలుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ కులస్తులు నే రెళ్ల పరశురాములు, ప్రభాకర్, మల్లేశం, అజయ్, గోపి, బీజేపి నాయకులు దేవరాజు, మల్లేశం, స్వామి, శ్రీనివాస్, సదానందం, లింగం, రాములు, మహేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

సాటి మనిషికి సాయం చేయడంలోనే నిజమైన సంతోషం

మిరుదొడ్డి, ఏప్రిల్ 01, మనం న్యూస్ః ప్రతి ఒక్కరు సాటి వారికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని డా. సాయబ్‌హుస్సేన్ అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని మిరుదొడ్డి మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని అందె, కొండాపూర్, కాసులాబాద్ గ్రామ ముస్లింలకు నిత్యావసర సరుకులతో పాటు చీర అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సాటి వారికి సాయం చేయాలని సూచించారు. రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదరులకు సహాయం చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మౌలానా, జాకీర్ హుస్సేన్‌తోపాటు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

ఎవరు వస్తే నాకేంటి..

- నా కాంప్లెక్స్ నా ఇష్టం
- మున్సిపల్ అధికారులను లెక్కచేయని కాంప్లెక్స్ యజమాని
- అసలు అనుమతే లేదు
- చర్యలు తప్పవు
- ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్

ఆర్మూర్, ఏప్రిల్ 1: (మనంన్యూస్): ఆర్మూర్ పట్టణంలోని మున్సిపల్ పరిధిలో గల మామిడిపల్లి చౌరస్తా వద్ద మున్సిపల్ అనుమతి లేకుండా అక్రమంగా కాంప్లెక్స్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఎవరు వస్తే నాకేంటి.... నా కాంప్లెక్స్ నా ఇష్టం.... మున్సిపల్ అధికారులను లెక్కచేయని కాంప్లెక్స్ యజమాని.... అసలు అ నుమతే లేదు... అక్రమ నిర్మాణం చేపడుతున్న కాంప్లెక్స్‌పై శాఖా పరమైన చర్యలు తీసుకో వడం జరుగుతుందని ఆర్మూర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ప్రసాద్ చౌహాన్ హెచ్చరించారు. గత మూడు నెలల నుంచి నిర్మాణ పనులు కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నా రు.మామిడిపల్లి చౌరస్తా వద్ద లైఫ్ ఆసుపత్రి పక్కన మున్సిపల్ అనుమతి లేకుండా కాంప్లెక్స్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అనుమతి లేకుండా నిర్మాణ పనులు కొనసాగుతున్నట్లు టౌన్ ప్లానింగ్ అధికారులకు తెలిసిన ఏలాంటి చర్యలు తీసుకోవడం లేదు. వాస్తవానికి కాంప్లెక్స్ ను నిర్మించాలంటే టీఎస్ బిపాస్ లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇంజనీరింగ్ అధికారులు నిర్మాణం చేసే స్థలాన్ని, మ్యాప్ ను పరిశీలిస్తారు. దరఖాస్తు చేసుకున్న విధంగా నిర్మాణ పనులు చేయడానికి మ్యాప్ ను అందజేస్తే అధికారులు పరిశీలించి అన్ని సక్రమంగా ఉన్నట్లయితే ఆమోదానికి పంపిస్తారు. ఆ తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారు లు పరిశీలించిన తర్వాత చివరగా మున్సిపల్ కమిషనర్ ఆమోదం తెలుపుతారు. ఇంటి నిర్మాణానికి అనుమతి పొందిన తర్వాత పనులను ప్రారంభించాల్సి ఉంటుంది. అయితే మామిడిపల్లి చౌరస్తా వద్ద నిర్మిస్తున్న కాంప్లెక్స్ నిర్మాణానికి ఎలాంటి మున్సిపల్ అనుమతులు లేకున్నా శరవేగంగా పనులు కొనసాగుతున్నాం ఖి. అయితే కాంప్లెక్స్ ను నిర్మించే వారు తమకు అన్ని అనుమతులు ఉన్నాయంటూ కాంప్లెక్స్ యజమాని మున్సిపల్ కార్పొరేషన్ అధికారుల కు తప్పుడు సమాచారం అందజేస్తున్నారు. శనివారం మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారుల సూచన మేరకు మున్సిపల్ సిబ్బంది అనుమతి లేకుండా నిర్మిస్తున్న కాంప్లెక్స్ వద్దకు వెళ్లి అక్రమంగా చేస్తున్న నిర్మాణ పనులను నిలిపివేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది చెప్పి వెళ్లిన తర్వాత తిరిగి యధావిధిగా నిర్మాణ పనులు కొనసాగాయి. ఇష్టం వచ్చినట్టు నిబంధనలకు విరుద్ధంగా కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టి భవిష్యత్తులో ప్రమాదం జరిగే విధంగా ఆస్కారం ఉంటుందని పలువురు భావిస్తున్నా రు. ఏ ఒక్కరి మాటను అర్థం చేసుకోకుండా యజమాని మాత్రం తన పనులను శరవేగంగా పనులు చేపట్టి ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తు న్నాడని పలువురు భావిస్తున్నారు. అంతేకాకు ండా మున్సిపల్ అధికారులు కూడా లేక చేయ కుండా ఎంతో ధీమాగా నియమాన పనులు చేపడుతున్నాడు అంటే ఆయన వెనుకాల ఎవరో రాజకీయ నాయకుల అండ ఉన్నట్టు స్పష్టంగా అర్థమవుతుంది. ఈ రాజకీయ అండ ఉన్నప్పటికీ నిబంధనలకు విరుద్ధంగా నేను మనం చేపట్టి భవిష్యత్తులో ప్రజల జీవితాలతో చెలగాటం ఆడడం సరికాదని పలువురు మండిపడుతున్నారు. అదేవిధంగా మున్సిపల్ అధికారుల నిబంధనలను విరుద్ధంగా వెళుతున్న కాంప్లెక్స్ యజమానిపై ఎలాగైనా చర్యలు తీసుకోవాలని కాంప్లెక్స్ నిర్మాణం జరుగుతున్న ఇరువైపులా ఉన్న స్థానికులు ఆరోపిస్తున్నారు.

పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

నంగునూరు, ఏప్రిల్ 01, మనం న్యూస్ః విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాజ్‌గోపాల్‌పేట ఎస్ఐ రాజు గౌడ్ అన్నారు. శనివారం మండల పరిధిలోని ముగ్దంపూర్‌లో శృతి పూలే ఫౌండేషన్ వ్యవస్థాపకులు, న్యాయవాది ఉప్పర మల్లేశం ఆర్థిక సాయంతో ఉన్నత పాఠశాల పదవతరగతి విద్యార్థులకు ఆంగ్ల నిఘంటువులు, పరీక్ష అట్టలు, పెన్నులు అందించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు కత్తుల లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎస్ఐ మాటాల్డుతూ విద్యార్థులు తమకు అందివచ్చిన అవకాశాను సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు పొందాలని సూచించారు. దాతలు అందించే సాయంతో ఉన్నత చదువులు చదివి జీవితంలో స్థిరపడిన తర్వాత పదిమందికి సాయపడే స్థాయికి ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రంగారెడ్డి, న్యాయవాదులు సిద్దమల్ల రాజేష్, మార్కండ్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

- ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేతులు మిన్న

ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు గొప్పవని నంగునూరు జెడ్పిటిసి తడిసిన ఉమాదేవి అన్నారు. శనివారం బద్దిపడగ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు శృతిపూలే ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉప్పర మల్లేశం ఆర్థిక సాయంతో ఆంగ్ల నిఘంటువులు, పరీక్ష అట్టలు, పెన్నులు అందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జెడ్పిటిసి మాట్లాడుతూ దాతలు అందించే సాయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని సామాజిక సేవా దృక్పథం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఎడ్ల జ్యోత్స్న, న్యాయవాదులు సిద్దమల్ల రాజేష్ , మర్కంటి శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిద్దిపేట

ఎస్ఎస్‌సి పరీక్షల ఏర్పాట్లు పూర్తి

ఆర్మూర్ ఏప్రిల్ 1 (మనం న్యూస్): ఈ నెల 3 వ తేదీ నుండి 13 వ తేదీ వరకు జరగబోయే ఎస్ ఎస్ సి పరీక్షల నిర్వాహణ కు మండలంలో 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది, మొత్తం1955 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరు కాబోతున్నారు ర అన్ని కేంద్రాల్లో సి ఎస్. డివో.లను నియమించడం జరిగింది,121 మంది ఇన్విజిలేటర్స్ ను నియమించడం జరిగింది, అని ఎంఈఓ రాజ గంగారం అన్నారు పరీక్ష ల నిర్వాహణ కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగింది.పరీక్ష సమయం...ఉదయం 9:30 నుండి మధ్యాహ్నం 12:30 వరకు ఉంటుంది ,సైన్స్ పరీక్ష రోజు 10 తారీకు ఏప్రిల్ రోజు మాత్రం 12:50 వరకు ఉంటుంది. కావున విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు గంట ముందు చేరుకొ నే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని ఆర్మూర్ ఎంఈఓ రాజు గంగారం విజ్ఞప్తి చేశారు

ప్రజల ఆరోగ్యం, అభివృద్ధి మా లక్ష్యం

- కాంగ్రెస్ నాయకుడు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి

బోధన్ ఏప్రిల్ 01,(మనం న్యూస్): ప్రజలు దోమ కాటుతో వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ దోమతెరలు వాడాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కెప్టెన్ కరుణాకర్ రెడ్డి అన్నారు. శనివారం బోధన్ నియోజకవర్గంలో దోమతెరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా బోధన్ పట్టణంలోని నిజామియా ఉన్నత పాఠశాల మరియు దారుల్ ఉలూమ్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులందరికీ దోమతెరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కెప్టెన్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ బోధ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి దోమతెరలు చేరవేస్తామని, ఇప్పటివరకు 50,000 వేల దోమతెరలు పంపిణీ చేశామని, లక్ష దోమతెరలు పంపిణీ చేయాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని తెలిపారు. యువకులందరికి హెల్మెట్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవ కార్యక్రమాలతో ముందుకు వస్తామని, నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం,అభివృద్ధియే తమకు ముఖ్యమని తెలిపారు. ఆయన వెంట మాజీ ఎంపిపి భాస్కర్ రాజ్,మాజీ కౌన్సిలర్ ఫయాజుద్దీన్,కాజాఖలీల్‌ఉల్లా,రాజగుప్త,ఒడ్డెన్న,మాజిద్ ఖాన్, షాకిర్,కౌన్సిలర్ సమీర్, సనా పటేల్, యాసీన్, మోసిన్, కరుణన్న యువసేన నాయకులు రాజశేఖర్, వాగ్మారె ప్రకాష్,తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన ఏ ఒక్క హామీని బిఆర్ఎస్ పార్టీ నెరవేర్చలేదు

బోధన్ ఏప్రిల్ 01, (మనం న్యూస్) నిజామాబాద్ ఎంపీ అరవింద్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే బిఆర్ఎస్ నాయకులు కనీస అవగాహనా లేకుండా ప్లెక్సీలు పెట్టడం హాస్యాస్పదంగా ఉందని బిజెపి నాయకుడు వడ్డి మోహన్ రెడ్డి అన్నారు. శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతు బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. నిరుద్యోగులకు. నిరుద్యోగ భృతి ఇస్తామని ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ మండల అధ్యక్షుడు కమలాకర్, సంతోష్ , నాగేపూర్ సొసైటీ చేర్మన్ శైలేష్ కుమార్, సీనియర్ నాయకులు నర్సింగ్ ముదిరాజ్ ,నారాయణ రెడ్డి, మోకాన్ పల్లి మాజీ సర్పంచ్ పీ జనార్దన్ తదితరులు పాల్కొన్నారు.

పార్లమెంట్లో సభ్యత్వం రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం

భీంగల్ ఏప్రిల్ 1(మనం న్యూస్) ఏఐసీసీ ఆదేశాల మేరకు పిసిసి పిలుపుమేరకు ఈరోజు భీంగల్ మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి అధ్యక్ష తన ముఖ్యఅతిథిగా జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షు లు విక్కీ యాదవ్ ఆధ్వర్యంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది .కేంద్ర ప్రభుత్వం రాహుల్ గాంధీ పై కుట్రపూరితంగా పార్లమెంటు సభ్యత్వం రద్దు చేయడం అనేది ప్రజాస్వామ్యాన్ని కూని చేయడమే రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఏదైతే 3500 కిలోమీటర్లు పాదయాత్ర చేసి ప్రజల్లో రాహుల్ గాంధీ పై ఉన్న ప్రజాభిమానం చూసి తట్టుకోలేని మోడీ ప్రభుత్వం కోర్టులను ప్రభావితం చేసి 2019 ఎలక్షన్ ప్రచారంలో కర్ణాటక రాష్ట్రంలో ప్రచారంలో భాగంగా బ్యాంకులను కొల్లగొట్టి విదేశాలకు పారిపోయిన నీరవ్ మోడీ,లలిత్ మోడీ దొంగలందరి పేర్లు మోడీ అని మాట్లాడిన మాటల పై కేసు నమోదు చేయించి ఒక చిన్న కేసులో రెండు సంవత్సరాల జైలు శిక్ష విధించడం ఒక చిన్న జిల్లాస్థాయి సెషన్ కోర్టు తీర్పును ఆసరాగా చేసుకుని 30 రోజుల్లో పైకోర్టుకు ఆపిల్ కు వెళ్ళవచ్చు అని తీర్పుని ఇవ్వడం పైకోర్టుకు వెళ్లే అవకాశం ఉన్న ఆ తీర్పు వచ్చే వరకు వేచి చూడకుండా వెంటనే పార్లమెంటు సెక్రటరీ రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయడం ఆ వెంటనే రాహుల్ గాంధీ ప్రభుత్వ నివాసాన్ని ఖాళీ చేయించడం అంతా కూడా ప్రధానమంత్రి మోడీ ఆదేశాల ప్రకారమే జరిగింది రాహుల్ గాంధీ పార్లమెంటులో ఆదానికి సంబంధించిన సెల్ కంపెనీల పెట్టుబడుల గురించి పదేపదే ప్రశ్నించడాన్ని మోడీ ప్రభుత్వం జీర్ణించుకోలేక వారు చేసిన అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని చెప్పటానికి మోడీ బిజెపి ప్రభుత్వం వద్ద సమాధానాలు లేదు కనుక రాహుల్ గాంధీ నిఎలాగైతే పార్లమెంటుకు రాకుండా చేయాలని మోడీ అమిత్ షా పన్నిన కుట్రలో భాగంగానే రాహుల్ గాంధీ సభ్యత్వం రద్దు చేయడం జరిగింది . దోచిపెడుతున్న ప్రరాబోయే రోజుల్లో మోడీ మాయమాటలు ప్రజలు నమ్మేస్థితిలో లేరు రేపు కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి మోడీ బిజెపి ప్రభుత్వం పతనానికి ప్రజలు నాంది పలుకుతారు ఆ విజయంతోనే రాబోయే 2024 లో కేంద్రం లో ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ మిత్రప్రాక్షాల మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యం రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఏ శక్తి ఆపలేదు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ మండల ప్రెసిడెంట్ అనంత రావు,ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ గోపాల్ నాయక్, భీంగల్,పట్టణ అధ్యక్షులు జెజె నరసయ్య,యువజన కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ వాకా మహేష్ యువజన మండల అధ్యక్షులు అవినాష్ భీంగల్ యువజన టౌన్ ప్రెసిడెంట్ సాయి,సాగర్, జాన్సన్,రమేష్ నాయక్,మల్లేష్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కతాపై పంజాబ్ విజయం..

మ్యాచ్‌కు వర్షం అంతరాయం...

డీఎల్ఎస్ పద్ధతిలో గెలిచిన పంజాబ్

మొహాలీ: ఐపీఎల్-16లో పంజాబ్ కింగ్స్ విజయంతో శుభారంభం చేసింది. వర్షం అంతరాయం కలిగించిన మ్యాచ్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్‌ను డక్‌వర్త్ లూయిస్ పద్ధతి ప్రకారం 7 పరుగుల తేడాతో ఓడించింది. మొహాలీ మైదానంలో కోల్‌కతా టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 191 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా కోల్‌కతా 16 ఓవర్లలో 7 వికెట్లకు 146 పరుగులు చేసిన సమయంలో వర్షం రావడంతో ఆట నిలిచిపోయింది. దీంతో డీఎల్ఏ పద్ధతి ప్రకారం కోల్‌కతా 7 పరుగుల తేడాతో ఓడిపోయింది. 34 పరుగుల వద్ద వెంకటేష్ అయ్యర్ ఔటయ్యాడు. చాహర్ చేతిలో అర్షదీప్ సింగ్‌కి చిక్కాడు. అర్షదీప్‌కి ఇది మూడో వికెట్. అనుకుల్ రాయ్ (4 పరుగులు), మన్దీప్ సింగ్ (2 పరుగులు)లను అవుట్ చేశాడు. ఆంద్రే రస్సెల్ 35 పరుగుల వద్ద అవుటయ్యాడు. రింకూ సింగ్ 4 పరుగుల వద్ద, కెప్టెన్ నితీష్ రాణా 24 పరుగుల వద్ద, వికెట్ కీపర్ రహ్మానుల్లా గుర్బాజ్ 22 పరుగుల వద్ద ఔటయ్యారు.తొలుత టాస్ ఓడి బ్యాటింగ్ చేసిన పంజాబ్.. భానుక రాజపక్స (50; 32 బంతుల్లో 5 ఫోర్లు, 2 సిక్సులు), శిఖర్ ధావన్ (40; 29 బంతుల్లో 6 ఫోర్లు) రాణించడంతో భారీ స్కోరు సాధించింది. జితేశ్ శర్మ (21), ప్రభ్సిమ్రన్ సింగ్ (23) ఫర్వాలేదనిపించారు. చివర్లో సామ్ కరన్ (26; 17 బంతుల్లో) ధాటిగా ఆడాడు. షారూక్ ఖాన్ (11) పరుగులు చేశాడు. కోల్‌కతా బౌలర్లలో టిమ్ సౌథీ రెండు వికెట్లు పడగొట్టగా.. ఉమేశ్ యాదవ్, వరుణ్ చక్రవర్తి, సునీల్ నరైన్ తలో వికెట్ తీశారు.

ఐపీఎల్ నుంచి కేన్ ఔట్

న్యూఢిల్లీ: ఐపీఎల్ 16వ సీజన్‌లో తొలి విజయాన్ని అందుకున్నామన్న ఆనందాన్ని పూర్తిగా ఆస్వాదించేలోపే.. గుజరాత్ టైటాన్స్‌కు ఓ భారీ దెబ్బ తగిలింది. అత్యంత కీలక ఆటగాడైనా కేన్ విలియమ్సన్.. గాయం కారణంగా ఈ సీజన్ నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. శుక్రవారం (మార్చి 31వ తేదీన) రాత్రి చెన్నై ఇన్నింగ్స్‌లో భాగంగా.. రుతురాజ్ గైక్వాడ్ కొట్టిన సిక్స్‌ని ఆపే ప్రయత్నంలో, బౌండరీ లైన్ వద్ద కేన్ విలియమ్సన్ డైవ్ చేశాడు. ఈ నేపథ్యంలోనే అతని మోకాలికి తీవ్ర గాయమైంది. ఆ గాయం నొప్పితో అతడు విలవిల్లాడటంతో.. నడవలేకపోయాడు. దీంతో.. అతడిని సిబ్బంది తమ భుజాలపై ఎత్తుకొని వెళ్లింది. అతడు ఆడే పరిస్థితిలో లేకపోవడంతో.. అతని స్థానంలో సుదర్శన్‌ను ఇంపాక్ట్ ప్లేయర్‌గా రంగంలోకి దింపారు.కేన్ విలియమ్సన్‌కి గాయం అయినప్పుడే.. అందరికీ అనుమానాలు వచ్చాయి. ఒకవేళ ఇది తీవ్రమైతే.. అతడు ఈ సీజన్ నుంచి వైదొలగొచ్చని భావించారు. మరికొందరు మాత్రం.. తదుపరి మ్యాచ్‌కల్లా కేన్ కోలుకుంటాడని ఆశాభావం వ్యక్తం చేశారు. కానీ.. అందరూ అనుమానించిందే నిజం అయ్యింది. వైద్య పరీక్షల తర్వాత కేన్‌కి తగిలిన గాయం తీవ్రమైందని తేలింది. అతని మోకాలికి ఫ్రాక్చర్ అయినట్లు వైద్యులు తెలిపారు. దీన్నుంచి కోలుకోవాలంటే.. కనీసం 45 రోజుల నుంచి 60 రోజుల వరకు విశ్రాంతి అవసరం. ఈ తరుణంలోనే కేన్ ఈ ఐపీఎల్ సీజన్‌కి దూరం కానున్నాడు. ఈ విషయంపై గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్ గ్యారీ కిర్స్టన్ మాట్లాడుతూ.. కేన్ మోకాలికి తీవ్రమైన గాయమైందని, అతడు తర్వాతి మ్యాచ్‌లలో ఆడే పరిస్థితి కష్టమేనని బాంబ్ పేల్చాడు. ఎంతో అనుభవజ్ఞుడైన కేన్, గాయం కారణంగా ఇలా దూరమవ్వడంతో.. గుజరాత్ టైటాన్స్ ఆందోళన వ్యక్తం చేస్తోంది.

హైదరాబాద్‌కు చేరుకున్న నిఖత్ జరీన్..

స్వాగతం పలికిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్

హైదరాబాద్: ఇటీవల జరిగిన మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్‌లో నిఖత్ జరీన్ బంగారు పతకం సాధించింది. ఈ క్రమంలో ఆమె తొలిసారిగా హైదరాబాద్ వచ్చింది. ఈ క్రమంలో తెలంగాణ రాష్ట్ర క్రీడల మంత్రి శ్రీనివాస్ గౌడ్, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ ఆంజనేయులు గౌడ్ కుటుంబ సభ్యులు శంషాబాద్ విమానాశ్రయంలో ఘనస్వాగతం అందుకున్నారు. ఆదివాసీ సంప్రదాయ పద్ధతిలో నృత్యాలు చేసి మరీ నిఖత్‌కి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా నిఖత్ జరీన్ మాట్లాడుతూ.. అంతర్జాతీయ బాక్సింగ్ ఛాంపియన్‌లో రెండోసారి బంగారు పతకం సాధించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన గెలుపునకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్సీ కవిత కృతజ్ఞతలు తెలిపారు.మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌లో బాక్సర్ నిఖత్ జరీన్ స్వర్ణం సాధించింది. దీంతో ఆమెపై ప్రశంసల వర్షం కురుస్తుంది. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్ ఫైనల్స్‌లో నిఖత్ జరీన్ 50 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించడం పట్ల తెలంగాణ సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తం చేశారు. ఆమెకు శుభాకాంక్షలు. మహిళల ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్షిప్‌లో వియత్నాం బాక్సర్ నుయెపై 5-0 తేడాతో విజయం సాధించి భారత్కు బంగారు పతకాన్ని అందించిన నిఖత్ జరీన్ తెలంగాణకు గర్వకారణమని సీఎం కేసీఆర్ అన్నారు. నిఖత్ జరీన్ తన వరుస విజయాలతో దేశ ఖ్యాతిని మరోసారి ప్రపంచానికి చాటి చెప్పింది. ప్రపంచ ఛాంపియన్షిప్ పోటీల్లో తన కెరీర్లో ఇది రెండో బంగారు పతకం కావడం గొప్ప విషయమని సీఎం అన్నారు. క్రీడల అభివృద్ధికి, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ దిశగా తమ కృషి కొనసాగుతుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

మధ్య ఓవర్లలో నెమ్మదించాం..

కనీసం 200 స్కోరు చేయాల్సింది

సీఎస్కే కెప్టెన్ ధోనీ

అహ్మదాబాద్: ఇండియన్ ప్రీమియర్ లీగ్ అట్టహాసంగా ప్రారంభమైంది. నరేంద్ర మోదీ స్టేడియం వేదికగా గుజరాత్ టైటాన్స్, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య తొలి మ్యాచ్ జరిగింది. ఉత్కంఠభరితంగా సాగిన ఈ మ్యాచ్లో చెన్నైపై గుజరాత్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన చెన్నై 178/7 స్కోరు చేయగా.. అనంతరం లక్ష్య ఛేదనలో టైటాన్స్ 19.2 ఓవర్లలో 182/5 స్కోరు చేసి గెలిచింది. ఒకదశలో చెన్నై విజయం సాధించేలా కనిపించినా గుజరాత్ బ్యాటర్లు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఈ క్రమంలో సీఎస్కే కెప్టెన్ ఎంఎస్ ధోనీ మ్యాచ్ ఓటమిపై కీలక వ్యాఖ్యలు చేశాడు. తాము బ్యాటింగ్ చేసినప్పుడు స్కోరు 200+ మార్కును దాటితే బాగుండేదని పేర్కొన్నాడు. రుతురాజ్ గైక్వాడ్ (92) క్రీజ్‌లో ఉన్నప్పుడు చెన్నై స్కోరు బోర్డు వేగంగా పరుగులు తీసింది. స్వల్ప వ్యవధిలో వికెట్లను కోల్పోవడంతో ఒక్కసారి పరుగుల రాక నెమ్మదించి.. భారీ స్కోరు చేయడంలో సీఎస్కే విఫలమైంది. బౌలింగ్లోనూ ఇంపాక్ట్ ప్లేయర్ తుషార్ దేశ్ పాండే విఫలం కావడం కూడా జట్టు ఓటమికి కారణంగా మారింది. ''మ్యాచ్‌లో తేమ ప్రభావం ఉంటుందని తెలుసు. అయితే, తొలుత బ్యాటింగ్లో ఇంకాస్త మెరుగ్గా పరుగులు చేయాల్సింది. మిడిల్ ఓవర్లలో మా బ్యాటింగ్ ఇబ్బందికి గురైంది. రుతురాజ్ అద్భుతంగా ఆడాడు. షాట్ల ఎంపిక కూడా చాలా చక్కగా ఉంది. ఇలాంటి ఇన్నింగ్స్ యువకుల్లో ఆత్మవిశ్వాసం నింపుతుంది. మరో యువ బౌలర్ రాజ్వర్ధన్ హంగార్గేకర్ సూపర్గా బౌలింగ్ చేశాడు. టైమింగ్తో కూడిన పేస్ను సంధించడం అభినందనీయం. నోబాల్స్ అనేవి మన చేతుల్లో ఉంటాయి. వాటిని నియంత్రించడానికి మరికొంత సాధన చేయాలి. బౌలింగ్ విభాగం ప్రదర్శనపై సంతృప్తితో ఉన్నా'' అని ధోనీ తెలిపాడు.

ధోనీ అప్పటిలా దూకుడుగా ఇప్పుడు ఉండలేడు కదా..

సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్

చెన్నై: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 16వ సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ఎంఎస్ ధోనీ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. 41 ఏళ్ల 267 రోజుల వయసులో కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నాడు. గతంలో షేన్ వార్న్ 41 ఏళ్ల 249 రోజుల వయసులో రాజస్థాన్ సారథిగా వ్యవహరించాడు. అలాగే 15 ఏళ్ల కిందట తొలి ఐపీఎల్ టోర్నీ సందర్భంగా నిర్వహించిన ఫొటో షూట్‌లో ఉన్న ధోనీ.. తాజాగా 16వ సీజన్లోనూ ఉండటం విశేషం. ఇక, గత రాత్రి జరిగిన తొలి మ్యాచ్‌లో గుజరాత్‌పై ఏడు బంతుల్లో 14 పరుగులు సాధించి ధోనీ నాటౌట్‌గా నిలిచిన విషయం తెలిసిందే. బ్యాటింగ్‌లో ఒకప్పటి తనదైన శైలిలో భారీ షాట్లు కొట్టేందుకు ప్రయత్నించి సఫలమయ్యాడు. అయితే, కీపింగ్‌లో మాత్రం దూకుడుగా లేడనేది కాదనలేని వాస్తవం. గుజరాత్ ఇన్నింగ్స్‌లోని దీపక్ చాహర్ వేసిన 19వ ఓవర్లో తెవాతియా ప్యాడ్లను తాకి లెగ్‌సైడ్‌కు వెళ్తున్న బంతిని ఆపడంలో ధోనీ విఫలమవడంతో పాటు అతడి కండరాలు పట్టేశాయి. దీంతో అభిమానుల్లో కాస్త ఆందోళన రేగింది. కానీ, త్వరగానే సర్దుకున్న ధోనీ కీపింగ్ బాధ్యతలను పూర్తి చేశాడు. ఈ క్రమంలో ధోనీలో మునుపటి వేగం లోపించిందనే వ్యాఖ్యలు వినిపించాయి. వీటిపై సీఎస్కే కోచ్ స్టీఫెన్ ఫ్లెమింగ్ స్పందించాడు. 15 ఏళ్ల కిందట ఉన్న దూకుడు ఇప్పుడు ఎలా ఉంటుందని ప్రశ్నించాడు.''ధోనీ నిరంతరం ఆడుతూనే ఉంటాడు. అయితే, అతడిలో వేగం లేదనే వార్తలు ఎక్కడ నుంచి వస్తున్నాయో అర్థం కావడం లేదు. ఈ సీజన్ ప్రారంభానికి ముందు వరకు మోకాలి నొప్పితో బాధపడ్డాడు. కానీ, ఈ మ్యాచ్లో కాలు తిమ్మిరి ఎక్కింది. మోకాలు నొప్పి కాదు. అతడు 15 ఏళ్ల కిందట ఎంత వేగంగా ఉన్నాడో ఇప్పుడు అలా ఉండలేడు. అయితే, ఇప్పటికీ ధోనీ గొప్ప నాయకుడు. బ్యాటింగ్లోనూ తనదైన దూకుడు ప్రదర్శించాడు. తన పరిస్థితిపై అతడికి పూర్తి అవగాహన ఉంది. మైదానంలో చాలా కీలకమైన ఆటగాడు. అతడొక దిగ్గజ క్రికెటర్. కాదంటారా..?'' అని ఫ్లెమింగ్ వ్యాఖ్యానించాడు.

హంగార్గేకర్ సూపర్బ్: ఫ్లెమింగ్

యువ బౌలర్ రాజ్వర్ధన్ హంగార్గేకర్ ప్రదర్శనపై ఫ్లెమింగ్ ప్రశంసలు కురిపించాడు. ఐపీఎల్ అరంగేట్రంలోనే అద్భుత ప్రదర్శన ఇచ్చాడని ప్రశంసించాడు. అతడు కీలకమైన వృద్ధిమాన్ సాహా, సాయి సుదర్శన్, విజయ్ శంకర్ వికెట్లను పడగొట్టాడు. ''ఫస్ట్‌క్లాస్ క్రికెట్లో నిల కడైన ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పుడు ఐపీఎల్ తొలి మ్యాచ్లోనూ పరిణితితో బౌలింగ్ చేశాడు. అయితే, కొన్నింట్లో ఇంకాస్త మెరుగవ్వాల్సిన అవసరం ఉంది. భారీ సంఖ్యలో హాజరమైన అభిమానుల మధ్య తొలి మ్యాచ్ ఆడటం కాస్త ఒత్తిడికి గురి చేస్తుంది. కానీ, హంగార్గేకర్ మాత్రం గొప్ప ప్రదర్శనే చేశాడు'' అని అభినందించాడు.

బాలయ్యతో యుద్ధం చేస్తున్న బోయపాటి

బాలయ్యతో యుద్ధం చేస్తున్న బోయపాటి

నటసింహం బాలకృష్ణ, మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను హిట్ కాంబినేషన్ గురించి ప్రత్యేకంగా చెప్పుకోనవసరం లేదు. వీరిద్దరి కాంబినేషన్‌లో ఇండస్ట్రీ హిట్ సినిమాలు వచ్చాయి. అంతేకాకుండా వీరి మధ్య ఉండే అనుబంధం ఏంటో అందరికీ తెలిసిందే. సింహా, లెజెండ్, అఖండతో హ్యాట్రిక్ బ్లాక్ బస్టర్స్ కొట్టారు. వీరి కాంబినేషన్‌లో సినిమా అంటేనే బాక్సాఫీస్ రికార్డులు తప్పక బద్దలు అవుతాయి అని నమ్మకం. ప్రస్తుతం బాలయ్య బాబు అనిల్ రావి పూడితో తన 108వ సినిమాలో బిజీగా ఉన్నారు. తరువాత చిత్రం బోయపాటితో చేస్తారని కూడా ప్రచారం సాగుతోంది. అయితే ఇప్పుడు వీరిద్దరూ ఒకరితో ఒకరు పోటీ పడబోతున్నారన్న వార్త హల్ చల్ చేస్తోంది. అంటే తన అభిమాన హీరోతో బోయపాటి ఇప్పుడు పోటీ పడబోతున్నారట. బాలకృష్ణ హీరోగా అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఎన్‌బీకే 108 మూవీ షూటింగ్ జరుపుకుంటుంది. ఇక ఈ సినిమా దసరాకి విడుదల చేయబోతున్నట్లు ఇటీవల చిత్ర యూనిట్ పోస్టర్‌లో చెప్పకనే చెప్పింది. బాలకృష్ణ మాస్ లుక్‌తో వచ్చిన ఈ పోస్టర్లు ఆయుధాల పూజ అని పెట్టడంతో ఈ సినిమా దసరాకి రాబోతుందని అర్థం అవుతోంది. మరోపక్క బోయపాటి శ్రీను- రామ్ పోతినేని కాంబినేషన్‌లో సినిమా కూడా దసరాకే రాబోతోంది. ఈ సినిమాని అక్టోబర్ 20న విడుదల చేస్తున్నాం కొద్దిరోజుల క్రితమే మేకర్స్ తెలియజేశారు. అయితే దసరా సందర్భంగా రాబోతున్న బాలకృష్ణ సినిమా అక్టోబర్ 21న రిలీజ్ చేయాలనుకుంటున్నారంట ఆ సినిమా మేకర్స్. మరి బాలయ్య డేట్ ఫిక్స్ అయితే మాత్రం దసరా పోరు మరింత రసవత్తరంగా మారినట్లేనని విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆ గ్యాప్‌లోనే 'దొరసాని'కి అర్థమైందంట

తెలుగు వారికి జీవిత రాజశేఖర్ గురించి పరిచయం చేయనక్కర్లేదు. వారి నట వారసురాలిగా ఇండస్ట్రీలో అడుగుపెట్టారు శివాత్మిక. 'దొరసాని' సినిమాతో తెలుగు తెరకి పరిచ యమైంది. ఆ తరువాత కూడా నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ప్రత్యేకతను చాటుకుంటోంది. ఇటీవల వచ్చిన 'రంగమార్తాండ'లో శివాత్మిక పోషించిన పాత్ర మంచి పేరు తీసుకొచ్చింది. తెలుగులో యాంగ్రీ యంగ్ మాన్‌గా పేరుతెచ్చుకున్న రాజశేఖర్ దంపతులకు రెండవ సంతానమే శివాత్మిక. కృష్ణవంశీ దర్శకత్వంలో వచ్చిన రంగమార్తాండ సినిమా చూసిన వారు శివాత్మికను ప్రశంసిస్తున్నారు. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ కూతురిగా నటించి కొన్ని సన్నివేశాల్లో కన్నీళ్లు పెట్టించి ంది. ఇక ఈ సినిమా గురించి శివాత్మిక ఓ ప్రముఖ యూట్యూబ్ ఛానల్‌కి ఇచ్చిన ఇంట ర్వ్యూలో అనేక విషయాలను పంచుకుంది. శివాత్మిక మాట్లాడుతూ.. 'రంగమార్తాండలో నాది మెయిన్ లీడ్ కాదు, ఇది కమర్షియల్ సినిమా కూడా కాదు. అందుకే ఈ సినిమా ఒప్పుకున్నప్పుడు నాకు చాలా మంది ఆ సినిమా చెయ్యొద్దు అన్నారు. ఆ సినిమా చేస్తే నీకు అవకాశాలు రావు, క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా చెయ్యకు అన్నారు. ఇప్పుడు అలాంటి సినిమా ఎవరూ చూడరు అని అన్నారు. చాలా భయపడతారు. కానీ ఏమైంది ఆ సినిమా మంచి హిట్ అయి పేరు తీసుకువచ్చింది' అని అని చెప్పకు వచ్చింది.అలాగే. 'దొరసాని' సినిమా సమయం లో నేను చాలానే ఊహించుకున్నాను. ఈ సినిమా చేసిన తరువాత ఇక వరుసగా ఒక్కో సినిమా చేసుకుంటూ వెళ్లిపోవడమే అనుకు న్నాను. కానీ ఆ తరువాత గ్యాప్ రావడంతో, నేను అనుకున్నంత ఈజీ కాదు అనే విషయం అప్పుడు అర్థమైంది. ఇక్కడ మన పని మనం చేసుకుంటూ పోవడమే మన చేతుల్లో ఉందనే సంగతి స్పష్టమైంది అంటూ చెప్పుకొచ్చింది.

'దసరా'పై సూపర్‌స్టార్ అదిరిపోయే ప్రశంస

నేచురల్ స్టార్ నాని నటించిన ఊరమాస్ ఎంటర్‌టైనర్ 'దసరా'. శ్రీకాంత్ ఓదెల దర్శకుడు. విడుదలైన రోజు నుంచి బాక్సాఫీస్‌ను షేక్ చేస్తోన్న ఈ సినిమాపై సూపర్‌స్టార్ మహేశ్‌బాబు ప్రశంసల వర్షం కురిపించారు. సినిమా అద్భుతంగా ఉందని, ఈ సినిమా విషయంలో తాను ఎంతగానో గర్విస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ఈ ట్వీట్ నెట్టింట వైరల్‌గా మారింది. దీనిపై నాని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు మహేశ్‌కు ధన్యవాదాలు చెబుతూ చిత్ర నిర్మాణ సంస్థ రిప్లై ఇచ్చింది.నాని నటించిన మొదటి పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఇది. కీర్తి సురేశ్ కథానాయిక. శ్రీరామ నవమిని పురస్కరించుకుని మార్చి 30న దీనిని విడుదల చేశారు. తెలుగుతోపాటు మిగిలిన భాషల్లోనూ ఇది మంచి టాక్‌ను అందుకుంది. ధరణి, వెన్నెలగా నాని-కీర్తిసురేశ్‌ల నటన కట్టిపడేసేలా ఉందని సోషల్మీడియా వేదికగా సినీ ప్రియులు పొగడ్తల వర్షం కురిపిస్తున్నారు.

షారూఖ్ ఖాన్‌ను దాటేసిన రాశీ ఖన్నా

ఊహలు గుసగుసలాడే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన హీరోయిన్ రాశీ ఖన్నా. భాషతో సంబంధం లేకుండా అన్ని ఇండస్ట్రీలలో నటిస్తున్న అందాల భామల్లో రాశీ ఖన్నా ఒకరు. దాదాపు స్టార్ హీరోల సరసన నటించి మెప్పించింది. తెలుగుతో పాటు తమిళ, కన్నడలో నటించిన రాశీ ఇప్పుడు బాలీవుడ్ లోనూ తనదైన ముద్ర వేస్తోంది. రుద్ర వెబ్ సిరీస్‌లలో నెగెటివ్ పాత్ర పోషించి ప్రేక్షకులను మెప్పించింది. ఇక ఈ మధ్య కాలంలో ఫర్జీ తో ప్రేక్షకుల ముందకొచ్చింది. ఆమె ఫర్జీలో తెలివైన బ్యాంక్ ఆఫీసర్ పాత్రలో ఆకట్టుకుంది. రాజ్ అండ్ డీకే తెరకెక్కించిన ఈ షో ప్రేక్షకుల నుంచి అమితమైన ఆదరణను దక్కించుకుంది. దీని ఫలితంగా రాశీ ఖన్నాకు దేశవ్యాప్తంగా క్రేజ్ పెరిగింది. ఈ నేపథ్యంలో ఐఎండీబీ (ఇంటర్నెట్ మూవీ డేటాబేస్) ప్రచురించే పాపులర్ ఇండియన్ సెలబ్రిటీస్ జాబితాలో అగ్రస్థానం కైవసం చేసుకుంది రాశీఖన్నా. ఏకంగా బాలీవుడ్ బాద్ షా షారూఖ్ ఖాన్‌ను వెనక్కి నెట్టి టాప్ ప్లేస్ సాధించి.. అందరినీ అవాక్కయ్యేలా చేసింది. ఈ విషయం తెలిసి చాలా సంతోష పడ్డానని రాశీ చెప్పింది. ఈ విషయాన్ని మొదట తాను నమ్మలేదని, నిజమో కాదో తెలుసుకోవడానికి కొంచెం సమయం పట్టిందని తెలిపింది. తన తండ్రికి ఫోన్ చేసి ఈ ఆనందాన్ని పంచుకున్నానని తెలిపింది. 'ఆయనకు ఐఎండీబీ గురించి ఏం తెలియదు. కానీ, నేను షారుఖ్ ఖాన్ కంటే మొదటి స్థానంలో ఉన్నానని చెప్పగానే ఆయన షాక్‌కు గురయ్యారు. నా జీవితంలో దీనిని ఓ మైలు రాయిగా భావిస్తాను' అని రాశీ ఖన్నా చెప్పుకొచ్చింది. ఫర్జీ వెబ్ సిరీస్‌లో షాహిద్ కపూర్, విజయ్ సేతుపతి కీలక పాత్రలు పోషించారు. భారతదేశంలోనే ఎక్కువ మంది వీక్షించిన సిరీస్ గా ఫర్జీ రికార్డును నెలకొల్పింది. దాదాపు 3.7 కోట్ల మంది షోను వీక్షించారు అని అంచనా.

అప్పుడు మోహన్‌బాబు నా ఆఫర్ రిజెక్ట్ చేశారు: గుణశేఖర్

గతంలో నటుడు మోహన్‌బాబు తన ఆఫర్‌ను రిజెక్ట్ చేశారని ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ అన్నారు. తాను తెరకెక్కించిన ఓ సినిమాలో కీలకపాత్ర కోసం మోహన్ బాబుని సంప్రదించగా.. సున్నితంగా తిరస్కరించారని తెలిపారు. త్వరలో విడుదల కానున్న 'శాకుంతలం'లో దుర్వాస మహర్షి పాత్ర కోసం మోహన్‌బాబును ఎంచుకోవడంపై గుణశేఖర్ స్పందిస్తూ ఈ విషయాన్ని వెల్లడించారు. ''శాకుంతలం'కు మోహన్‌బాబు నా ఛాయిస్ కాదు. మహాకవి కాళిదాసు ఛాయిస్. ఎందుకంటే కాళిదాసు వర్ణన చదివిన తర్వాత.. దుర్వాస మహర్షి పాత్రకు నూటికి నూరు శాతం ఆయనే న్యాయం చేయగలడని అనిపించింది. గతంలో 'రుద్రమదేవి'లో ఓ పాత్రకు అడిగితే ఆయన సున్నితంగా తిరస్కరించారు. దాంతో, ఆరోజు ఆయన్ని బలవంతం చేయలేదు. కానీ, 'శాకుంతలం' అనుకున్నాక.. ఆయన్ని కలిశాను. 'సర్.. ఈసారి మీరు నో చెప్పలేని పాత్రతో వచ్చాను. ఒకవేళ మీరు చేయను అంటే ప్రత్యామ్నాయం ఎవరో మీరే చెప్పండి?' అని అడిగాను. దానికి ఆయన ప్రాజెక్ట్ ఏమిటి? పాత్ర ఏమిటి? అని ప్రశ్నించగా.. 'శాకుంతలం'లో దుర్వాస మహర్షి పాత్రని చెప్పా. వెంటనే ఆయన పెద్దగా నవ్వి.. 'కోపిష్టి అని నా వద్దకు వచ్చావా?' అని అడిగారు. దుర్వాసునిలో కోపం ఒక్కటే గుణం కాదు.. ఆయనో గొప్ప మహర్షి అని బదులిచ్చా. దానికి ఆయన.. ఈ పాత్ర నేనే చేస్తానంటూ అంగీకారం తెలిపారు'' అని గుణశేఖర్ వివరించారు.

సింగిల్ క్యారెక్టర్‌తో హలో మీరా'!

సింగిల్ క్యారెక్టర్‌తో మూవీ తీయడమంటే కత్తిమీద సాము. అలాంటి పనికి సిద్ధపడ్డారు డైరెక్టర్ శ్రీనివాసు కాకర్ల. ప్రముఖ దర్శకులు బాపు సినిమాలకు సహ దర్శకుడిగా వ్యవహరించిన అనుభవం, దశాబ్దాల తరబడి తెలుగు, హిందీ చిత్రసీమతో ఉన్న అనుబంధం కారణంగా ఆయన ఈ సాహసానికి ఒడిగట్టారు.అలా రూపుదిద్దుకున్నదే 'హలో మీరా' చిత్రం. 'ఎవరికీ చెప్పొద్దు' సినిమాతో కథానాయికగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన గార్గేయి యల్లాప్రగడ 'హలో మీరా'లోని సింగిల్ క్యారెక్టర్ ను పోషించింది. సహజంగా రెండు మూడు క్యారెక్టర్స్ ఉన్న సినిమాలను సస్పెన్స్, థ్రిల్లర్ జానర్ లో తీసేసి, దర్శక నిర్మాతలు సేఫ్ గేమ్ ఆడుతుంటారు. కానీ శ్రీనివాసు కాకర్ల 'హలో మీరా'ను అందుకు భిన్నంగా ఓ ఫ్యామిలీ డ్రామాగా మలిచారు. లూమియర్ సినిమా బ్యాన్పు జీవన్ కాకర్ల సమర్పణలో డాక్టర్ లక్ష్మణరావు దిక్కల, వరప్రసాదరావు దుంపల, పద్మ కాకర్ల దీనిని నిర్మించారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఎస్. చిన్న మ్యూజిక్ అందించారు. ప్రశాంత్ కొప్పినీడి సినిమాటోగ్రఫీ, రాంబాబు మేడికొండ ఎడిటింగ్ బాధ్యతలు నెరవేర్చారు. హిరణ్మయి కళ్యాణ్ సంభాషణలు సమకూర్చారు.ఈ కథ గురించి దర్శకుడు శ్రీనివాసు కాకర్ల వివరిస్తూ, రెండేళ్ళుగా ప్రేమిస్తున్న కళ్యాణ్ ను పెళ్ళి చేసుకోవడానికి మీరా సిద్ధపడుతుంది. హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న మీరా పెళ్ళి ఏర్పాట్లలో భాగంగా సొంతవూరు విజయవాడకు వెళుతుంది. రేపు ఉదయం ఆమెను పెళ్ళికూతురు చేస్తారనగా, హైదరాబాద్ రాయదుర్గం పోలీస్ స్టేషన్ నుండి ఫోన్ వస్తుంది. గతంలో మీరా ప్రేమించిన సుధీర్ అనే యువకుడు ఆత్మహత్యాయత్నం చేశాడని, సూసైడ్ నోట్ లో ఆమె పేరును రాశాడని, వెంటనే హైదరాబాద్ రమ్మని ఎస్.ఐ. విక్రమ్ చెబుతాడు. దాంతో ఇంటికి చేరాల్సిన మీరా కారును యూటర్న్ తిప్పి, హైదరాబాద్ హైవే మీదకు పోనిస్తుంది. ఆ తర్వాత ఏం జరిగిందన్నదే ఈ చిత్రకథ అని అన్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, లిరికల్ వీడియో 'హలో మీరా'పై అంచనాలను పెంచాయని, వైవిధ్యభరితమైన కథతో, ఊహించని ట్విస్టులతో ప్రేక్షకులను ఈ మూవీ థ్రిల్ కు గురిచేస్తుందనే ఆశాభావాన్ని దర్శక నిర్మాతలు వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే సెన్సార్ కార్యక్రమాలు పూర్తి చేసుకుని 'యు' సర్టిఫికెట్ పొందిన 'హలో మీరా' ఈ నెల 21న విడుదల అవుతోంది.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises Plot No: 98/1, CIE Phase II, Gandhinagar, Quthabullapur Mandal, Medchal-Malkajgiri, Hyderabad-500 037.Telangana state and Published From H.No:6-3-864/4/B, SBN Arcade, 2nd Floor, Green lands, Opp: Green Park Hotel, Hyderabad - 500016 Telangana State, CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.TELTEL/2016/72952. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.